

బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు..


# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు




100% ఇథనాల్ బ్లెండింగ్ సాధించాలి: నితిన్ గడ్కరీ


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 22 ఏప్రిల్, 2026 | సంపుటి : 05 / సంచిక : 78/ పేజీలు : 12 / వెల : రూ.5/-




## మోదీని టెర్రరిస్టుగా సంబోధించిన ఖర్గే..

- ఖర్గే వ్యాఖ్యలపై మండిపడిన బీజేపీ...
- టెర్రరిస్టు వ్యాఖ్యలపై ఖర్గే వివరణ...
- ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం..

**కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రిని 'టెర్రరిస్టు'గా అభివర్ణించారు. ఆయనకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవన్నారు.**

**చెన్నై:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రిని 'టెర్రరిస్టు'గా అభివర్ణించారు. ఆయనకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవన్నారు. అలాంటి వాళ్లతో అన్నాడీఎంకే కలవడమంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమేనని విమర్శించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరిరోజైన మంగళవారంనాడు ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు.
**ఖర్గే వ్యాఖ్యలపై మండిపడిన బీజేపీ...** ప్రధాని మోదీపై ఖర్గే చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర ఖండించారు. కాంగ్రెస్ పార్టీ మైండ్‌సెట్‌కు ఆయన చేసిన వ్యాఖ్యలు అద్దంపడతాయన్నారు. ఆయన నోరుజారి ఈ వ్యాఖ్యలు చేయలేదని,

..2వ పేజీలో

## ఎన్డీయేతోనే తమిళనాడుకు... పూర్వ వైభవం..!!



**కేంద్రంలో మోదీ నేతృత్వంలో బలమైన ప్రభుత్వం అధికారంలో ఉంది**

**కేంద్రం ఉదారంగా నిధులు ఇస్తున్నప్పుడు వినియోగించుకోవాలి కదా..!!**

- సంక్షేమ కార్యక్రమాల కోసం చెన్నైకి కేంద్రం రూ.14 లక్షల కోట్లు ఇచ్చింది
- కేంద్ర నిధులను దారి మళ్లించడం సమంజసమా?
- తమిళనాడుకు పూర్వ వైభవం రావాలంటే ఎన్డీయే కూటమిని గెలిపించాలి
- దేశానికి నరేంద్ర మోదీ వంటి సమర్థ నాయకత్వం ఉంది
- సరైన సమయంలో మంచి ఆలోచన చేయాలని తమిళనాడు ప్రజలను కోరుతున్నా
- సమర్థులను ఎన్నుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుంది...: చంద్రబాబు

**చెన్నై:** తమిళనాడులో రెండో రోజు ఏపీ సీఎం చంద్రబాబు పర్యటిస్తున్నారు. ఎన్డీయే తరఫున ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రెస్‌మీట్ నిర్వహించారు. "కేంద్రంలో మోదీ నేతృత్వంలో బలమైన ప్రభుత్వం అధికారంలో ఉంది. కేంద్రం ఉదారంగా నిధులు ఇస్తున్నప్పుడు వినియోగించుకోవాలి కదా. సంక్షేమ కార్యక్రమాల కోసం చెన్నైకి కేంద్రం రూ.14 లక్షల కోట్లు ఇచ్చింది. కేంద్ర నిధులను దారి మళ్లించడం సమంజసమా?" అని చంద్రబాబు ప్రశ్నించారు. "తమిళనాడుకు పూర్వ వైభవం రావాలంటే ఎన్డీయే కూటమిని గెలిపించాలి. దేశానికి నరేంద్ర మోదీ వంటి సమర్థ నాయకత్వం ఉంది. సరైన సమయంలో మంచి ఆలోచన చేయాలని తమిళనాడు ప్రజలను కోరుతున్నా. సమర్థులను ఎన్నుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుంది" అని చంద్రబాబు అన్నారు.

## ఏపీ సీఎం చంద్రబాబుకు మంత్రి పొన్నం లేఖ


**హైదరాబాద్:** రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎవరికీ మంచిది కాదని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. "భాజపా, తెదేపా నేతలు, జనసేన అధినేత

..2లో..

## నీతి ఆయోగ్ నివేదికలో ఏపీ పర్యాటకానికి పెద్దపీట..!!

- ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు
- ప్రకృతి అందాలను ఆస్వాదించాలంటే ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సిందే...
- దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులకు నీతి ఆయోగ్ సూచన..
- ఏపీలో ఏ నెలలో ఎక్కడికి వెళ్తే బాగుంటుందో వివరించింది..

**నీతి ఆయోగ్ 'దివ్య భారత్' నివేదికలో ఏపీ పర్యాటకానికి పెద్దపీట వేసింది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. ప్రకృతి అందాలను ఆస్వాదించాలంటే ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సిందేనని దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులకు నీతి ఆయోగ్ సూచించింది.**




**అమరావతి :** నీతి ఆయోగ్ 'దివ్య భారత్' నివేదికలో ఏపీ పర్యాటకానికి పెద్దపీట వేసింది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. ప్రకృతి అందాలను ఆస్వాదించాలంటే ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సిందేనని దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులకు నీతి ఆయోగ్ సూచించింది. ఏపీని ఒక పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఉన్న కూటమి ప్రభుత్వానికి నీతిఆయోగ్ నివేదిక ఒక మైలురాయిగా నిలవనుంది. 13 పేజీల సమగ్ర నివేదికతో పాటు, 1:20 నిమిషాల నిడివి గల ప్రత్యేక వీడియో ద్వారా ఏపీ పర్యాటక గమ్యస్థానాలను ప్రపంచానికి నీతి ఆయోగ్ పరిచయం చేసింది. భవిష్యత్ అంతా పర్యాటకానిదేనని ఆకాంక్షించే సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పర్యాటక

..2వ పేజీలో



## ఏపీలోని రైతులకు భారీ గుడ్ న్యూస్..!!

**రూ.3 లక్షల వరకు లోన్..!!**

**ఎలాంటి పూచీకత్తు లేకుండానే..**

**ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పాడి రైతులను ప్రోత్సహించేందుకు ముందడుగు వేసింది. వారికి రూ.3 లక్షల వరకు రుణం రూపంలో అందించనుంది. ఎలాంటి పూచీకత్తు లేకుండా లోన్ మంజూరు చేయనుంది. ఇందుకోసం బ్యాంకులకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.**

ఏపీలోని పాడి రైతులకు కూటమి ప్రభుత్వం తీపికబురు అందించింది. ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు వంటి పశువులను పెంచుకునేవారికి రూ.3 లక్షల వరకు రుణం అందించనుంది. అయితే ఈ రుణానికి ఎలాంటి పూచీకత్తు అవసరం లేదు. ఈ మేరకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయనుంది. ఈ క్రెడిట్ కార్డుల ద్వారా అర్హతను బట్టి రూ.3 లక్షల వరకు పాడి రైతులు లోన్ పొందవచ్చు. సొంత భూమి ఉన్నవారు, కౌలు రైతులు, డ్వాక్రా సంఘాల్లోని పాడి రైతులు ఈ రుణం సౌకర్యం పొందచ్చు. పశువుల సంఖ్యను బట్టి రుణ పరిమితిని నిర్ణయిస్తారు. ఎక్కువ పశువులు ఉంటే

..2వ పేజీలో

## మమతకు గుడ్‌బై చెప్పే సమయం... వచ్చేసింది..!!

**డార్జిలింగ్‌లో** | **గూర్ఖా కమ్యూనిటీ చిరకాల సమస్యలకు సత్వర పరిష్కారం**


**పశ్చిమబెంగాల్‌లో ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేయనుంది...**

**ముఖ్యమంత్రి మమతాబెనర్జీకి ఉద్వాసన చెప్పే సమయం ఆసన్నమైంది..**

- డార్జిలింగ్‌లో గూర్ఖా కమ్యూనిటీ చిరకాల సమస్యలకు సత్వర పరిష్కారం కల్పిస్తాంబీజేపీ ప్రభుత్వం
- అధికారంలో వచ్చిన 6 నెలల్లోనే గూర్ఖాల సమస్యలకు సంతృప్తికరమైన పరిష్కారాన్ని అందిస్తాం
- గత టీఎంసీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు గూర్ఖాల ఆందోళనలను పట్టించుకోవడంలో విఫలమయ్యాయి
- కాంగ్రెస్, కమ్యూనిస్టులు, టీఎంసీ మన కొండప్రాంతాలను రక్తంతో పెయింట్ వేశారు..
- గూర్ఖాలకు జరిగిన అన్యాయాలకు నరేంద్ర మోదీ నాయకత్వంలో తెరపడుతుంది...
- 'గూర్ఖా సోదరులపై వందలాది తప్పుడు కేసులు పెట్టారు..
- వాటన్నింటినీ జులై 31వ తేదీలోగా ఉపసంహరిస్తాం. గూర్ఖా ఉద్యమాన్ని వాళ్లు అణిచివేశారు
- మేము ఆ కేసులన్నీ ఉపసంహరిస్తాం... ఇక నిరసనలకు తావులేని విధంగా సమస్యలను పరిష్కరిస్తాం..
- బీజేపీ అధికారంలోకి రాగానే ఆ నేరాలకు బాధ్యులైన వారందరినీ జైళ్లకు పంపిస్తా.. : అమిత్‌షా

**కుర్సెయోంగ్‌లో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా మాట్లాడుతూ, డార్జిలింగ్‌లో గూర్ఖా కమ్యూనిటీ చిరకాల సమస్యలకు సత్వర పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు.**

పశ్చిమబెంగాల్‌లో ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేయనుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. ముఖ్యమంత్రి మమతాబెనర్జీకి ఉద్వాసన



చెప్పే సమయం ఆసన్నమైందని చెప్పారు. కుర్సెయోంగ్‌లో మంగళవారం నాడు జరిగిన ఎన్నికల


2లో

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక



# నీతి ఆయోగ్ నివేదికలో ఏపీ పర్యాటకానికి పెద్దపీట..!!

**(మొదటిపేజి తరువాయి)** మంత్రి కందుల దుర్గేశ్‌లకు ఈ నివేదిక మరింత ఉత్సాహాన్నిచ్చింది. ఏపీలో ఏ నెలలో ఎక్కడికి వెళ్తే బాగుంటుందో వివరించింది. ఏపీని సందర్శించేందుకు అక్టోబర్ నుంచి ఫిబ్రవరి వరకు అత్యంత అనువైన సమయమని నీతి ఆయోగ్ సూచించింది. రాష్ట్రంలోని ప్రకృతి ప్రాంతాలు, ప్రసిద్ధ చారిత్రక కట్టడాలు, పురాతన కోటలు, సహజసిద్ధంగా ఏర్పడ్డ గుహలు, విశాల సముద్రతీరం, ఆధ్యాత్మిక ప్రాంతాలు, ప్రఖ్యాతి గాంచిన స్థానిక వంటకాలు, సంప్రదాయ వస్త్రాలు, హస్త కళాకృతులు, బౌద్ధారామాలు, పర్యాటక ఉత్సవాలు, ఘనమైన వారసత్వం తదితర విశేషాలను నీతి ఆయోగ్ తన జాబితాలో వెల్లడించింది. కూచిపూడి, విలాసిని నాట్యాల వంటి సంప్రదాయ కళలకు ఏపీ కేంద్రమని, ఇక్కడి ఆత్మీయ ఆతిథ్యం పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తుందని నీతి ఆయోగ్ తన జాబితాలో అభివర్ణించింది. ప్రకృతి ఒడిలో అరకు వ్యాలీ, లంబసింగి, మారేడుమిల్లి, పాపికొండలు, కురుపాం అటవీ ప్రాంతాలు, నల్లమల్ల అడవులు, హార్సిలీ హిల్స్, కొల్లేరు, పులికాట్ సరస్సు, కోనసీమలకు చోటు దక్కింది. కొత్తపల్లి, రంప, తలకోన, ఎత్తిపోతల జలపాతాలు, కంభం చెరువు, కోనం, తాటిపూడి రిజర్వాయర్లకు నీతి ఆయోగ్ జాబితాలో స్థానం లభించింది. వన్యప్రాణి సంరక్షణ కేంద్రాల్లో తప్పనిసరిగా చూడాల్సిన వాటిలో కంబాలకొండ, కోరింగ మడ అడవులు, నేలపట్టు, ఉప్పలపాడు పక్షి సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి. చారిత్రక యాత్రగా బొర్రా గుహలు, బెలూం గుహలు, ఉండవల్లి, మొగల్రాజపురం,




ఉదయగిరి గుహలు చూడాలని వెల్లడించింది. గండికోట (గ్రాండ్ కాన్యన్ ఆఫ్ ఇండియా), కొండపల్లి కోట, చంద్రగిరి, గుత్తి కోటలు తప్పక సందర్శించాలని సూచించింది. రుషికొండ, సూర్యలంక, కొత్తపట్నం బీచ్‌లు, ఎర్రమట్టి దిబ్బలు, ఇటీవల గిన్నీస్ రికార్డుల్లోకెక్కిన 5 శతాబ్దాల నాటి తిమ్మమ్మ మర్రిమాను, కాకినాడ హోప్ ఐల్యాండ్‌కు స్థానం లభించింది. తిరుమల వేంకటేశ్వరస్వామి, శ్రీశైలం, విజయవాడ కనకదుర్గమ్మ, అన్నవరం, సింహాచలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, విశాఖపట్నం అప్పికొండ శ్రీ సోమేశ్వర ఆలయం, పాలకొల్లు క్షీరారామ క్షేత్రం, మహానంది, యాగంటి, పరిటాల ఆంజనేయ స్వామి, రామతీర్థం ఆలయాలకు జాబితాలో చోటు దక్కింది. అమరావతి మహాచైత్య, బావికొండ బౌద్ధ స్మారకాలు, కడప పెద్ద దర్గా, నెల్లూరు బారా షాహిద్ దర్గా, గుంటూరు జేఎం బాప్టిస్ట్ చర్చి, చేబ్రోలు చర్చిలు ఈ జాబితాలో ఉన్నాయి. రాజమహేంద్రవరం రైల్వే వంతెన, కోనసీమలోని దిండి, విజయవాడ కృష్ణానది, తిరుపతిలోని వేంకటేశ్వర నేషనల్ పార్క్, ఓర్వకల్లు రాక్ గార్డెన్, శ్రీ సత్యసాయి జిల్లాలోని కదిరి, శ్రీముఖ లింగాలు తప్పక సందర్శించాల్సిన ప్రాంతాలుగా నీతి ఆయోగ్ వెల్లడించింది. ఆంధ్రా వంటకాలుగా పులిహోర, పూతరేకులు, కాజా, పెసరట్టు, గోంగూర పచ్చడి, ఉలవచారు, బొబ్బట్లు, రాగి సంగటి, ఆంధ్రా చికెన్ కర్రీ, చేపల పులుసు, బొబ్బట్లు, గుత్తి వంకాయ, అరిసెలకు ఈ జాబితాలో చోటు దక్కింది. తిరుమల బ్రహ్మోత్సవాలు, లేపాక్షి, విశాఖపట్నం, లుంబిని ఉత్సవాలు, కోనసీమ సంక్రాంతి సంబరాలు, రాయలసీమ ఆహారం, నృత్య ఉత్సవాలు, సూళ్లూరుపేట ఫ్లెమింగో ఫెస్టివల్ , దక్షిణ హస్త కళా మేళాకు నీతి ఆయోగ్ ఈ జాబితాలో చోటు కల్పించింది. వస్త్రాల జాబితాలో మంగళగిరి, వెంకటగిరి, ఉప్పాడ జామ్దానీ, కలంకారీ చీరలు ఉన్నాయి. హస్తకళాకృతుల్లో ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు, నరసాపురం లేస్, శ్రీకాకుళం జిల్లాలోని బుడితి మెటల్ క్రాఫ్ట్‌లకు స్థానం కల్పించింది. ఆత్మీయ పలకరింపునకు ఏపీ చిరునామా అని నీతి ఆయోగ్ తన జాబితాలో పేర్కొంది.

## మమతకు గుడ్‌బై చెప్పే సమయం వచ్చేసింది..!!

**(మొదటిపేజి తరువాయి)** ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, డార్జిలింగ్‌లో గూర్ఖా కమ్యూనిటీ చిరకాల సమస్యలకు సత్వర పరిష్కా రం కల్పిస్తామని హామీ ఇచ్చారు. 'బీ జేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 6 నెలల్లోనే గూర్ఖాల సమస్యలకు సంతృప్తికరమైన పరిష్కారాన్ని అంది స్తాం. గత టీఎంసీ, కాంగ్రెస్ ప్రభు త్వాలు గూర్ఖాల ఆందోళనలను పట్టి ంచుకోవడంలో విఫలమయ్యాయి' అని అమిత్‌షా అన్నారు. గూర్ఖాల చరిత్రను అణిచివేసేందుకు మమతా దీదీ ప్రయత్నించారని, గూర్ఖాలకు జరుగుతున్న అన్యాయాలకు ముగింపు పలికే సమయం వచ్చిందని అన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, టీఎంసీ మన కొండప్రాంతాలను రక్తంతో పెయింట్ వేశారని, గూర్ఖాలకు జరిగిన అన్యాయాలకు నరేంద్ర మోదీ నాయకత్వంలో తెరపడుతుందని చెప్పారు. 'గూర్ఖా సోదరులపై వందలాది తప్పుడు కేసులు పెట్టారు. వాటన్నింటినీ జూలై 31వ తేదీలోగా ఉపసంహరిస్తాం. గూర్ఖా ఉద్యమాన్ని వాళ్లు అణిచివేశారు. మేము ఆ కేసులన్నీ ఉపసంహరిస్తాం. ఇక నిరసనలకు తావులేని విధంగా సమస్యలను పరిష్కారిస్తాం' అని అమిత్‌షా భరోసా ఇచ్చారు.

**జైళ్లకు పంపిస్తాం..** సందేశ్‌ఖాలీ వంటి ఘటనలను అమిత్‌షా ప్రస్తావిస్తూ, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో మహిళలపై నేరాలు పెరిగాయని, బీజేపీ అధికారంలోకి రాగానే ఆ నేరాలకు బాధ్యులైన వారందిరినీ జైళ్లకు పంపిస్తామని అమిత్‌షా చెప్పారు. కుర్సెయోంగ్, కుల్తి, సల్బోని, ఛాందిపూరూర్ తదితర కీలక ప్రాంతాల్లో అమిత్‌షా మంగళవారంనాడు సుడిగాలి ప్రచారం సాగించారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా జరుగనుండగా, మే4న ఫలితాలు వెలువడతాయి.

## ఏపీ సీఎం చంద్రబాబుకు..
## మంత్రి పొన్నం లేఖ

**(మొదటిపేజి తరువాయి)** వ్యాఖ్యలు సముచితంగా లేవు. రాష్ట్ర విభజన అనుచితంగా జరిగినట్లు చేసే వ్యాఖ్యలు విద్వేషాలు రగిలించేలా ఉన్నాయి. మీరు చొరవ తీసుకుని నేతలకు సర్దిచెప్పాలి. విభజనపై ఎంపీ తేజస్వి వ్యాఖ్యల విషయమై స్పీకర్‌కు లేఖ రాయాలి. ఆ వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా చూడాలి. రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగడం తక్షణ అవసరం" అని లేఖలో పొన్నం పేర్కొన్నారు. తన వినతిని అర్థం చేసుకుని తగిన విధంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## పాడేరులో వడగళ్ల వాన

అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. మంగళవారం



ఉదయం నుంచి ఎండ మండిపోగా.. మధ్యాహ్నం ఆకస్మికంగా వర్షం పడింది. జి.మాడుగుల, బీరం, మొండికోట ప్రాంతాల్లో వడగళ్ల వాన కురిసింది. వాతావరణం చల్లబడటంతో స్థానికులు ఎండవేడిమి నుంచి కొంత ఉపశమనం పొందారు.

## మోదీని టెర్రరిస్టుగా సంబోధించిన ఖర్గే..

**(మొదటిపేజి తరువాయి)** ఉద్దేశపూర్వకంగా చేసినవేనని అన్నారు. రాహుల్ గాంధీ ప్రతిరోజూ తన ప్రసంగాల్లో ప్రధానిని నిందిస్తుంటారని, ఈరోజు రాహుల్ తరఫున మల్లికార్జున్ ఖర్గే ఆపని చేశారని అన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీ ఒసామా బిన్ లాడెన్‌ను ఒసామాజీ అని, జకీర్ నాయక్‌ను శాంతిదూత అని సంబోధిస్తుంటుందని ఎద్దేవా చేశారు. ప్రధానిని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు నిందించినా ప్రజలు శిక్షిస్తూనే వచ్చారని, ఈసారి కూడా ప్రజలు గట్టి సమాధానం ఇస్తారని అన్నారు.

**టెర్రరిస్టు వ్యాఖ్యలపై ఖర్గే వివరణ...** కాగా, ప్రచార సభలో చేసిన టెర్రరిస్టు వ్యాఖ్యలపై ఖర్గే వివరణ ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం రాజకీయ పార్టీలను, అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తోందని, సీబీఐ, ఈడీ, ఆదాయం పన్ను శాఖ వంటి సంస్థలను దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఆ సందర్భంలోనే తాను మాట్లాడనని, ఆయన (మోదీ)ను టెర్రరిస్టు అని తాను అనలేదని చెప్పారు. ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని చెప్పడమే తన ఉద్దేశమని వివరించారు.

**ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం..** కాంగ్రెస్, డీఎంకే కూటమి సాగించిన ప్రచారంపై మీడియా అడిగినప్పుడు, చాలాబాగా జరిగిందని, అన్ని చోట్ల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం తమ కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఖర్గే సమాధానమిచ్చారు. రాహుల్ గాంధీ, స్టాలిన్ ఒకే వేదిక నుంచి ప్రచారం సాగించకపోవడంపై అడిగినప్పుడు, ఆ విధంగా చూడకూడదని, ప్రతి ఒక్కరూ ప్లానింగ్ ప్రకారమే ప్రచారం చేస్తుంటారని చెప్పారు. 'నేను ఒకచోట నుంచి ప్రచారం చేస్తే, రాహుల్ మరో చోట ఉంటారు. ఎవరు ఎక్కడ ప్రచారం చేసినా సమష్టి ఆలోచనతోనే ప్రచారం సాగుతుంది. అంతా కలిసికట్టుగా పోరాటం సాగించాం. మేము గెలుస్తాం' అని ఖర్గే సమాధానమిచ్చారు.

## హత్యలు వీళ్లే చేయిస్తారు..

### పరామర్శ వీళ్లే చేస్తారు: మంత్రి పార్థసారథి

**అమరావతి:** ప్రజల దృష్టి మళ్లించేందుకు వైకాపా నేతలు ఎన్ని నాటకాలైనా ఆడుతారని మంత్రి పార్థసారథి విమర్శించారు. వివేకా హత్య జరిగిన తర్వాత ఎలా నటించారో అందరం



చూశామన్నారు. కడప జిల్లాలో స్థిరాస్తి వ్యాపారి పెద్దదస్తగిరి హత్యపై మంత్రి పార్థసారథి మంగళగిరిలో మీడియాతో మాట్లాడారు. "2019 నుంచి 2024 వరకు అధికారాన్ని అడ్డం పెట్టుకుని వైకాపా ఎలా తెగబడిందో చూశాం. హత్యలు వీళ్లే చేయిస్తారు.. పరామర్శ వీళ్లే చేస్తారు. ప్రజలను, పోలీసులను తప్పుదోవ పట్టించేలా కారణాలు వెతుకుతారు. పెద్ద దస్తగిరి ఎవరో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. ఎంపీ అవినాశ్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు అతడు. తాడేపల్లి పెద్దలకు కూడా చాలా సన్నిహితుడు. పులివెందులలో జరిగే రహస్య మంతనాల్లో దస్తగిరి ఉంటాడని కడపలో అందరూ చెబుతారు. చీకట్లో చంపేసి.. పొద్దున్నే వెళ్లి పరామర్శ నాటాకాలాడుతున్నారు" అని మంత్రి ఆరోపించారు.

# ఏపీలోని రైతులకు భారీ గుడ్ న్యూస్..!!

**(మొదటిపేజి తరువాయి)** ఎక్కువ లోన్ పొందవచ్చు.

**లోన్ ఎలా పొందాలంటే..?...** మీ సమీపంలోని బ్యాంక్‌కు వెళ్లి పశు కిసాన్ క్రెడిట్ కార్డ్ అప్లికేషన్ పూర్తి చేయాలి. ఆధార్, పట్టాదారు పాస్ బుక్, పశువుల వివరాలు, పాస్ పోర్ట్ సైజు ఫొటో, పశువైద్యాధికారి సర్టిఫికేట్ అందించాలి. లోన్ తీసుకునేందుకు ఎలాంటి పూచీకత్తు, హామీ అవసరం లేదు. వడ్డీ 7 శాతంగా ఉంటుంది. ఏడాదిలోపు రుణం చెల్లిస్తే మూడు శాతం వడ్డీ రాయితీ ఉంటుంది. అంటే మీరు 4 శాతం వడ్డీ చెల్లిస్తే సరిపోతుందన్నమాట. ఈ డబ్బులును పశు పోషణ, పశుగ్రాసం, ఇతర అవసరాల కోసం ఉపయోగించుకోవచ్చు. అతి తక్కువ వడ్డీకే లోన్ పొందే సౌకర్యం ఉండటంతో దీనిని పాడి రైతులు ఉపయోగించుకోవాలని అధికారులు చెబుతున్నారు. పశు పోషణ మీద ఆధారపడి జీవించే రైతులకు ప్రయోజనం కల్పించేందుకు ప్రభుత్వం ఈ రుణ సదుపాయం అందిస్తోంది. పశువులు కొనుగోలు చేయాలన్నా, వాటి పెంపకానికి లక్షల్లో ఖర్చు అవుతుంది. దీంతో పాడి రైతులకు తోడ్పాటు అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

**పశువుల హాస్టళ్లు...** ఏపీ సీఎం చంద్రబాబుకు కీలక ప్రకటన చేశారు. పశువులకు హాస్టళ్లను నిర్మిస్తామని తెలిపారు. జిల్లాలకు ఐదు కేంద్రాల చొప్పున ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గాల కేంద్రాల సమీపంలో వీటిని



ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో వీటిని ఏర్పాటు చేయనుండగా.. వీటి ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని రెవెన్యూ శాఖ అందించనుంది. ఇక గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ నిర్మాణాలు జరగనుండగా.. పశుసంవర్ధకశాఖ పశువుల వైద్య సేవల బాధ్యతలను తీసుకోనుంది. ఇక స్వయం సహాయక సంఘాలు వీటి నిర్వహణను చూసుకోనున్నాయి. ఒక్కో హాస్టల్‌లో 25 పెద్ద పశువులకు నివాసం కల్పిస్తారు. ఒక్కో హాస్టల్ నిర్మాణానికి రూ.10 లక్షలు అవసరం పడతాయి. అరకరం వీటి కోసం కేటాయించనున్నారు. ఇక అన్ని జిల్లాల్లో 2027 మార్చి 31 నాటికి పశువులకు హాస్టళ్లను అందుబాటులోకి తీసుకురానున్నారు.

## సంపాదకీయం

### 100% ఇథనాల్ బ్లెండింగ్
### సాధించాలి: నితిన్ గడ్కరీ

భవిష్యత్‌లో 100 శాతం ఇథనాల్ బ్లెండింగ్ సాధించాలని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సూచించారు. పశ్చిమాసియా సంక్షోభంతో ఇంధన సరఫరాలో



ఆటంకాలు ఎదుర్కొంటున్నామని గుర్తుచేశారు. ఇలాంటి సమస్యలను అధిగమించేందుకు ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరముందన్నారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు "భారత్ ఇంధన రంగం 87 శాతం దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇందుకోసం ఏకంగా ఏటా రూ.22 లక్షల కోట్లను ఖర్చుచేస్తోంది. కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇంధన ప్రత్యామ్నాయ ఉత్పత్తులపై దృష్టి సారించాలి. కేవలం ఇథనాల్‌తోనే కాకుండా చెత్త నుంచి హైడ్రోజన్ తయారీ వంటి వినూత్న పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్‌తో నడిచే వాహనాల వినియోగం తగ్గించాలి" అని గడ్కరీ అన్నారు. పెట్రోల్ ఉత్పత్తుల్లో 20 శాతం ఇథనాల్ వాడకంపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను తోసిపుచ్చారు. అంతేకాకుండా ఆటోమొబైల్ కంపెనీలు వాహనాల ధరల మీదనే కాకుండా ఇథనాల్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలకు అనుకూలంగా ఉండేలా నాణ్యమైన ఇంజన్ల తయారీపై దృష్టి సారించాలన్నారు.

### వార్ ఎఫెక్ట్: భారత్‌లో 1/4 వంతు పడిపోయిన
## ఎరువుల ఉత్పత్తి

**ఢిల్లీ:** పశ్చిమాసియా యుద్ధ ప్రభావం వ్యవసాయ రంగంపైనా పడింది. దేశీయంగా ఎరువుల ఉత్పత్తికి సంబంధించిన గణాంకాలే ఇందుకు నిదర్శనం. మార్చి నెలలో



దేశీయంగా వీటి ఉత్పత్తి దాదాపు నాలుగో వంతు తగ్గిపోయిందని కేంద్రం వెల్లడించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో అక్కడి నుంచి సహజ వాయువు దిగుమతులు తగ్గుముఖం పట్టడంతో ఆ మేర ఉత్పత్తిపై ప్రభావం పడింది. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ దాడి అనంతరం హర్మూజ్ జల సంధి గుండా నౌకల రాకపోకలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. దీంతో ఇంధన సరఫరాపై ప్రభావం పడింది. యూరియా వంటి ఎరువుల తయారీకి సహజ వాయువు కీలకం. దిగుమతులు తగ్గుముఖం పట్టడంతో ఎరువుల తయారీ 24.6 శాతం తగ్గినట్టు కేంద్రం సోమవారం వెల్లడించింది. అయితే ఎరువులు తగిన స్థాయిలో అందుబాటులో ఉన్నాయని పేర్కొంది. అంతకుముందు ఫిబ్రవరి నెలలో 3.4 శాతం, జనవరిలో 3.7 శాతం, డిసెంబర్‌లో 4.1 శాతం ఉత్పత్తి పెరగడం గమనార్హం. సాధారణంగా ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జూన్–జులై నెలల్లో దేశీయంగా ఎరువులకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. రబీ సీజన్‌కు సంబంధించి అక్టోబర్– నవంబర్‌లో మళ్లీ డిమాండ్ ఉంటుంది. ఎరువులను దేశీయంగా ఉత్పత్తి చేయడంతో పాటు యూరియా, ముడి పదార్థాలను భారత్ దిగుమతి చేసుకుంటోంది. అంతర్జాతీయంగా వీటి ధరలు పెరిగిన నేపథ్యంలో ఆ ప్రభావం రైతులపై పడకుండా సబ్సిడీ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం 11 శాతం ఇటీవల పెంచింది.

## బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు..

### ఆరుగురు దుర్మరణం.. వీడియో చూస్తే వణకాల్సిందే..

**కేరళలోని త్రిస్సూర్‌లో బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు జరిగింది. పేలుడులో ఆరుగురు చనిపోగా.. 40 మందికి తీవ్రగాయాలయ్యాయి. సంఘటనా స్థలంలో భీకర దృశ్యాలు కన్పిస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. బాణాసంచా నిల్వ ఉంచిన గోదాములో పేలుళ్లు సంభవించినట్లు స్థానికులు తెలిపారు.**



కేరళలోని త్రిస్సూర్‌లో బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు జరిగింది. పేలుడులో ఆరుగురు చనిపోగా.. 40 మందికి తీవ్రగాయాల య్యాయి. వారిలో పలువురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొంటున్నారు. సంఘటనా స్థలంలో భీకర దృశ్యాలు కన్పిస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. బాణాసంచా నిల్వ ఉంచిన గోదాములో పేలుళ్లు సంభవించినట్లు స్థానికులు తెలిపారు. ఒక్కసారిగా.. భీకరంగా పేలుడు సంభవించింది.. ఏకధాటిగా.. కొన్ని నిమిషాల పాటు బాణాసంచా పేలాయి.. దీంతో ఈ ప్రాంతం భీకరంగా మారిపోయింది.. చుట్టూ దట్టమైన పొగ వ్యాపించింది.. పేలుడు సంభవించినప్పుడు దూరం నుంచి తీసిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారాయి.. భీకర పేలుడుతో స్థానికులు వణికిపోయారు.. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ జరుగుతోంది..అయితే.. వరుస పేలుళ్లు సహాయచర్యలకు విఘాతం కల్గిస్తున్నాయి.. ఎండ తీవ్రత, అధిక ఉష్ణోగ్రతలే ప్రమాదానికి కారణమని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. పేలుడు తీవ్రతకు సమీపంలోని నివాస గృహాల్లో ధ్వంసమైన కిటికీ అద్దాలు ధ్వంసమయ్యాయి. త్రిశూర్‌లోని ముండతికోడ్ బాణసంచా నిల్వ కేంద్రంలో జరిగిన పేలుడులో గాయపడిన వారికి నిపుణులైన వైద్య సేవలు అందేలా చూడాలని కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ ఆదేశించారు. వారి చికిత్స నిమిత్తం త్రిశూర్ వైద్య కళాశాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని కూడా ఆమె సూచించారు. అంతేకాకుండా, సంఘటనా స్థలానికి తగినన్ని అంబులెన్స్‌లను, వైద్య సిబ్బందిని పంపాలని ఆదేశాలు జారీ చేశారు

# సూర్య వెలుగు వరుస కథనానికి స్పందన

### యుద్ధప్రాతిపదికన ప్రారంభమైన తారు రోడ్డు పనులు

**నెల రోజులుగా నరకం చూసిన వాహనదారులు.. నేడు ఊపిరి పీల్చుకున్న వైనం**

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** నియోజకవర్గంలోని ముచ్చివోలు మార్గంలో ప్రయాణించే వాహనదారుల కష్టాలకు ఎట్టకేలకు తెరపడింది. ఏఎం పుత్తూరు బైపాస్


సూర్య
16 Mar 2026 - Page 6
www.suryavelugu.com - 8985586689
నరకం చూపిస్తున్న శ్రీకాళహస్తి
-ముచ్చివోలు రోడ్డు



నుండి అరవకొత్తూరు బీసీ కాలనీ వరకు ఉన్న రహదారిపై అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ.. సూర్య వెలుగుజాతీయ తెలుగు దినపత్రిక వరుసగా ప్రచురించిన కథనాలకు అధికార యంత్రాంగం ఎట్టకేలకు స్పందించింది.సోమవారం ఉదయం నుండి ఈ మార్గంలో యుద్ధప్రాతి పదికన తారు రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. మరమ్మతుల పేరుతో రోడ్డును తవ్వేసి, నెల రోజులుగా పనులు ప్రారంభిం చకుండా గాలికి వదిలేయడంపై వాహనదారులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపై ప్రయాణం.. నరకానికి నకలు, దుమ్ము ధూళితో ఉక్కిరిబిక్కిరి అంటూ గత నెల 15 , 29 తేదీల్లో కథనాలను వెలువడింది అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టడంతో ఉన్నతాధికారుల్లో కదలిక వచ్చింది.మొత్తానికి పనులు ప్రారంభం కావడంతో అటు ప్రయాణికులు, ఇటు రోడ్డు పక్కన ఉన్న దుకాణదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### చుంచులూరు పాఠశాలలో విద్యార్థుల ప్రతిభకు

# ఘన సత్కారం

**వెలుగొందిన ఉత్తమ విద్యార్థి అవార్డుల మహోత్సవం**

**మర్రిపాడు ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** మండల పరిధిలోని చుంచులూరు ఉన్నత పాఠశాలలో 2025--26 విద్యా సంవత్సరానికి గాను ఉత్తమ విద్యార్థి అవార్డుల



ప్రధానోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది, విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం కలిగిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం ఒక ప్రేరణాత్మక వేదికగా నిలిచింది, ఇంగ్లీషు ఉపాధ్యాయుడు పెంచలరావు కుమారుడు ప్రవాస భారతీయుడు లింగంగుంట రిహాన్ రావు తన ఔదార్యంతో ఈ అవార్డులను అందజేయడం కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చింది, ప్రాథమికోన్నత స్థాయిలో అగ్రగామిగా నిలిచిన సురభి బోయిన శిరీషకు రూ.5000 నగదు బహుమతి అందజేయగా, ప్రాథమిక స్థాయిలో ప్రతిభ కనబర్చిన వనం ప్రజ్ఞకు రూ.1000 ప్రోత్సాహక బహుమతి అందజేయడం జరిగింది, ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా మంచి ప్రవర్తన, విలువలు అలవర్చుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని స్పష్టం చేశారు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ భాస్కర్ ఈ అవార్డులు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందిస్తూ, ఉన్నత లక్ష్యాల వైపు దూసుకెళ్లే స్ఫూర్తిని నింపుతాయని అభిప్రాయపడ్డారు, కార్యక్రమంలో ఎస్.ఎం.సి చైర్మన్ రమణయ్య, ఉపాధ్యాయులు డి.వి.రమణయ్య, పెంచలరావు, బాలాజీ, మల్లికార్జున స్వామి, తిరుపాలు, రహిమ, కలిశెట్టి రాజేంద్ర కుమార్, సునీత, యలగాల శ్రీనివాసులు, రాఘవేంద్ర, ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు, మొత్తం మీద ఈ అవార్డు కార్యక్రమం విద్యార్థులలో ఉత్తేజాన్ని నింపుతూ, గ్రామీణ విద్యకు ఒక ఆదర్శంగా నిలిచింది.

### ఎల్నీనో కరువు పై రైతులకు,

# వ్యవసాయ సిబ్బందికీ అవగాహన

- ఎంఏఓ.ఆనంద్ లోక్ దళ్

**హొళగుంద ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** మండలంలోని రైతు సేవ కేంద్రంలో సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఖరీఫ్-2026 సీజన్కు సంబంధించి రైతులను





సంసిద్ధం చేయడం గురించి, అలాగే ఈ సంవత్సరం రాబోయే ఎల్-నినో కరువు గురించి మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ ఆధర్యంలో మంగళవారం శిక్షణ కార్యాక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంఏఓ.ఆనంద్ లోక్ దళ్ మాట్లాడుతూ.. ఫ్రీ మాన్సూన్ (డ్రై సోయింగ్ విధానంను వివరించారు.ఈ సంవత్సరం ఎదురయ్యే ఎల్-నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొడానికి, మరియు తొలకరి వర్షాలు పడేముందు భూమి తీవ్ర ఎండల ప్రభావం నుండి రక్షించేందుకు ఫ్రీ మాన్సున్ (డ్రై సోయింగ్ గ్రావీణా) అనే విధానం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఈ పద్ధతిలో నూనె జాతులు, గడ్డి జాతులు, తీగజాతులు, ఆకుకూరలు, కూరగాయలు, అపరాలు వంటి 32 రకాల విత్తనాలను కలిపి, 25 కిలోల విత్తనాలను చల్లి సాగు చేయడం వల్ల భూమిలో సహజ సిద్ధంగా నత్రజని, కార్బన్ పదార్థాలు ఏర్పడి నేల సారవంతంగా మారుతుందని తెలిపారు.ఈ పద్ధతి ద్వారా భూమిలో తేమ నిల్వ ఉండి నీరు త్వరగా ఆవిరి కాకుండా కాపాడుతుందనీ,కలుపు మొక్కల పెరుగుదలను తగ్గించడంలో కూడా ఈ విధానం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.అలాగే భూమిలో సూక్ష్మ జీవులను కాపాడుతూ నేల సారాన్ని పెంచుతుందని పేర్కొన్నారు.అలాగే మండలంలోని చిన్నహ్యాట గ్రామంలో పిఎండిఎస్ తయారి మరియు దాని వినియోగం గురించి రైతు పొలంలో రైతు సేవ కేంద్రం సిబ్బందికి ప్రయోగపూర్వకంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అన్ని రైతు సేవ కేంద్రంలోని సిబ్బంది, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో తాగునీటి సమస్యలు రాకుండా..

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**కర్నూలు ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** ప్రజలకు సురక్షిత నీటిని సరఫరా చేయాలి ప్రతి 15 రోజులకు ఒకసారి నీటి నమూనాలను పరీక్షించడంతో పాటు ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి.జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లాలో తాగునీటి సమస్యలు రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సురక్షిత నీటిని సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పత్తికొండ మండలం కొత్తపల్లి గ్రామంలోని పందికోన రిజర్వాయర్ నుండి త్రాగు నీటిని ఫిల్టర్ చేసే మైక్రో ఫిల్టర్ పంప్ హౌస్, గ్యాస్ క్లోరినేషన్ కేంద్రాలలో త్రాగునీటి



శుద్ధి ప్రక్రియను, వాటర్ శాంపిల్ పరీక్షల నిర్వహణను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా త్రాగు నీటిని ఫిల్టర్ చేసే మైక్రో ఫిల్టర్ పంప్ హౌస్, గ్యాస్ క్లోరినేషన్ కేంద్రాలను పరిశీలిస్తూ వాటి నిర్వహణ ఏ విధంగా ఉంది, ఏమైనా మరమ్మతులు ఉన్నాయా అని పరిశీలించారు. రోజుకు ఎంత మేరకు నీటిని ఫిల్టర్ చేస్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. క్లోరినేషన్ పరీక్ష ఏ విధంగా చేస్తున్నారని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఇసుక ఫిల్టర్లు ఉపయోగించి, కార్బన్ సహాయంతో మలినాలను తొలగించి, సెడిమెంటేషన్ ప్రక్రియ తర్వాత క్లోరినేషన్ చేసి గ్రామాలకు మరియు ట్యాంకులకు నీటిని సరఫరా చేసే విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ సురక్షితమైన తాగునీటిని అందించేలా వ్యవస్థను మెరుగుపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జిల్లాలో తాగునీటి సమస్యలు రాకుండా ముందుగానే అప్రమత్తమై, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పత్తికొండ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న ఓహెచ్ ఎస్ ఆర్ ట్యాంక్ ను కలెక్టర్ పరిశీలిస్తూ ట్యాంక్ నిర్వహణ విధానాలను, నీటి నాణ్యతను తనిఖీ చేశారు. నీటిలో క్లోరిన్ స్థాయిలను పరీక్షిస్తున్న విధానాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలిస్తూ, శుద్ధి ప్రక్రియ సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి నీటి నమూనాలను పరీక్షించాలని (వాటర్ శాంపిల్ టెస్టింగ్) మరియు క్రమం తప్పకుండా ట్యాంకులను శుభ్రం చేయించాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు ట్యాంక్ ను క్లోరినేషన్ చేసిన తేదీ, శుభ్రపరచిన తేదీ వివరాలను ఖచ్చితంగా రాయాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం 33 సిపి డబ్ల్యు ఎస్ (సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా) పథకాలు, 800 పి డబ్ల్యు ఎస్(రక్షిత మంచినీటి సరఫరా) పథకాలు మరియు 1200 మినీ ప్రాజొ పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటితో పాటు దాదాపు 300 బోర్ వెల్స్ మరియు 1000 హ్యాండ్ పంప్స్ (చేతి పంపులు) ఉన్నాయన్నారు. జాబా పథకం కింద 53 పనులకు మంజూరు లభించిందని, వీటిని త్వరలోనే ప్రారంభించనున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ బడ్జెట్తో ఎక్కువ మందికి ఉపయోగపడే పనులను గుర్తించడం జరిగిందని, ఇందుకోసం కుడా నిధుల నుండి దాదాపు రూ. 3.5 కోట్ల నుండి 4 కోట్ల రూపాయలను కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు బిసి వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ మరియు అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో త్రాగునీరు మరియు టాయిలెట్ సమస్యల పరిష్కారం కోసం 2.3 కోట్ల రూపాయలు మంజూరు చేసి, సంబంధిత పనులు కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం పందికోన రిజర్వాయర్ ను పరిశీలించారు.నీటి నిల్వ సామర్థ్యం, ప్రస్తుతం నీటి స్థాయి గురించి కలెక్టర్ అధికారులతో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఇంచార్జి ఆర్డీఓ మధుసూదన్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో రుద్రమూర్తికి విశేష పూజలు

**శ్రీశైలం(దేవస్థానం) ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** లోకకల్యాణం కోసం ఆలయ ఈశాన్య భాగంలో గల రుద్రవనములోని (రుద్రపార్కులోని) రుద్రమూర్తికి మంగళవారం





శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి.ఈ రుద్రమూర్తి విగ్రహాన్ని గతంలో వైశాఖ మాసములో నెలకొల్పడం జరిగింది.కాగా మంగళవారం ఉదయం జరిగిన పూజాదికాలలో ముందుగా లోక సంక్షేమాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.ఈ సంకల్పంలో దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో తగినంత వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రకృతి వైపరీత్యాలు నివారించబడాలని, దేశంలో సుఖశాంతులు విలసిల్లాలని, అకాల మరణాలు సంభవించకుండా ఉండాలనిజనులందరికీ సుఖసంతోషాలు కలగాలని పేర్కొనబడింది. తరువాత రుద్రమూర్తికి అభిషేకం నిర్వహించబడింది. అర్చకులు రుద్రమంత్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, గందోధకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, సుగంధోదకాలతోనూ, ఆ తరువాత జలంతోనూ ఈ అభిషేకం నిర్వర్తించబడింది. అనంతరం రుద్రదేవునికి బిల్వార్చనతో పాటు పుష్పార్చన కూడా జరిపించబడింది.ఈ పుష్పార్చనలో వివిధ రకాల పుష్పాలువినియోగించబడ్డాయి.రుద్రదేవుని చల్లని చూపులు ఎల్లప్పుడు కృష్ణానదిపై ప్రసరించడం వలన కృష్ణానదిలో నీరు సమృద్ధిగా ఉండి, పంటలు బాగా పండుతాయని, అదే విధంగా శ్రీశైలం ఆనకట్ట ఎల్లప్పుడూ పరిరక్షించబడుతూ ఉంటుందని పలువురు ఆధ్యాత్మికవేత్తలు సూచించడంతో ఆలయ ఈశాన్యభాగంలో కృష్ణానదికి అభిముఖంగా (రుద్రుని దృష్టి కృష్ణానదిపై పడే విధంగా) ఈ రుద్రుని విగ్రహాన్ని దేవస్థానం నెలకొల్పింది.ఈ కార్యక్రమములో సహాయ కార్యనిర్వహణాధికారి యం. హరిదాసు, అర్చకులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వైస్సార్సీపీ బి. సి. గళం - ఛలో అనంతపురం

# పోస్టర్ ఆవిష్కరణ

**కర్నూలు ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** జిల్లా వైస్సార్సీపీ కార్యాలయంలో బి. సి. గళం ఛలో అనంతపురం పోస్టర్ ని పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మెహన్ రెడ్డి చేతుల మీదుగా




వైస్సార్సీపీ జిల్లా బి. సి. విభాగ అధ్యక్షుడు రాఘ వేంద్ర నాయుడు మరియు వైస్సార్సీపీ పార్టీ బి. సి. నాయకులు అందరూ కలిసి ఆవిష్కరించారు.పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 2 సంవత్సరాలు కావొస్తున్న బి సి లకి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చక పోగా టీడీపీ బి సి ల పార్టీ అని చెప్పుకుంటూ బి సి లని మోసం చేస్తున్న ప్రభుత్వానికి నిరసనగా అనంతపురం లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకి బి సి లందరు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బి సి నాయకులు నగర పార్టీ బి సి అధ్యక్షుడు బబ్లు ,మాజీ జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ సుభాష్ చంద్రబోస్, గడ్డం రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్, లాజర్, రవి,జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు గొల్ల మధు శేఖర్, రాష్ట్ర విద్యార్థి విభాగ అధికార ప్రతినిధి కటికే గౌతమ్, సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ యాదవ్, బాబు,శంకర్, సిరాజ్ పూర్ణ,లక్ష్మణ్,నరేంద్ర,పార్టీ బి సి నాయకులు పాల్గొన్నారు.

### ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్....

# త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

**బిక్కవోలు ఏప్రిల్21 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు శ్రీ లక్ష్మీ గణపతి మరియు శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఉపముఖ్యమంత్రి కొడిదల పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని కోరుతూ అనపర్తి నియోజకవర్గం క్యాడర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అల్లుడు, నంద్యాల జిల్లా పాల్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి తనయుడు







జనార్ధన్ రెడ్డి, అనపర్తి నియోజకవర్గం జనసేన సమన్వయకర్త కాకినాడ ఆత్మ కమిటీ చైర్మన్ రవాడ నాగు, బిక్కవోలు జనసేన అధ్యక్షుడు ఇందా వీరబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . ముందుగా లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు గావించి శ్రీ గోలింగేశ్వర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో అభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా గౌరు మాట్లాడుతూ మన ఉపముఖ్యమంత్రి వర్యులు కొడిదల పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వానికి రథసారథిలా పనిచేస్తున్నారని ఆయన తీసుకున్న శాఖలలో తన తమ భేదం లేకుండా అన్ని విధాల ప్రజలకు ఉపయోగపడే విధంగా పాలన సాగిస్తున్నారని అటువంటి వ్యక్తికి చిన్న సస్త్ర చికిత్స మాత్రమే జరిగిందని త్వరలోనే ఆరోగ్యవంతునిగా తిరిగి వస్తారని అభిమానులు కార్యకర్తలు ఎవరు ఆందోళన పడవలసిన అవసరం లేదని త్వరలోనే మీ నాయకుడిని మళ్ళీ కలుస్తారని ఆయన ధైర్యం చెప్పారు అనంతరం నాగు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుటపడి త్వరగా ప్రజల మధ్యకు వచ్చి పరిపాలన సాగించాలని ఆ దేవుడిని ప్రార్థించామని తప్పక ఆ దేవుడు తమ మొర ఆలకిస్తారని త్వరలోనే మన నాయకుడు మన ముందుకు ఆరోగ్యంగా వస్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
బుధవారం 22 ఏప్రిల్, 2026

## ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు

**గోరంట్ల ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** పట్టణంలో జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మణికంఠ సేవా



సమితి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి తిప్పన్న గురుస్వామిగురుస్వామి నాయకత్వం వహించారు. పట్టణ నడిబొడ్డున ఉన్న శ్రీ వినాయక దేవస్థానం ఆవరణలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమానికి స్థానిక భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొనిభక్తులకు చల్లనిమజ్జిగను పంపిణీచేసిసేవాభావాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగానిర్వాహకులుమాట్లాడుతూ జగద్గురు ఆదిశంకరాచార్యుల బోధనలు సమాజానికి మార్గదర్శకాలని ఆయన జయంతిని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికంఠ సేవా సమితి సభ్యులు, భక్తులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని నీటి సమస్య
# కూటమి ప్రభుత్వానికి పట్టదా

**- ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి**

**నియోజకవర్గంలో ఏ గ్రామం చూసిన తాగునీటి సమస్యలే**

**చేతకాని ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వమంటూ మండిపడిన ఆలూరు ఎమ్మెల్యే**

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** నియోజకవర్గ కేంద్రంలో ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో మంగళవారం నియోజకవర్గంలోని నీటి








సమస్యపై పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఆయన పెద్ద ఎత్తున తమ కార్యకర్తలు, మహిళలతో కలిసి స్థానిక చెక్పోస్ట్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ఖాళీ బిందెలతో నిరసన గళాన్ని వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆలూరు నియోజకవర్గానికిహామీ ఇచ్చిన లోకేష్ ఇప్పుడు ఎక్కడున్నారనీ, ప్రశ్నించా రు. తాను ఒక ఎమ్మెల్యేగా డి ఆర్ సి మీటింగ్ మరియు జిల్లా పరిషత్ మీటింగ్లోను మరియు కలెక్టర్లకు తమ నియోజకవర్గంలో ఉన్న నీటి సమస్యను తీర్చండని పలుమార్లు విన్నవించినా,ఏ అధికారి కూడా నియోజకవర్గంలో ఉన్న నీటి సమస్యను తీర్చలేకపోతున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు చేయలేని ఈ కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ పాలన కొనసాగిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం సకాలంలో స్పందించి ఆలూరు నియోజకవర్గంలో ఉన్న నీటి సమస్యను తీర్చకపోతే పెద్ద ఎత్తున నీటి ఉద్యమం కూడా త్వరలోనే చేపడుతామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని హితవు పలికారు. ఈ ధర్నా కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల కన్వీనర్ లో, వైకాపా వివిధ హోదాలలో ఉన్న నాయకులు, అనుబంధ సంస్థ సభ్యులు,వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గొందిపల్లిలో ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి
# కళ్యాణ మహోత్సవం

**భక్తి పరవశంలో మునిగిన గ్రామం -- గోవిందా నామస్మరణతో మార్మోగిన ఆలయం**

**వేముల ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** వేముల మండలంలోని గొందిపల్లి గ్రామపంచాయతీలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ద్వితీయ



వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవం అపూర్వ వైభవంగా సాగింది. ఆలయం మొత్తం పండుగ వాతావరణంలో కళకళలాడగా, భక్తులతో కిక్కిరిసిపోయింది. శాస్త్రోక్తంగా వేదపండితుల మంత్రోచ్చారణలు, వేదపారాయణాలు, మంగళ వాయిద్యాల నడుమ గడియారం కిరణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో తిరుకళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. స్వామి అమ్మవార్ల దివ్య కల్యాణ ఘట్టం కన్నుల పండువగా నిలిచి భక్తులను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లింది. ఆలయ ప్రాంగణం అంతా నమో వెంకటేశాయ గోవిందా గోవిందా నామస్మరణతో మార్మోగింది. కళ్యాణోత్సవాన్ని దర్శించిన భక్తులు ఆనంద భాష్పాలతో తాము ఎంతో పుణ్యఫలంపొందినట్లు భావిస్తూ భక్తి పరవశులయ్యారు. అనంతరం స్వామి అమ్మవార్లను గ్రామంలో వైభవంగా ఊరేగించగా, గ్రామ వీధులు భక్తి జలధిగా మారాయి. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన నిత్య అన్నదానం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం,సాంస్కృతిక కార్యక్రమాలు సందడి నెలకొల్పి, భక్తులను ఆకట్టుకున్నాయి.

# ప్రకాష్ నగర్ లో ఎ ఐ ఎక్సరే పరికరంతో హెల్త్ క్యాంప్

**ప్రజారోగ్య పరిరక్షణకే ఉచిత వైద్య శిబిరాలు: కౌన్సిలర్ అవుట శ్రీనివాస్**

**మిర్యాలగూడ ఏప్రిల్ 20 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణ 9 వార్డు ప్రకాష్ నగర్ పరిసరాల్లో వివిధ పరిశ్రమలు,కార్మాగారాలు మిల్లుల ద్వారా వ్యాపిస్తున్న కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున ప్రజా ఆరోగ్య పరిరక్షణకే ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పట్టణంలోని 9వార్డు కౌన్సిలర్ అవుట శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ప్రకాష్ నగర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో ఏఐ ఎక్సరే పరికరంతో శ్వాస కోశ, క్షయ వ్యాధి, బీపీ షుగర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఏఐ మిషన్ ద్వారా 122 మందికి ఎక్స్ రేలు తీయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిపున్,సహెచ్ మోతిలాల్, హెచ్ఐ ఓ ప్రభాకర్, వాసు దేవరెడ్డి, వైద్యారోగ్య సిబ్బంది ప్రమీల, నాగిరెడ్డి,ఇనాయత్, కవిత, ఉమారాణి, నాగమణి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం గోరంట్లలో
# ప్రత్యేక పూజలు

**గోరంట్ల ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** జనసేన అధినేత మరియు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ఆరోగ్యంత్వరగామెరుగుపడాలని ఆకాంక్షిస్తూ



మంగళవారం గోరంట్ల మండలంలోని మరువ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా సంయుక్త కార్యదర్శి సి వెంకటేష్, ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, కార్యక్రమాల కమిటీ సభ్యుడు పి వెంకటేష్ నాయకత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న కొణిదెల పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని మరింత ఉత్సాహంతో ప్రజా సేవలోకి తిరిగి రావాలని ప్రార్థించారు. మండలంలోని జనసేన నాయకులు కార్యకర్తలు మరియు మహిళా సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులతో ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ కావేరి, గొల్ల అనిల్ యాదవ్, గాజుల రమేష్, వడిగేపల్లి శివ, సింగిల్ విండో డైరెక్టర్ నాగేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరేష్, చౌడేశ్వరి కాలనీ శ్రీనివాసులు, శ్రీరాములు, మందలపల్లి రామాంజి, లక్ష్మన్న, మల సముద్రం పంచాయతీ రామాంజి, బాలశెట్టి రంగప్ప, గంగంపల్లి రమణ, సాయి దర్శన్, నాగభూషణ, కమ్మలోల్లపల్లి రాజు, మహేష్, గణేష్, సురేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24వ తేదీన స్వర్ణామృత ప్రాసనం మందు పంపిణీ

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** ఈనెల 24వ తేదీన స్వర్ణామృతప్రాసనం



24వ విడత మందును పంపిణీ చేస్తున్నట్లు అవోపా వామ్ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ బంగారంతో చేసిన అపురూపమైన రోగనిరోధక శక్తి గల స్వర్ణామృతప్రాసనం మందును ఆరు నెలల నుండి 16 సంవత్సరాల పిల్లలకు పుష్యమి నక్షత్రం రోజున ఆదోని పట్టణం లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ఉదయం 7 గంటల నుండి పంపిణీ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ మందు ద్వారా రోగ నిరోధక శక్తి, మేధాశక్తి, ఆయుషు, చర్మ సౌందర్యం పెరుగుతుందనీ, మానసిక శారీరక ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని, ఎన్నో వ్యాధుల నుండి దీర్ఘకాల ఉపశమనం లభిస్తుందని అన్నారు. చిన్నపిల్లలకు ఈ ముందు ఎంతో ముఖ్యంగా ఉపయోగపడుతుందని అందుకు వారు ముందుగా రిజిస్టర్ చేయించుకోవాలని, రిజిస్టర్ కోసం 98494 78178 ఈ నంబరుకు ఫోన్ చేసి రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఈ మందు వికాస తరంగిణి సహకారంతో శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో పంపిణీ చేయబడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆదోని ఆవోప మరియు వాం సభ్యులు తెలిపారు.

# ఘనంగా శంకర జయంతి

**శ్రీశైలం(దేవస్థానం) ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** వైశాఖ శుద్ధ పంచమి సందర్భంగా మంగళవారం ఆదిశంకరుల వారి జయంతి ఉత్సవం నిర్వహించబడింది. ఈ జయంతి ఉత్సవంలో భాగంగా ఫాలధార -- పంచధారల వద్ద గల శంకరమందిరంలో ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి. ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ ఆలయ అర్చకులు, వేదపండితులు మహాగణపతిపూజను నిర్వహించారు. తరువాత వేదమంత్రాలతో చంద్రమౌళీశ్వరస్వామివారికి, శ్రీశారదాదేవికి, శంకరులవారికి విశేషంగా అభిషేకం జరిపించబడింది. పంచామృతాలతోనూ, వివిధ ఫలరసాలతోను, పుణ్యజలంతోను ఈ అభిషేకం ఎంతో శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. తరువాత పుష్పార్చన, మహానివేదనలను జరిపించడం జరిగింది. కాగా ఆదిశంకరులవారికి, శ్రీశైలక్షేత్రానికి చాలా దగ్గరి సంబంధం ఉంది. శంకరులవారు శ్రీశైలంలోని ఫాలధార --పంచధార వద్ద కొంతకాలం తపస్సు చేసి ఇక్కడే తమ



శివానందలహరి గ్రంథాన్ని రచించారు. ఈ శివానందలహరిలో శ్రీశైలక్షేత్రాన్ని, శ్రీభ్రమరాంబా మల్లికార్జునులను స్తుతించారు. అదేవిధంగా శంకరులవారు యోగతారావళి అనే గ్రంథంలో శ్రీశైలంలోనే సమాధిని పొందాలని అభిలషించారని చెప్పబడుతోంది. ఈ పూజా కార్యక్రమాలలో పర్యవేక్షకులు గంజి రవి, అర్చకస్వాములు, వేదపండితులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## పోషణ పక్వాడా కార్యక్రమం...
# తల్లులు, శిశువుల ఆరోగ్యంపై అవగాహన

**చాగలేరు అంగన్వాడిలో 8వ వార్షికోత్సవం - వెయ్యి రోజుల ప్రణాళికపై వివరాలు**

**వేముల ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** మండలంలోని చాగలేరు అంగన్వాడి కేంద్రంలో మంగళవారం ఎనిమిదవ వార్షికోత్సవ పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు.



తల్లులు, గర్భిణీలు, బాలింతల్లో పోషణపై అవగాహన పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ హసీనా మాట్లాడుతూ,గర్భస్థ దశ నుంచి బిడ్డ రెండేళ్ల వయస్సు వరకు అత్యంత కీలకమైన వెయ్యి రోజుల ప్రణాళిక గురించి వివరించారు. గర్భిణీలు ప్రశాంత వాతావరణంలో ఉండడంతో పాటు పోషకాహారంగా ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు, పప్పుదినుసులు, చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. అలాగే పుట్టిన శిశువులకు సమయానికి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని, ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, ఇతర ద్రవాలు లేదా ఆహారం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలు, అంగన్వాడి సిబ్బంది, మహిళా సంరక్షణ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా గ్రామ మహిళల్లో ఆరోగ్యంపై అవగాహన పెరిగినట్లు నిర్వాహకులు తెలిపారు.

# మలేరియాపై అలెర్ట్... నివారణలో ప్రతి ఒక్కరూ ముందుండాలి

**కస్తూర్బా పాఠశాలలో అవగాహన కార్యక్రమం - విద్యార్థుల్లో చైతన్యం**

**వేముల ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని వేముల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇప్పుడు మనం సాధించగలం.. ఇప్పుడు మనం తప్పక సాధించాలి అనే నినాదంతో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినులకు మలేరియా వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించడంతో పాటు వ్యాసరచన పోటీలను కూడా నిర్వహించారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ,మలేరియా అనేది ఆడ అనాఫిలిస్ దోమల ద్వారా వ్యాపించే ప్రమాదకర వ్యాధి అని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని, రాత్రివేళల్లో దోమతెరలు వినియోగించడం, పూర్తి దుస్తులు ధరించడం ద్వారా దోమకాటును నివారించవచ్చని తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మలేరియా నిర్మూలనలో విద్యార్థుల పాత్ర అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మాధవి, రేణుక, ఇందిర, యశస్విని ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారు. వేసవి సెలవుల్లో తమ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యార్థినులను సిద్దయ్య కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఉషారాణి, హెల్త్ సూపర్వైజర్లు రమేష్, విజయలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు శ్రీనివాసులు, రాజేశ్వరి, ప్రిన్సిపల్ శారదమ్మ, ఏఎన్ఎం వసుంధర, ఆశా కార్యకర్త శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# వివో ఏలకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ ప్రారంభం

**జిల్లాలో 1,086 మంది లబ్ధిదారులకు 5జి ఫోన్లు...స్వయం సహాయక సంఘాల సేవలకు సాంకేతిక బలం**

**మొబైల్ బుక్ కీపింగ్‌తో ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత**

**నంద్యాల ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి ఎస్) కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ (వివో ఏ ఎస్) కు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో విఓఏ లకు స్మార్ట్‌ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేసే దిశగా నంద్యాల జిల్లాలో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ స్మార్ట్‌ఫోన్లు కీలకంగా ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని మొత్తం 1,086 మంది వివో ఏ లకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అత్యాధునిక 5జి సదుపాయం కలిగిన స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేయడం జరుగుతోందని కలెక్టర్




తెలిపారు. ఈ కార్యక్రమం నియోజకవర్గాల వారీగా ప్రజా ప్రతినిధుల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ స్మార్ట్‌ఫోన్లు గ్రామీణ మహిళా సంఘాల అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సంఘాల ఆర్థిక లావాదేవీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం సులభతరం అవుతుందని, ముఖ్యంగా మొబైల్ బుక్ కీపింగ్ నిర్వహణకు ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అలాగే 'మన డబ్బులు -- మన లెక్కలు' వంటి ఆర్థిక నిర్వహణలో పారదర్శకత పెంపొందించేందుకు ఈ పరికరాలు ఉపయుక్తమవుతాయని చెప్పారు. ప్రభుత్వ పథకాల సమాచారాన్ని వేగవంతంగా గ్రామీణ ప్రజలకు చేరవేయడంలో కూడా ఈ స్మార్ట్‌ఫోన్లు కీలకంగా ఉపయోగపడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామీణాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో సాంకేతికత వినియోగం మరింత విస్తరించాలని, వివో ఏ ఎస్ ఈ సదుపాయాన్ని సమర్థంగా వినియోగించి సంఘాల పురోగతికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## రెండు నెలలుగా జీతం లేక పస్తులుంటున్న వైద్య సిబ్బంది

**ఆగ్యులర్ చేయండి అని కోర్టు చెప్పినా పట్టించుకోని ప్రభుత్వం..వృద్ధాప్యంలోనూ భరోసా కరువే**

**పులివెందుల ఏప్రిల్21సూర్య న్యూస్ :** ప్రాణాలు కాపాడే వైద్య సిబ్బంది నేడు పస్తులు ఉండాల్సిన దయనీయ స్థితిలో ఉన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో కొన్ని దశాబ్దాలుగా



కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులకు గత రెండు నెలలుగా జీతాలు అందడం లేదు. దీంతో వారి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి రోడ్డున పడే పరిస్థితి నెలకొంది.

**కోర్టు తీర్పు బుట్టదాఖలా..?** వైద్య కాంట్రాక్టు ఉద్యోగులను రెండు నెలల్లో రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని గౌరవ హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. అయితే ఆ తీర్పు వెలువడి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి చలనం లేదని ఉద్యోగ సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. "ఉన్నత న్యాయస్థానం తీర్పునే పట్టించుకోని ప్రభుత్వం మా మొర ఎలా వింటుంది?" అని వారు ప్రశ్నిస్తున్నారు.

**దశాబ్దాల సేవ, దక్కని గుర్తింపు:** 20-30 ఏళ్లుగా చాలీచాలని జీతాలతో సేవలందిస్తున్న తమకు కనీస బెనిఫిట్స్ లేవని కాంట్రాక్టు ఉద్యోగులు వాపోతున్నారు. పీఎఫ్, గ్రాట్యుటీ, పెన్షన్ వంటివి లేకుండానే చాలా మంది పదవీ విరమణ చేస్తున్నారు. వృద్ధాప్యంలో మందులకు కూడా డబ్బులు లేక అల్లాడుతున్నామని వారు కన్నీటి పర్యంతమవుతున్నారు. ప్రభుత్వాలు మారినా తమ తలరాతలు మారలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతాలు రావడం లేదని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని ఉద్యోగులు చెబుతున్నారు."బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి" అనే మాట తప్ప సమాధానం రావడం లేదని వారంటున్నారు. నిత్యావసరాలకు సైతం అప్పులు చేయాల్సి వస్తోందని, పిల్లల ఫీజులు కట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి చంద్రన్న పుట్టినరోజు కానుక


**అదనపు బస్సు సౌకర్యం కల్పన**

**కల్పించిన ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి**

**నియోజకవర్గ తెలుగు యువత సోషల్ మీడియా కోఆర్డినేటర్ మార్నేని రామకృష్ణ**

**బిజెపి మండల కన్వీనర్ ఏనుగు ప్రభాకర్ రెడ్డి**

**వరికుంటపాడు ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు కానుకగా బస్ సౌకర్యం కల్పించిన శాసనసభ్యులు



కాకర్ల సురేష్ కు , ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన నియోజకవర్గ తెలుగు యువత సోషల్ మీడియా కోఆర్డినేటర్ మార్నేని రామకృష్ణ, వరికుంటపాడు బిజెపి మండల కన్వీనర్ ఏనుగు ప్రభాకర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక గ్రామాల ప్రజల విజ్ఞప్తి మేరకు రవాణా సౌకర్యం కొరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కూటమి యువ శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడంతో స్పందించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు కానుకగా అదనపు బస్సు సౌకర్యం కల్పిస్తూ సుమారు 10 గ్రామాల ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బందులను తీర్చినటువంటి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు,ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి కు 10 గ్రామాల ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పెద్దలు సీనియర్ బిజెపి నాయకులు, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి నిత్యం ప్రజల సౌకర్యార్థం కోసం బస్ స్టేషన్లు ఆధునికరించడం,దాతల సహాయంతో మౌలిక సదుపాయాలు కల్పించడం, బస్ స్టేషన్ ప్రాంగణంలో నూతన వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయడం, ఆర్టీసీ సిబ్బందికి అవసరమైనటువంటి సామగ్రిని అందించటం, వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు నిత్యం ప్రయాణికుల సౌకర్యం కోసం నూతన బస్సులు ఏర్పాటు చేయటం అలాగే అనేక ఏలుగా పలు గ్రామాలకు లేనటువంటి బస్సు సౌకర్యాన్ని కల్పించడం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి జిల్లా ప్రయాణికులకు అండగా నిలుస్తున్నటువంటి ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి కు ఆప్తులు, సీనియర్ స్థానిక ఉదయగిరి బిజెపి నాయకులు,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి నాయుడు కు, సహాయ సహకారాలు అందించినందుకు ప్రత్యేకంగా అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మల్లంపాటి కొండలరావు, పచ్చవ సుబ్రహ్మణ్యం, బత్తిన అక్కమ్మ, మల్లంపాటి తిరుపతమ్మ రాయిని తిరుపతమ్మ, మార్నేని పద్మ, చల్లకొలుచు మౌనిక, చందులూరి సుభాషిని, చెరుకూరి వీరాచారి, జంగిడి తిరుపతయ్య, వెంకటేశ్వర్లు,పెయ్యల్ల మాల్యాద్రి, నరసింహం, మెడబలిమి భాస్కర్, నూతలపాటి ప్రసన్న, నందిపాటి రాజు, నందిపాటి సురేష్, తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,ప్రజలు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్ ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా టీడీపీ బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తపేటలో





జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు తినిపించుకొని చంద్రబాబు కీ జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు వడ్లమూడి కోటేశ్వరరావు మాట్లాడుతు ప్రజల మనసుల్లో నిలిచిపోయే నాయకత్వం, అపారమైన దూరదృష్టి సీఎం చంద్రబాబు ప్రత్యేకత అని ప్రశంసించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యులుగా భావించే నాయకుడు ఆయన అని అభివర్ణించారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా పెద్దన్నలా అండగా నిలిచే వ్యక్తిత్వం సీఎం చంద్రబాబు సొంతమన్నారు. సాంకేతికత, పారదర్శకతతో అభివృద్ధికి మార్గదర్శకుడిగా ఆయన నిలుస్తున్నారని మండల కార్యదర్శి శ్రీహరి అన్నారు.సీఎం చంద్రబాబు ఆయురారోగ్యాలతోపాటు దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నామని ఉపసర్పంచ్ రావి విరభద్రరావు అన్నారు. ఈ వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు,సుధాకర్,పవన్,ప్రవీణ్,సూర్యం, రాజు, వీరేంకులు, రాంబాబు, పిచ్చేశ్వరావు,లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ఇంప్రూవ్మెంట్

## పరీక్ష రాసుకునే అవకాశం - ప్రిన్సిపల్ ప్రవీణ

**హోలగుంద ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ ఫలితాలలో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం మరో సువర్ణ అవకాశాన్ని కల్పిస్తూ ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ, మరియు ఇంప్రూవ్మెంట్ పరీక్ష రాసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి మరియు రెండవ సంవత్సరం ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా ఇంప్రూవ్మెంట్ రాసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని మొదటి సంవత్సరం విద్యార్థులు ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ సబ్జెక్టులో ఫెయిల్ అయ్యే మిగతా సబ్జెక్టులో పాస్ అయినచో ఫెయిల్ అయిన సబ్జెక్టు రాసుకుంటూనే పాస్ అయిన సబ్జెక్టులలో కూడా ఇంప్రూవ్మెంట్ రాసుకోవచ్చని పేర్కొన్నారు. ఒక విద్యార్థి ఫెయిల్ అయిన సబ్జెక్టులతో పాటు పాస్ అయిన సబ్జెక్టులు కూడా ఇంప్రూవ్మెంట్ రాసుకునేటువంటి అవకాశం చాలా మంచి అవకాశం అని ఇలాంటి అవకాశాన్ని ఫెయిల్ అయిన విద్యార్థులు మరియు ఇంప్రూవ్మెంట్ రాసుకునే విద్యార్థులు కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి సబ్జెక్టులోనూ మార్చ్ మే లో ఏది ఎక్కువ మార్కులు వస్తాయో దానిని పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతుందని ఆమె సూచించారు. అలాగే ప్రైవేటుగా రాసే విద్యార్థులు ఫెయిల్ అయిన సబ్జెక్టులు మాత్రమే రాసుకోవాల్సిందిగా ప్రత్యేకంగా సూచించారు వారికి ఇంప్రూవ్మెంట్ అవకాశం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పవన్ కళ్యాణ్ తొందరగా కోలుకోవాలని

## గండి క్షేత్రంలో ప్రత్యేక పూజలు

**రవిశంకర్, రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు**

**వేంపల్లె ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అనారోగ్యం నుంచి తొందరగా కోలుకోవాలని కడప జిల్లా



చిరంజీవి యువత ఆధ్వర్యంలో గండి పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంద్రా రంజిత్ కుమార్, పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్ ల నేతృత్వంలో గండి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో అభిషేకం, ఆకు పూజలు నిర్వహించారు. అదేవిధంగా పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ గారు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని మళ్లీ ప్రజాసేవలో పాల్గొనాలని గండి వీరాంజనేయ స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, నాగ మల్లికార్జున, సతీష్, హరి, రవి, బద్రి, అశోక్, పంద్రా వంశీకృష్ణ, బాలు నాయక్, కుమార్ నాయక్, సుధీర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగుల చేతివృత్తుల శిక్షణా కేంద్రానికి

## స్వర్ణవ్యాపారి పట్టాభి ఆర్థిక సాయం

పులివెందుల ఏప్రిల్ 21సూర్య న్యూస్ : దివ్యాంగులకు ఉపాధి కల్పించి వారి భవిష్యత్తుకు పురోగతి కల్పించాలని ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత నాగభూషణం పిలుపునిచ్చారు. స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణ




స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు చిలుకూరు పట్టాభి కుమార్తె హారిక జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ, సమాజంలో దివ్యాంగులకు ప్రభుత్వం విద్య, వైద్యం, సామాజిక భద్రతా పెన్షన్లు తదితర సౌకర్యాలు ఉచితంగా కల్పిస్తున్నప్పటికీ, చదువుకున్న నిరుద్యోగ వికలాంగులకు ఉపాధి కల్పించడమే పెద్ద సవాలుగా మారిందన్నారు. కనుక స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులు, దాతలు ముందుకు వచ్చి దివ్యాంగులకు చేతివృత్తుల శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసి, వారు స్వతంత్రంగా జీవించేందుకు తమవంతు సహాయసహకారాలు అందించాలని కోరారు. తన కుమార్తె హారిక జన్మదినం సందర్భంగా ప్రముఖ స్వర్ణవ్యాపారి పట్టాభి దివ్యాంగుల చేతివృత్తుల శిక్షణా కేంద్రానికి రూ. 5,000 వితరణగా అందించారు. అనంతరం దివ్యాంగులతో కలిసి హారికకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా. ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు పట్టాభి రామయ్య, రిటైర్డ్ టీచర్ నాగభూషణం, టైలరింగ్ టీచర్ మల్లీశ్వరి, కుట్టు శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త మృతి నివాళులర్పించిన :ఎమ్మెల్యే బి వి

**బోయ మదన గోపాల్ పార్థివదేహానికి పసుపు కడువ కప్పి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే**

**గోనెగండ్ల ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త బోయ మదన గోపాల్ కుటుంబాన్ని పరామర్శించేందుకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర



రెడ్డి ,టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు బి చంద్రశేఖర్ లు,ప్రభుత్వ ఆసుపత్రిలో మరియు గోనేగండ్ల మండలం లింగందిన్నె గ్రామాన్ని సందర్శించారు. లింగందిన్నె గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బోయ మదన గోపాల్ అకాల మరణంపై ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పార్టీకి అంకితభావంతో పనిచేసినందుకు, ఆయన పార్థివదేహానికి టీడీపీ జెండాను కప్పి, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిఅంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందించి పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిరుపతయ్య నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి రమణ చౌదరి, మాజీ సర్పంచ్ సుంకన్న, సందీప్ నాయుడు, సింగిల్ విండో ప్రెసిడెంట్ బి. తిమ్మరెడ్డి,కైరవాడి రాజేష్,బి .హరికృష్ణ, పెద్దయ్య, టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలల్లో విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా

## అన్ని సదుపాయాలు కల్పించాలి : జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు/తుగ్గలి ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** పాఠశాలల్లో విద్యార్థినులకు ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం తుగ్గలి మండలంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్, బోరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ మరియు బోర్‌వెల్ వ్యవస్థలను తనిఖీ చేసి, విద్యార్థినులకు సరిపడా శుద్ధమైన తాగునీరు అందుతున్నదా అనే అంశంపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నీటి నిల్వ, సరఫరా విధానం, పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలిస్తూ సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. వసతి గృహంలో విద్యార్థినులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అన్ని మౌలిక సదుపాయాలు సమృద్ధిగా



ఉండేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం, భోజన సదుపాయాలు, నివాస గదుల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కొద్ది రోజుల క్రితం ఆశ్రమ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేస్తున్న సమయంలో ఆశ్రమంలో తాగునీటి సమస్య ఉన్న విషయాన్నికలెక్టర్ దృష్టికి తీసుకువచ్చామని, దీనిపై కలెక్టర్ స్పందించి వారి ఆదేశాల మేరకు ప్రస్తుతం వాటర్ ట్యాంక్‌తో పాటు ఆర్.ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకువచ్చామని, దీంతో విద్యార్థినులకు శుద్ధమైన తాగునీరు నిరంతరం అందుతున్నదని అధ్యాపకులు కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఇంచార్జి ఆర్డీఓ మధుసూదన్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
బుధవారం 22 ఏప్రిల్, 2026

### చెత్త నుండి సంపదను తయారు చేసే కేంద్రాలను

## వినియోగంలోకి తీసుకురావాలి

**తాళ్లపూడి ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలను వినియోగంలోకి తీసుకు వచ్చేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, దీనిలో



భాగంగా మంగళవారం తాళ్లపూడి మండలం వివిధ గ్రామాలలో ఉన్న చెత్త నుండి సంపద తయారు చేసే పలు కేంద్రాలను సందర్శించిన కొవ్వూరు డిడి ఓ స్లీవరెడ్డి ఈ సందర్భంగా తాడిపూడి లో ఉన్న కేంద్రం వద్ద ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి తడి చెత్తను సేకరించి సేకరించిన చెత్తతో మొదటగా కంపోస్టు ను తయారుచేసి ఆ కంపోస్టు ను మరలా షెడ్డు లోపల ఉన్న తొట్టెలో వేసి వానపాముల ఎరువు ని ఉచితంగా తడి చెత్త నుండి తయారు చేయడమే ఈ కేంద్రాల యొక్క ముఖ్య ఉద్యేశం అని అన్నారు. అలాగే ఈ కేంద్రాల వద్ద ప్రజలు వచ్చి కొంత సమయాన్ని గడిపేలా షెడ్ లు ఉన్న పరిసర ప్రాంతాన్ని ఉద్యానవనం లా గ్రీనరీ తో తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ఇప్పటి వరకు కొవ్వూరు నియోజకవర్గంలో డీడీ వో గా సేవలందించిన ఆయన పదోన్నత పై పల్నాడు జిల్లాకి బదిలీ అయ్యారు. ఇప్పటివరకు విధులలో సహకరించిన నియోజకవర్గ ప్రజలకు అధికారులకు నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

**చౌడేపల్లి ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ పద్ధతులను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా రైతులు స్థిరమైన,లాభదాయకమైన



వ్యవసాయాన్ని సాధించవచ్చని వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ తెలిపారు బుధవారం కాగతి రైతు సేవా కేంద్రంలో ఎఫ్ఎంటీ, ఐసిఆర్పీలు,టీ -ఐ సి ఆర్ పి లకు మరియు చౌడేపల్లి మండలంలోని రైతు సేవా కేంద్ర సిబ్బందికి సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన ముఖ్యమైన పద్ధతులైన ఫ్రీ మ్యాన్సన్ డ్రై సోయింగ్ (పిఎండిఎస్), 365 రోజుల గ్రీన్ కవర్, డ్రౌట్ ప్రూఫింగ్ మోడల్ ( డి ఆర్ పి ఎం) హాఫ్ మూన్ మోడల్ పై సవివరంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పిఎండిఎస్ పద్ధతి ద్వారా పంటలు ముందుగానే స్థిరపడటంతో దిగుబడులు మెరుగుపడతాయని,365 రోజుల గ్రీన్ కవర్ ద్వారా భూసారం పెరిగి నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు మరియు డ్రౌట్ ప్రూఫింగ్ మోడల్ వర్షాభావ పరిస్థితుల్లో నేలలో తేమను ఎక్కువ కాలం నిలువ ఉంచి పంటలను ఎండ నుండి రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. తక్కువ నీటితో కూడా పంటల సాగు సాధ్యమవుతుందని, భూసారం కాపాడడంతో పాటు పంటలు దిగుబడిని స్థిరంగా ఉంచడంలో ఈ పద్ధతి ఉపయోగకరమై చెప్పారు. అలాగే హాఫ్ మూన్ మోడల్ ద్వారా వర్షపు నీటిని సమర్థవంతంగా సేకరించి నేలలోకి చొరబాటును పెంచడం ద్వారా మొక్కల వేర్లకు తగిన తేమ అందించి తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాల్లో పంటల పెరుగుదలను మెరుగుపరచవచ్చని వివరించారు.

### మహిళా రిజర్వేషన్ విషయంలో అమిత్ షా చేసిన

## వ్యాఖ్యలు అత్యంత విచారకరం

**కర్నూలు ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** మహిళల రిజర్వేషన్ విషయంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అత్యంత విచారకరం మరియు ప్రజాస్వామ్య




విలువలకు విరుద్ధమని జిల్లా కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ అభిప్రాయపడ్డారు. రాష్ట్ర మైనార్టీ సెల్ చైర్మన్ షాలి దాదా గాంధీ ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు బి క్రాంతి నాయుడు సూచన మేరకు మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ మహిళల సాధికారత కోసం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లులో మైనారిటీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ ఉండదని చెప్పడం సామాజిక న్యాయానికి తీవ్ర భంగం కలిగించే చర్యగా మేము భావిస్తున్నాము. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన నేపథ్యంలో మైనారిటీ మహిళలను ఈ విధంగా పక్కన పెట్టడం వివక్షతను మరింత బలపరచే ప్రమాదకర నిర్ణయం. ఇప్పటికే సామాజిక, ఆర్థికంగా వెనుకబడిన మైనారిటీ మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం వారి అభివృద్ధిని అడ్డుకుంటుంది. కాబట్టి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ తరఫున మేము ఈ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ, మహిళల రిజర్వేషన్ చట్టంలో అన్ని వర్గాల మహిళలకు ప్రత్యేకంగా మైనారిటీ మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము సామాజిక న్యాయం, సమానత్వ సూత్రాలను కాపాడాలని మరియు వివక్షాత్మక విధానాలను వెంటనే ఉపసంహరించు కోవాలని ఖాజా హుస్సేన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ మాజీ అధ్యక్షుడు ఎండ్లూరి లాజరస్, సిటీ మైనార్టీ సెల్ చైర్మన్ అబ్దుల్ హై, డిసిసి మాజీ కార్యదర్శి వెల్దుర్తి శేషయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాద ఘటనను పర్యవేక్షించిన

## ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని ఐ. పంగిడిలోని రిలయన్స్ బయోగ్యాస్ ఉత్పత్తి కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై కొవ్వూరు ఎమ్మెల్యే



ముప్పిడి వెంకటేశ్వరరావు మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని యాజమాన్యానికి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## సేవ చేయడంలోనే సంతృప్తి - డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** సమాజంలో ఆపదలో ఉన్న వారికి అండగా కావడమే నిజమైన మానవత్వమని, తోటివారికి సేవ చేయడంలో లభించే ఆత్మీయ సంతృప్తి వెలకట్టలేనిదని ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు చాటిచెప్పారు. ఎండలు మండిపోతున్న ప్రస్తుత వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, చిన్నారుల ఆరోగ్యం పట్ల ఆయన చూపుతున్న శ్రద్ధాసక్తులు సర్వత్రా ప్రశంసలందు కుంటున్నాయి. మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఆయన విద్యార్థులకు వేసవి ఉపశమన కిట్లను పంపిణీ చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా చిన్నారులు వడదెబ్బకు గురికాకుండా ఉండాలనే సమున్నత లక్ష్యంతో డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలతో కూడిన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, శీతల పానీయాలు, బిస్కెట్లను అందజేశారు. భరద్వాజ కాలనీలోఅంగన్‌వాడీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 56 మందికి... అల్లిమడుగులో ప్రభుత్వ గిరిజన పాఠశాల విద్యార్థులు 60 మందికి... సన్నిధి వీధిలో మోడల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు 56 మందికి..ప్రాజెక్ట్ వీధిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 62 మందికి... మొత్తం 230 మందికి పైగా విద్యార్థులకు ఆయన స్వయంగా వీటిని పంపిణీ చేసి, విద్యార్థుల పట్ల తనకున్న మమకారాన్ని చాటుకున్నారు.

**మూడేళ్లుగా విద్యార్థులకు వేసవితాపము నుండి ఉపశమనం**





**కోసం నిరంతర సేవాయజ్ఞం..!...** యల్లంపాటి కోటేశ్వరబాబు ఏదో ఒక్క రోజుతో సరిపెట్టకుండా, గత మూడేళ్లుగా నిరంతరాయంగా ఈ సేవలను కొనసాగిస్తుండటం విశేషం. కేవలం ఆహార పదార్థాల పంపిణీకే పరిమితం కాకుండా, భరద్వాజ కాలనీలోని పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు, పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన ఇచ్చిన హామీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో కొత్త ఆశలను నింపింది.

**ఆదర్శప్రాయం.. ఈ సేవా పథం..!...** ఒకవైపు తన వృత్తిపరమైన బాధ్యతలు నిర్వహిస్తూనే, మరోవైపు సామాజిక బాధ్యతను మరువకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం, ఆరోగ్యం కోసం పాటుపడుతున్న డాక్టర్ కోటేశ్వరబాబు సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, షేక్ మస్తాన్ తో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొని ఆయన నిరంతర సేవలను కొనియాడారు. సేవ అనేది కేవలం పని కాదు.. అది ఒక సంస్కారం అని యల్లంపాటి కోటేశ్వరబాబు మరోసారి నిరూపించారు.

## ప్రకృతి వ్యవసాయం పై శిక్షణా కార్యక్రమం

### మండల రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు సూచనలు

**దేవనకొండ ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని రైతుసేవ కేంద్రం నందు మంగళవారంనాడు మండల వ్యవసాయ అధికారి బి. ఉషారాణి అధ్యక్షతన ఏర్పాటైన ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణలో మండలంలోని



అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవి కాలంలో లోతు దుక్కుల ప్రాముఖ్యతను వివరించిన అధికారులు, నేలను లోతుగా దున్నడం వలన నేలలో ఉండే చీడపీడల ప్యూప దశలు సూర్యరశ్మికి భహిర్గతమై నశిస్తాయనిఅలాగే నేల ద్వారా సంక్రమించే కొన్ని తెగుళ్లను కూడా నివారించవచ్చని తెలిపారు. వాలుకు అడ్డంగా దున్నడం వలన అధిక వర్షాల సమయంలో నేల కోతకు గురికాకుండా ఉండటంతో పాటు వర్షపు నీరు నేలలోకి ఇంకి నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని వివరించారు. ఈ సంవత్సరం పసిఫిక్ మహాసముద్రంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఎల్నినో ప్రభావం రాష్ట్రం, జిల్లా పై ఉండే అవకాశముందని వాతావరణ శాస్త్రవేత్తలు సూచించిన నేపథ్యంలో, వర్షాలు తక్కువగా లేదా ఆలస్యంగా వచ్చే అవకాశం ఉందని, రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. ఎర్ర నేలల్లో బెట్ట పరిస్థితులను తట్టుకునే ఆముదం, సజ్జ, కొర్ర, కంది వంటి పంటలను, నల్ల రేగడి నేలల్లో అధిక నీరు అవసరమయ్యే ఉల్లి పంటకు బదులుగా తక్కువ నీరు, పెట్టుబడి అవసరమయ్యే కుసుమ, కంది పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (ప్రావీణ్యా) విధానం ద్వారా భూమిలో తేమ నిల్వ ఉండి, సహజసిద్ధంగా నత్రజని, కార్బన్ పదార్థాలు పెరిగి నేల సారవంతంగా మారుతుందని తెలిపారు. ఈ పద్ధతి ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కోవడంలో రైతులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. పంటలకు చీడపీడలు వచ్చినపుడు రసాయన పురుగుమందుల బదులుగా ఆవు పేడ, మూత్రం, ప్రకృతిలో లభించే ఆకులతో కషాయాలు తయారు చేసి పిచికారీ చేసే విధానంపై కూడా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రంగన్న, అబ్దుల్ సలాం, మల్లికార్జున, ఆర్ఎస్కే సిబ్బంది, డీఎంఎంటీ బి. రంగస్వామి, ఎంటీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీకి జెట్రో ప్రతినిధుల పర్యటన

**సత్యవేడు ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ చెన్నై విభాగానికి చెందిన డైరెక్టర్ జనరల్ కియోటాకా దోహో ఆధ్వర్యంలోని ఉన్నత స్థాయి ప్రతినిధుల



బృందం మంగళవారం శ్రీసిటీని సందర్శించింది. శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శివశంకర్ వారికి స్వాగతం పలికి, శ్రీసిటీ అభివృద్ధి, పెట్టుబడి దారులకు అనుకూల వాతావరణం, ప్రపంచ స్థాయి మౌళిక వసతుల గురించి వివరించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ జెట్రో ప్రతినిధుల పర్యటన గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. శ్రీసిటీ దేశంలో రెండవ అతిపెద్ద జపాన్ టౌన్‌షిప్‌గా అభివృద్ధి చెందుతున్నదని జెట్రో ప్రతినిధులు ప్రశంసించారు.ఈ సందర్భంగా ప్రతినిధుల బృందం శ్రీసిటీ పరిసరాలతో పాటు జపాన్‌కు చెందిన ఐసాన్ పరిశ్రమను కూడా సందర్శించి మౌళిక సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

### ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో

## డాక్టర్ రేగాన షణ్ముఖ రావుకు అవార్డు

**పార్వతీపురం మన్యం ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** ఆంధ్ర విశ్వకళాపరిషత్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆంధ్ర విశ్వ విద్యాలయం కన్వెన్షన్ హాలు లో జరిగిన శతాబ్ది



ఉత్సవాల్లో కార్యక్రమం లో పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు పట్టణశీ, చిన్న వీధి కి చెందిన అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో సమాచార పౌర సంబంధాల శాఖలో పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రేగాన షణ్ముఖ రావు కు జర్నలిజం విభాగంలో పూర్వ పరిశోదక విద్యార్థిగా సమాచార పౌర సంబంధాల శాఖ మరియు షెడ్యూల్ కులాల స్థితి గతుల పై అధ్యయనాలు మరియు పరిశోధనల్లో ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జలాది రవి, ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయశీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ డి వి ఆర్ మూర్తి,ఆంధ్ర విశ్వవిద్యాలయశీ జర్నలిజం విభాగం విభాగధిపతి ప్రొఫెసర్ వినయ్ కుమార్ ల చేతుల మీదుగా పి ఆర్ ఓ డాక్టర్ రేగాన షణ్ముఖ రావు కి శాలువా కప్పి,శతాబ్ది ఉత్సవాల జ్ఞాపికను అందజేశారు.ఎయు శతాబ్ది ఉత్సవాల్లో తగిన గుర్తింపు లభించినందుకు సాలూరు మండలంలో పలువురు ఆయనను అభినందించారు.డాక్టర్ రేగాన షణ్ముఖ రావుఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆంధ్ర కేసరి వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి మరియు జర్నలిజం విభగాం ప్రొఫెసర్ వినయ్ కుమార్ ల మార్గదర్శకత్వంలో జర్నలిజంలో పీ.హెచ్.డీ చేశారు.డిఫ్యూషన్ అఫ్ ఇన్నోవేషన్ ఎమంగ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ పాపులేషన్ అనే అంశంపై ఆయన చేసిన పరిశోధన వినూత్నంగా గుర్తింపు పొందింది.శతాబ్ది ఉత్సవాల సందర్భంగా విశ్వవిద్యాలయం వివిధ రంగాలలో విశిష్ట కీర్తి సాధించిన పూర్వ విద్యార్థులను సత్కరిస్తోంది.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలు

**తాళ్లపూడి ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** మండలంలోని ప్రక్కిలంక పంచాయతీ ప్రాంగణంలో ప్రహరీ గోడ ప్రక్కన ప్రమాదకరంగా మారిన త్రీఫేస్ 4'50 వోల్టేజ్ వైర్లు నేల మీదే ఉండడం పట్ల ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. గ్రామంలో గల ప్రతి వ్యక్తి ఏదో ఒక పని నిమిత్తం వస్తూ వెళుతూ ఉంటారు అంతేకాకుండా పక్కనే కాళీ గ్రౌండ్ ఉండడం వలన చదువుకునే విద్యార్థులు పిల్లలు ఆడుకోవడానికి వస్తూ ఉంటారు. ప్రక్కనే అంగన్వాడీ కేంద్రం కూడా వున్నది వారిలో ఎవరికైనా చిన్న పిల్లలకు ఈ కరెంటు తీగల వలన ప్రమాదం ఏర్పడితే బాధ్యులు ఎవరని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒక పేదవాడు ఇంటికి కరెంటు కావాలి అంటే 1000 రూల్స్ పెడుతున్న ఈ విద్యుత్ శాఖ అధికారులు సచివాలయాలు లేదా నాయకులకు ఈ రూల్స్ వర్తించవా? అని కూడా ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ వైర్లు నేలపై ఉండడం వలన ప్రాణాలకు ముప్పు తప్పదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





## ఎర్ర స్మగ్లర్ గిఫ్ట్ కారు తో...మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి షికారు..!

**ఉప్పు పప్పులతో తుడా నిధుల**

**స్వాహా..లిక్కర్ దందాలుతో జైలు.. బ్లడ్ బ్యాంకులకు సైతం రక్తాన్ని అమ్ముకున్న నేర చరిత్ర మీది**

**నీ సలహాదారుడు...నకిలీ బంగారంలోరూ.3 కోట్లు స్వాహా -టిడిపి నాయకుడు ఆర్ వి రమణారెడ్డి**

**సంచలనాత్మాకమైన ప్రెస్ మీట్ లో చెవిరెడ్డి బాగోతాలు బట్టబయలు**

**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఉపయోగించుకొనే కారు, 2019-20లో ఎర్రావారిపాలెం మండలానికి చెందిన ఓ ప్రముఖ ఎర్రచందనం స్మగ్లర్, ఇచ్చిన బహుమతే అని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి ఆర్.వి రమణారెడ్డి గంటాపదంగా స్పష్టం చేశారు.ఇందుకు సంబందించిన పూర్తి ఆధారాలు తన దగ్గరున్నాయన్నారు. రంగన్న గారిగడ్డ పంచాయతీకి చెందిన ఆర్ వి రమణారెడ్డి ఇటీవల చేస్తున్న గ్రానైట్ వ్యవహారంలో 100 కోట్లకు పైగా అక్రమాలు జరిగాయని, ఇవన్నీ ఎమ్మెల్యే పులివర్తి నాని సహకారంతోనే జరుగుతున్నాయని వైయస్సార్సీపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆదివారం ,ప్రెస్ మీట్ లో ఆరోపించారు. దీనికి స్పందించిన ఆర్.వి రమణారెడ్డి మంగళవారం చిన్నగొట్టిగల్లులో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ వి రమణారెడ్డి మాట్లాడుతూ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి చేసిన ఆరోపణలు అన్ని నిరాధారమైనవేనని పేర్కొంటూ మాజీ



ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి లు చేసిన లిక్కర్ దందాలుతో.. గడిపిన జైలు జీవితం,...తుడా నిధులతో ఉప్పు పప్పులు వంటి ప్రోవిషన్స్ కు...రూ.40 లక్షలకు పైగా ఖర్చు చేసినట్లు స్వాహ చేసిన విషయం,.. అభివృద్ధి పనుల కోసం సర్పంచులకు ప్రభుత్వం కేటాయించిన సొమ్మును కాజేసిన వైనం.. రక్తదాన శిబిరాలతో వచ్చిన రక్తాన్ని ప్రైవేట్ ల్యాబ్ లకు అమ్ముకున్న వైనం,...భూదందాలు,... సెటిల్మెంట్ లు..,ఇసుక మాఫియాలు..అన్యాయాలు.. అక్రమాలతోనే కొనసాగిన చెవిరెడ్డి కుటుంబం నేర చరిత్రను బహిర్గతంగా తేటతెల్లం చేశారు.అంతేకాకుండా చిన్నగొట్టిగల్లు సింగల్ విండో నకిలీ బంగారం వ్యవహారంలో రూ.3 కోట్ల స్వాహా చేసిన సిడిసిఎం ఎస్ మాజీ చైర్మన్ సహదేవ రెడ్డి చెప్పే మాటలు విని, నాతో పాటు ఎమ్మెల్యే పులివర్తి నాని పైన ఆరోపణలు చేయడం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అపరిపక్వానికి నిదర్శనం అన్నారు. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనని సవాల్ విసిరారు . నేరచరిత్ర కలిగిన మీరు నైతికంగా మాట్లాడే అర్హత లేదని మీపై చట్ట రిత్యా పరువు నష్టం దావాకు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు మునస్వామి నాయుడు,ప్రధాన కార్యదర్శి మదన్ మోహన్,ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి జేడీ బాలాజీ,కుమారస్వామి రెడ్డి మల్లికార్జున రెడ్డి , అంజి రెడ్డి,పి వి రమణ, ఏ.వి రమణ,ఏ యం సి డైరెక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

**బాలికలు పబ్లిక్ పరీక్షలలో జిల్లాస్థాయిలో మంచి ఫలితాలు సాధించాలి**

**వై ఎస్ వి ఆర్ ఎం కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు**

**పులివెందుల ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** బాలికలు ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలను సద్వినియోగపరచుకుని రానున్న పబ్లిక్ పరీక్షలలో జిల్లాస్థాయిలో మంచి ఫలితాలు



సాధించాలని పులివెందులలోని వై ఎస్ వి ఆర్ ఎం కళాశాల కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం సర్వేపల్లి రాధాకృష్ణ మిత్ర పథకం క్రింద ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలను వారు పంపిణీ చేస్తూ ప్రభుత్వం అందించే పథకాలను బాలికలు సద్వినియోగపరచుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని కోరుకుంటూ పాఠ్యపుస్తకాలను కళాశాలకు తీసుకువచ్చేందుకు శ్రమించిన లైబ్రేరియన్ రామసుబ్బయ్య కు ఉపాధ్యాయ సిబ్బంది మరియు ఉపాధ్యాయ తర సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ ఏం రామసుబ్బయ్య, అనిత, నాగేంద్రమ్మ, త్రివేణి, సుధాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, బాల దస్తగిరి, రామయ్య, సత్యవతి, సమతా లక్ష్మీ, రమాదేవి, సునీత, పవన్ కుమార్, పుష్పరాజ్ మరియు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

### బూదిలి ఎస్సీ కాలనీ బాధితులకు

# న్యాయం చేయాలి

**గోరంట్ల ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ ని మంగళవారం గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్



బూదిలి లక్ష్మీపతి మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతపురం కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం బూదిలి గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కోడూరు ముదిగుబ్బ నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనుల వల్ల బూదిలి ఎస్సీ కాలనీలో అనేక కుటుంబాలు తమ ఇళ్లను కోల్పోయాయని ప్రస్తుతం వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఇల్లు కోల్పోయిన బాధితులకు తక్షణమే ఇంటి స్థలాలు మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సరైన పరిహారం పునరావాసం కల్పించి, వారి జీవన పరిస్థితులు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ప్రజాస్వామ్య సంఘం అధ్యక్షుడు కేన్ బాబు, మునీంద్ర, రమణ, హరిజన ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఎలినో ప్రభావం వలన రైతులు

# ముందస్తు జాగ్రత్త

**2 రోజుల మండల్ లెవెల్ శిక్షణ కార్యక్రమం ఆర్ యస్ కే అసిస్టెంట్స్ మరియు ఏపియన్యఫ్ సిబ్బంది**

**మంత్రాలయం ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** మండలంలోని చెట్నీహల్లి గ్రామంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం లో భాగంగా, ఈ సంవత్సరము ఎలినో ప్రభావం వలన రైతులు ముందస్తు






జాగ్రత్త గా పొలాల్లో హాల్ఫ్ మూన్ మోడల్, మరియు ప్రీ మాన్ సూన్ డ్రై షోయింగ్ (పి ఎం డి ఎస్) ప్రధాన పంటకు ముందు 25 నుంచి 30 రకాల పంట విత్తనాలు (నవధాన్యాలు) పప్పు జాతి, నూనె జాతి, సుగంధ ద్రవ్యాల జాతి, పచ్చి రొట్ట,గడ్డ జాతి, తీగజాతి, ఏకాదల, ద్విదాల విత్తనాలు, అలాగే ఇందులో దీర్ఘ కలికా మరియు స్వాల్ప కలికా రకాల ను కలిపి వెదజల్లడం మరియు లైన్ సోయింగ్ వేసి పంటలను పండించడం వలన కలుగు ప్రయోజనాల గురించి మండల వ్యవసాయ ఆధికారి గణేష్ వి ఏ ఏ, వి ఎచ్ ఏ లకు, శిక్షణ ఇవ్వడం జరిగింది. ఆర్టికల్చర్ అధికారిని అపర్ణ పండ్ల తోటలలో 365 రోజులు ఎలాగా అధిక పంటలు వేసి పంట దిగుబడులు పెంచుకునే లాగా రైతులు నష్టపోకుండా ఉండేలాగా శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే జిల్లా రిసార్సు సెంటర్ అధికారిని నాగసరోజ మట్టి శాంపిల్ తీసుకునే పద్ధతి గురించి మరియు శాంపిల్ చేపించుకోవడం వళ్ళ రైతుకు కలిగే ఉపయోగం గురించి వివరించారు, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ లత పత్తి పంట మరియు మిర్చి పంట లో ఏవిదంగా 365 రోజులు రైతు అధిక పంటలు వేసుకొని లాభం పొందావచ్చునో అలాగే మోడల్స్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే వచ్చిన సిబ్బందికి విత్తన గుళికలు (సీడ్ పెలటైజషన్ ) ఏవిదంగా తయారు చేసుకోవాలి అని డెమో చేసి చూపించడం అలా చేసుకోవడం వలన విత్తనాలు పాడవ్వకుండా 6నెలలు నిల్వ ఉంటాయి తక్కువ వర్షపాతం ఉన్న మొలక శాతం ఎక్కువగా వస్తుంది అని శిక్షణ ఇవ్వడం జరిగింది. మనం వచ్చే ఎలినో ప్రభావం వాళ్ళ ముందస్తుగా రైతు పొలాలలో ఏవిదంగా 365 రోజులు పంటలను వేసుకోవచ్చు, అలాగే మోడల్స్ వేసుకొని ఏవిదంగా అధిక రాబడి తీసుకోవచ్చు అని మొదటి రోజు శిక్షణ కార్యక్రమం లో వివరించడం జరిగింది, కార్యక్రమం లో ఏఈఓ తిరుమల రెడ్డి, వ్యవసాయ సిబ్బంది, డివిజనల్ ఎంటి లత , యూనిట్ ఇంచార్జి పద్మశ్రీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌లో సమస్యలపై తక్షణ స్పందన

**నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి**

**వేంపల్లె ఏప్రిల్ 21సూర్య న్యూస్:** నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ముందుకొచ్చారు.



పులివెందుల టిడిపి కార్యాలయంలో మంగళవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేంపల్లెకు చెందిన మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ జగన్నాథ్ రెడ్డి, యువ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వారి నుంచి సమస్యలను స్వయంగా తెలుసుకున్న బీటెక్ రవి, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు యాసిన్, తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, అల్తాఫ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ రాముడిపై ప్రకాష్ రాజ్ అనుచిత వ్యాఖ్యలపై ఖండన

**మహబూబాబాద్ ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** నటుడు ప్రకాష్ రాజ్ రామాయణాన్ని వక్రీకరిస్తూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. శ్రీ రాముడు ఉత్తర భారతీయుడని, రావణుడు దక్షిణ గిరిజన తెగకు చెందినవాడని, పండ్ల దొంగతనం వల్లే యుద్ధం జరిగిందన్నట్లు ఆయన చేసిన వ్యాఖ్యలపై బయ్యారం కోదండరామలయ కమిటీ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు స్పందిస్తూ రాముడిపై విషం చిమ్మేవారు కాలగర్భంలో కలిసిపోతారని, అజ్ఞానంతో మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. ఈ క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆయనపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కోట్ల మంది ఆరాధ్య దైవమైన రాముడిని కించపరచడంపై భక్తులను ఆగ్రహానికి గురి చేసిందన్నారు. ఈ



సందర్భంగా పెద్దినేని వెంకటేశ్వరావు మాట్లాడుతూ శ్రీరాముడు కేవలం హిందువుల దైవం మాత్రమే కాదు,ఆయన ధర్మానికి ప్రతిరూపం. రాముడిని తక్కువ చేయాలని చూడటం ధైర్యం కాదు అది అహంకారం,పతనం నుండి పుట్టిన అజ్ఞానం. రామ నామాన్ని ఎగతాళి చేసేవారు తమను తాము గాయపరుచుకుంటారు తప్ప,ధర్మాన్ని ఏమీ చేయలేరు. చరిత్రలో అధర్మం వైపు నిలిచిన వారు ఎలా కాలగర్భంలో కలిసిపోయారో రాముడిపై విషం చిమ్మే వారి గమ్యం కూడా అలాగే ఉంటుంది అంటూ పెద్దినేని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దూదిపాళ్ళ రాజేష్, పాండవుల లింగయ్య, తగిర వెంకటరెడ్డి,బయ్యా మహేష్,మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి

# మండా రేణుకకు సన్మానం

**మహబూబాబాద్ ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ కాకతీయనగర్ కాలనీకి చెందిన మంద రేణుక గౌడ్ ను బీసి సంక్షేమ సంఘం జిల్లా



కార్యదర్శిగా నియామకం అయినట్లు వారు తెలిపారు. విషయం తెలుసుకున్న బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్,ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా, బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,వార్డు సభ్యులు శాలువాతో రేణుకను ఘనంగా సన్మానించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బిసి సంక్షేమ సంఘ బలోపేతం కోసం కృషి చెయ్యాలని,మునుముందు మరిన్ని పదవులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయిని శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యురాలు బానోత్ సునీత,బానోత్ అజయ్,ప్రమోద్ రెడ్డి,ఆకునూరు సూర్యనారాయణ, నందిపాటి బవాణి,కాసం రామాదేవి, కాసం ఉప్పల్ రెడ్డి,తుపాకుల సతీష్,కంచర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల సమావేశాల్లో మళ్లీ మహిళా బిల్లు

**డి లిమిటేషన్ తో మహిళా బిల్లుకు ముడి పెట్టవద్దు**

**2023 మహిళా బిల్లు చట్టానికి జై..2026 లోక్ సభ లో మహిళా బిల్లు పై ఎన్ డి ఏ ఫెయిల్ ప్రతిపక్షాల్లో ఐక్యత అమోఘం. ఇండియా కూటమి పాస్: జిల్లా మహిళా కాంగ్రెస్**

**కర్నూలు ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** ప్రతిపక్షాల ఐక్యతను చూసి ఎన్డీఏ పక్షాలు అవాక్కయ్యాయని కర్నూలు జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మీసాల సుమలత



తెలిపారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రతిపక్షాలు ఐక్యతతో ముందుకెళ్లాలి- జూలైలో జరిగే వర్షాకాల సమావేశాలలో ప్రజలకు నష్టం వాటిల్లే బిల్లులను అడ్డుకోవాలని కార్యక్రమం చేపట్టారు. మహిళా రిజర్వేషన్ ను డి లిమిటేషన్ కు 2011 లెక్కలను ముడి పెట్టడాన్ని తప్పు పట్టిన ప్రతిపక్షాలను స్వాగతించాలని కోరారు. 2010లో రాజ్యసభలో మహిళా రిజర్వేషన్ బిల్లు యూపీఏ ప్రభుత్వ హాయంలోనే పాస్ అయిన విషయాన్ని గుర్తు చేశారు. 2023 కు సంబంధించిన మహిళా రిజర్వేషన్ చట్టాన్ని తీసుకువస్తే మద్దతిస్తాయని, మహిళా బిల్లుకు డి లిమిటేషన్ తో ముడి పెట్టవద్దని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న లోక్ సభ లో మహిళా బిల్లుపై ఎన్ డి ఏ ఫెయిల్ అయిందని, ప్రతిపక్షాల ఐక్యత పాసయ్యారని మీసాల సుమలత తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ప్రతిపక్షాలు వ్యతిరేకం కాదని, మహిళల హక్కులను హరించే ప్రయత్నాలను ప్రతిపక్షాలు అడ్డుకున్నయన్నారు. ఈ కార్యక్రమంలో అక్తర్ బి తహేరబి ముంతాజ్ జాఫర్ బి కర్రెమ్మ నారాయణ రాముడు మొదలగువారు పాల్గొన్నారు.

### వివాహ వేడుకలకు హాజరైన రాష్ట్ర వైసీపీ వాలంటీర్స్ వింగ్ సంయుక్త కార్యదర్శి

# కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు

**దేవనకొండ ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామంలో జరిగిన బడేసాబ్ కుమారుడి వివాహ వేడుకలకు రాష్ట్ర వైసీపీ వాలంటీర్స్ వింగ్ సంయుక్త



కార్యదర్శి కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకల్లో దేవనకొండ మండల ఎగ్జిక్యూటివ్ సభ్యుడు మహమ్మద్ భాషా, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, దివాకర్ నాయుడు అభిమానులు పాల్గొన్నారు.

### దళిత మహిళాలపై దాడులు ..

# న్యాయం చేయని అధికారులు..!

**భాధిత మహిళలు గగ్గోలు**

**కావలి/బోగోలుఏప్రిల్ 21సూర్య న్యూస్ :** మండలం పాత బిట్రగుంట అరుందతి పాళెంలో ఓ స్థల వివాదంలో ఇంట్లో మగవాళ్లు లేని సమయంలో దళిత మహిళలపై దాడులు చేసి






భయబ్రాంతులకు గురిచేసిసారని కేసు పెట్టినా పోలీసులు న్యాయం చేయలేదని బాధిత మహిళ బొడ్డు కొండమ్మ రాంబాబు తమ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మా గ్రామంలో సుమారు 70 సంవత్సరాలకు పైగా అరుందతిలకు ప్రభుత్వం నివేశన స్థలాలకు కొరకు మూడున్నర సెంట్ల భూమి ఇచ్చిందన్నారు అయితే అది మా పూర్వీకులు దగ్గర నుంచి మా ఆధీనంలోనే ఉందన్నారు. అయితే మా పక్క స్థలాన్ని దావులూరి బోడయ్య,వెంకయ్య అనే వారు వాకా బాలకోటారెడ్డి,చిన కోటారెడ్డి వాళ్లకు అమ్మగా వారు పక్కనున్న మా స్థలాన్ని సైతం ఆక్రమించుకొన్నారని తెలిపారు. అయితే ఆ విషయాన్ని గత 15 సంవత్సరాలుగా రెవెన్యూ అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదని వాపోయారు. అయితే ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి కూడా గ్రీవెన్స్ లో తీసుకెళ్లినట్లు తెలిపారు. అలానే ఈ విషయాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లినా న్యాయం చేయలేదని వాపోయారు. అయితే గత రెండు రోజుల క్రితం మా ఇంట్లో మగవాళ్లు ఎవరూ లేని సమయంలో జెసిబి తీసుకొచ్చి సదును చేస్తుండగా అడ్డు బోయిన మా పైన మహిళలు అని కూడా చూడకుండా వాకా మహేశ్వర రెడ్డి,బాలకోటారెడ్డి, కోటా రెడ్డి, శంకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు మిమ్మల్ని కులం పేరుతో దూషిస్తూ దాడి చేసారని ప్రత్యక్షంగా వారు దాడి చేసిన వీడియోలు కూడా ఉన్నాయన్నారు. దాడి జరిగిన విషయాన్ని బిట్రగుంట పోలీస్ స్టేషన్ కు వెళ్లి కేసు పెట్టినా పట్టించుకోలేదని తెలిపారు. సోమవారం ఎస్పీ ఆఫీస్ లో గ్రీవెన్స్ కు వెళితే అక్కడ కొందరు పోలీసులు మిమ్మల్ని ఎస్పీ మేడమ్ ను కలవనీయకుండా అడ్డుకున్నట్లు తెలిపారు. అయితే మా పై దాడి చేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ను ప్రజాదర్బార్ లో కలిసి తామ గోడు వెళ్లబోసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు ఉమ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదాల నివారణకై బ్లాక్ స్పాట్లను

# గుర్తించేందుకు బస్సు యాత్ర

**కదిలిన జిల్లా యంత్రాంగం**

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టర్ డా యస్. వెంకటేశ్వర్,జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆధ్వర్యంలో గాదంకి టోల్ ప్లాజా నుంచి శ్రీసిటీ వరకు శ్రీకాళహస్తి మీదుగా జిల్లా యంత్రాంగం ప్రమాదాలు తరచూ జరిగే హాట్ స్పాట్ల పరిశీలించి, అక్కడ తగు నివారణ చర్యలు చేపట్టే కార్యక్రమం మంగళవారం ఉదయం జరిగింది. ఇందులో భాగంగా శ్రీకాళహస్తిలోని వి .యం పల్లి బైపాస్ నందు ఒక హాట్ స్పాట్ ను గుర్తించి, ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు, తీసుకోవాల్సిన చర్యలను, కార్యచరణ రూపొందించాల్సిందిగా అధికారుల కు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అధికారులు,






ఆర్ అండ్ బి అధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, రెవెన్యూ అధికారులు, ట్రాఫిక్ అధికారులు, పోలీసు యంత్రాంగం, సంబంధిత అధికారులు అందరూ కలిసి రెండు బస్సుల్లో ప్రయాణించి హాట్ స్పాట్ లను గుర్తించిప్రమాదాలు జరగకుండా తగు ప్రణాళికలు రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డి.ఎస్.పి నరసింహమూర్తి, శ్రీకాళహస్తి సిఐలు, ఎస్సైలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల మధ్య వివాదాలు నిర్మూలించడమే రీ సర్వే ఉద్దేశం

**జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి గోపు**

**పెడన ఏప్రిల్ 21సూర్య న్యూస్:** జిల్లాలోని వివిధ ప్రాంతాలలో రైతన్నల మధ్య విభేదాలు తలెత్తి సరిహద్దుల విషయంలో వివాదాలు నిర్మూలించడానికి రీ సర్వే పథకం ఉద్దేశమని జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు గోపు సత్యనారాయణ వివరించారు. మచిలీపట్నం మండలం కానూరు లో రిసర్వే, గ్రామ సభ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ 100 సవంత్సరాల తరువాత రిసర్వే ప్రాజెక్ట్ తీసుకురావడం అనేది శుభపరిణమము, కూటమి ప్రభుత్వం చేపట్టిన రిసర్వే అనేది రైతులుకు చాలా మేలు చేస్తుందన్నారు. ప్రతి పట్టాదారు రైతుకి ల్యాండ్ పార్సెల్ నెంబర్ అనేది వస్తుంది దీని వల్లన వివాదాలు తగ్గుతాయని వివరించారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఆర్థికంగానే కాకుండా ఇలాంటి పథకాలు




అమలుపరిచి వ్యక్తిగత విషయాలను కూడా పరిష్కరించే దిశగా ఆలోచన చేస్తుందన్నారు. ఇలాంటి విషయాలు రైతన్నలు తెలుసుకుని అధికారులకు సహకరించి తోడ్పాటు చేయాలన్నారు. రైతన్నలకు ఎలాంటి అనుమానాలు సందేహాలు ఉన్న సంబంధిత అధికారులతో చర్చించి నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామస్థులు అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ తహసీల్దార్ కనకదుర్గ, ఆర్ ఐ.జనార్ధరావు, పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, వీఆర్వో సుబ్బయ్య దాస్, దివి మహేష్, పీత రాము, బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, గణపబత్తుల చూడమనిరావు, గోపు వెంకటరమణ, బోలిశెట్టి నాని, ఆముదలపల్లి వెంకటేశ్వరావు, గోకపై విజయ్, బోట్ల రాజేష్, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మైనారిటీల అభ్యున్నతికి టిడిపి కట్టుబాటు

**టిడిపి మండల మైనారిటీ అధ్యక్షుడు ముల్లా మోయిన్**

**హొళగుంద ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** పేద ముస్లింల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని 1985లోనే కార్పొరేషన్‌ను స్థాపించి నిధులు కేటాయించిన మహానేత దివంగత



రామారావు దూరదృష్టి మరువలేనిదని ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఆ దిశలోనే తరువాత కాలంలో ఆ కార్పొరేషన్ ద్వారా విస్తృతంగా రుణాలు మంజూరు చేసి, ముస్లిం యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించిన మహావ్యక్తి చంద్రబాబు నాయుడని ప్రశంసించారు. అదేవిధంగా షాదీఖానాలు, ఈద్గాలు,దర్గాలు,మసీదుల నిర్మాణం మరియు మరమ్మతులకు ఆర్థిక సహాయం అందిస్తూ మైనారిటీల మనస్సులు గెలుచుకుని "నారా హమారా" అనే విశ్వాసాన్ని బలపరిచారన్నారు.ఈ సందర్భంగా టిడిపి మండల మైనారిటీ అధ్యక్షుడు ముల్లా మోయిన్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఐటి మంత్రి లోకేష్,మైనారిటీ మరియు న్యాయశాఖ మంత్రి ఫరూఖ్, అలాగే ఆలూరు టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠ జ్యోతికి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ తదితరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపాలిటీ కార్యాలయానికి...

# వాటర్ ఫ్రిడ్జ్ వితరణ

**మణుగూరు ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** వేసవికాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీ కార్యాలయానికి దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్



ఆధ్వర్యంలో మంగళవారం ఫ్రిడ్జ్ ను వితరణగా అందజేశారు. ఈ సంధర్భంగా ట్రస్ట్ సభ్యులు దోసపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపాలిటీ సిబ్బందికి, వర్కర్లకు, కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే పట్టణ ప్రజలకు దాహార్తి తీర్చేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద రావు చేతుల మీదుగా వాటర్ ఫ్రీడ్జిని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజల అవసరాలను గుర్తించి వివిధ రూపాల్లో తమ సేవలు అందిస్తున్న దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ సేవలను కొనియాడారు. రూ .10వేల విలువ గల ఫ్రిడ్జ్ ను వర్కర్లకు, సిబ్బందికి తాగేందుకు చల్లని నీరు అందజేసిన దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కత్తి రాము, బండారు నరసింహారావు, శ్యామ్, మున్సిపాలిటీ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పందులమ్మ తల్లి జాతర

# మహోత్సవ వేడుకలు

**అమ్మవారిని దర్శించుకున్న బత్తుల వెంకటలక్ష్మి**

**ఎన్డీఏ కూటమి నాయకుల హాజరు**

**తూర్పుగోదావరి /రాజానగరంఏప్రిల్ 21సూర్య న్యూస్:** కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ పందులమ్మ తల్లి అమ్మవారి జాతర





మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ 'నా సేన కోసం నా వంతు' కమిటీ కో–ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. జాతర సందర్భంగా గ్రామంలో భక్తుల రద్దీ అధికంగా కనిపించింది.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రముఖులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో మొక్కజొన్న పంట దగ్ధం

**సీతారామపురం ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** ఎండ తీవ్రత వల్ల సీతారామపురం మండలంలోని బసినేనిపల్లి టోల్ ప్లాజా సమీపం లోని పంట పొలాలలో ఉన్న విద్యుత్





ట్రాన్స్ఫార్మర్ లో షార్ట్ సర్క్యూట్ వల్ల మంగళవారం మధ్యాహ్నం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు వ్యాపించిన ట్రాన్స్ఫార్మర్ మొక్కజొన్న పంటలో ఉండడంతో బసినాయన పల్లి గ్రామానికి చెందిన అమిలిపోగు దానియేలు,సీమోను, కోనేటి వెంకటేశ్వర్లు తదితర రైతులకు చెందిన మొక్క జొన్న పంట సుమారు ఆరు ఎకరాలు అగ్నికి ఆహుతి అయింది. చేతికి వచ్చిన పంట కాలిపోవటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సకాలంలో ఫైర్ ఇంజన్ రావటం వల్ల చుట్టూ ప్రక్కల ఉన్న పంటలు దగ్ధం కాకుండా కాపాడారు. సుమారు రెండు లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దగ్ధమైన పంటను పరిశీలించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# రోడ్డుమధ్య కరెంట్ స్తంభం... పట్టణంలో ప్రాణాలతో ఆట..!

**హద్దులు దాటి రోడ్డులోకి 4 అడుగులు..అధికార మదమా..?**

**రాయల్ సర్కిల్‌లో ప్రమాద ఘంటికలు... చూస్తూ ఉన్న అధికారులు..!...ప్రభావవంతుల స్థలం కోసం రహదారి బలి.. గుంతకల్లు షాక్..!**

**ఫోన్ చేసినా స్పందన లేదు... అధికారుల మౌనం వెనుక ఏముంది..?...నాలుగు రోడ్ల కూడలిలో అడ్డంగా స్తంభం... ట్రాఫిక్ అస్తవ్యస్తం..!**

**గుంతకల్లు ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** పట్టణంలోని అత్యంత రద్దీ కూడళ్లలో ఒకటైన రాయల్ సర్కిల్‌లో ఏర్పడిన కరెంట్ స్తంభం వివాదం రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తోంది. ఇప్పటికే ఇరుకైన 60 అడుగుల ప్రధాన రహదారిపై హద్దులు దాటి దాదాపు నాలుగు అడుగుల మేర రోడ్డులోకి కరెంట్ స్తంభాన్ని నాటడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. రద్దీగా ఉండే ఈ కూడలిలో ఇలాంటి నిర్మాణం చేపట్టడం కేవలం నిర్లక్ష్యమే కాకుండా ప్రజల ప్రాణాలతో ఆటలాడడమేనని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రాయల్ సర్కిల్ ప్రాంతం సాధారణ రహదారి కాదు. అనంతపురం, గుత్తి ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు, ఆటోలు, కార్లు, లారీలు నిరంతరం రాకపోకలు సాగించే కీలక మార్గం ఇది. రోజువారీగా వందలాది వాహనాలు ఈ కూడలిని దాటి ప్రయాణిస్తుంటాయి. అంతేకాకుండా, ఇదే ప్రాంతంలో బస్‌స్టాప్ ఉండటంతో ప్రయాణికుల రద్దీ మరింత ఎక్కువగా ఉంటుంది. నాలుగు రహదారులు కలిసే ఈ కూడలిలో వాహనాల మలుపులు, రాకపోకలు సాధారణంగా కాస్త క్లిష్టంగానే ఉంటాయి. అలాంటి ప్రదేశంలో రోడ్డులోకి ముందుకు వచ్చి నిలబెట్టిన కరెంట్ స్తంభం ట్రాఫిక్‌కు పెద్ద అడ్డంకిగా మారి ప్రమాదాలకు కేంద్రంగా మారింది.స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం, ఈ స్తంభం హద్దు నుంచి సుమారు నాలుగు అడుగుల మేర రోడ్డులోకి చొచ్చుకువచ్చేలా నాటబడింది. వాహనాలు తిరిగేటప్పుడు, ముఖ్యంగా స్కూలు బస్సులు మలుపులు తీసుకునే సమయంలో ఈ స్తంభం అడ్డుగా నిలుస్తోంది. చిన్నపాటి పొరపాటు జరిగినా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశముందని డ్రైవర్లు హెచ్చరిస్తున్నారు. రాత్రి వేళల్లో తగిన హెచ్చరికలు లేకపోవడం వల్ల ప్రమాదం మరింత పెరిగే అవకాశముందని





స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరో కోణం కూడా బయటకు వస్తోంది. ఈ స్తంభం ఏర్పాటు జరిగిన ప్రదేశం ఓ మాజీ గుంతకల్లు మున్సిపల్ చైర్‌పర్సన్ మరియు ఆమె భర్త, మాజీ కౌన్సిలర్‌కు చెందిన స్థలం సమీపంలోనే ఉందని స్థానికులు చెబుతున్నారు. వ్యక్తిగత స్థలాన్ని కాపాడుకునే ప్రయత్నంలో రహదారి భాగాన్ని ఆక్రమించేలా స్తంభాన్ని ముందుకు నెట్టివేసారా? అనే ప్రశ్నలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. సాధారణ ప్రజలు ఇలా చేస్తే వెంటనే అధికారులు చర్యలు తీసుకునేవారు. మరి ఇక్కడ ఎందుకు మౌనం?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఈ వ్యవహారంపై స్పష్టత కోసం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను సంప్రదించే ప్రయత్నాలు విఫలమయ్యాయి. సూపరింటెండింగ్ ఇంజనీర్‌కు ఫోన్ చేసినా స్పందన లభించలేదు. అలాగే అసిస్టెంట్ ఇంజనీర్ (డివిజన్–1) ప్రసన్నకుమార్ ను పలుమార్లు, దాదాపు ఏడు సార్లు ఫోన్ ద్వారా సంప్రదించినా ఆయన స్పందించకపోవడం గమనార్హం. అధికారుల ఈ మౌనం అనుమానాలకు తావిస్తోంది. ఇది కేవలం నిర్లక్ష్యమా? లేక ఎవరినైనా కాపాడే ప్రయత్నమా? అనే ప్రశ్నలు మరింత బలపడుతున్నాయి.ప్రస్తుతం ఈ సమస్య స్థానిక ప్రజలకు రోజువారీ ఇబ్బందిగా మారింది. ట్రాఫిక్ రద్దీ సమయంలో వాహనాలు నిలిచిపోవడం, ఒకదానికొకటి తగులుకునే ప్రమాదం, పాదచారులు రోడ్డును దాటేటప్పుడు ఎదురయ్యే సమస్యలు అన్ని కలిసి ఒక ప్రమాదకర పరిస్థితిని సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా బస్‌స్టాప్ సమీపంలో ఈ స్తంభం ఉండటం వల్ల ప్రయాణికుల భద్రతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు స్పష్టమైన డిమాండ్లు చేస్తున్నారు. వెంటనే రోడ్డులోకి వచ్చిన కరెంట్ స్తంభాన్ని తొలగించాలని, ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.మొత్తానికి, గుంతకల్లు రాయల్ సర్కిల్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన రహదారి భద్రత, అధికారుల బాధ్యత, మరియు ప్రభావవంతుల పాత్రపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే ఇలాంటి పరిస్థితులపై తక్షణమే స్పందించి పరిష్కారం చూపడం సంబంధిత అధికారుల బాధ్యతగా నిలుస్తోంది. లేకపోతే ఎప్పుడైనా జరిగే ప్రమాదానికి బాధ్యత ఎవరు వహిస్తారు? అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి తప్పదని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## లోకానికి జ్ఞాన బిక్ష అందించిన


# జగద్గురు ఆది శంకరాచార్యులు

**32 ఏళ్ల జీవితంలో అద్భుత కృషి..అద్వైత సిద్ధాంత ప్రచారం**

**విశ్వహిందూ పరిషత్ పిలుపు -- శంకరాచార్యుల చరిత్ర చదవాలి**

**రాజమహేంద్రవరంఏప్రిల్ 21సూర్య న్యూస్:** జగద్గురు ఆది శంకరాచార్యులు జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ రాజమండ్రి జిల్లా ప్రచార ప్రముఖ్ ఉంగరాల ఆది





విష్ణు మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. లోకానికి జ్ఞాన బిక్ష ప్రసాదించిన మహనీయుల్లో ఆది శంకరాచార్యులు అగ్రగణ్యులని ఆయన పేర్కొన్నారు.మనిషి ఎంత కాలం జీవించాడన్నది కాదు, ఎలా జీవించాడన్నదే ముఖ్యమని నిరూపించిన అవతార పురుషుడు ఆది శంకరాచార్యులని తెలిపారు. శాలివాహన శకం 788లో జన్మించి కేవలం 32 సంవత్సరాల స్వల్ప కాలంలోనే అపారమైన ఆధ్యాత్మిక సేవ చేసిన మహనీయుడని కొనియాడారు. కేరళలోని కాలడి గ్రామంలో ఆర్యాంబ, శివగురు దంపతులకు జన్మించిన ఆయన చిన్న వయసులోనే సన్యాసం స్వీకరించి కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి దేశవ్యాప్తంగా జ్ఞాన దీపాలను వెలిగించారని వివరించారు.అద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించి ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు, భగవద్గీతపై భాష్యాలు రచించిన శంకరాచార్యులు శివానందలహరి, సౌందర్యలహరి, కనకధార స్తోత్రం, భజగోవిందం వంటి అనేక స్తోత్ర రత్నాలను మానవాళికి అందించారని తెలిపారు. కర్ణాటకలోని శృంగేరి, గుజరాత్‌లో ద్వారక, ఒడిశాలో పూరి, ఉత్తరాఖండ్‌లో బదరీలో పీఠాలను స్థాపించి సనాతన ధర్మానికి శాశ్వత పునాదులు వేసిన మహనీయులని పేర్కొన్నారు.ప్రతి హిందువు శంకరాచార్యుల చరిత్రను చదవాలని, ఆయన రచనలను అభ్యసించి జ్ఞానాన్ని సంపాదించుకోవాలని ఉంగరాల ఆది విష్ణు పిలుపునిచ్చారు.

# జొన్న రైతులకు అవగాహన సమావేశం

**-త్వరలో కొనుగోళ్లు ప్రారంభం**

**ఉదయగిరి ఏప్రిల్ 21సూర్య న్యూస్:** దుత్తలూరు మండలంలోని కమ్మవారిపాలెం పిఎసిఎస్ కార్యాలయంలో మంగళవారం జొన్న సాగు చేసిన రైతులతో అవగాహన సమావేశం



నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఈ సమావేశానికి హాజరయ్యారు. మండల పరిధిలో మొత్తం 364 ఎకరాలలో జొన్న పంటను ఈ–క్రాప్‌లో నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. త్వరలోనే జొన్న పంట కొనుగోళ్లు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 3,699గా ఉంటుందని రైతులకు తెలియజేశారు. ఎఫ్ఎక్యూ నిబంధనల ప్రకారం తేమ శాతం 13 శాతానికి మించకుండా ఉండాలి. అలాగే దుమ్ము, ధూళి, రంగు మారిన విత్తనాలు లేకుండా శుభ్రంగా పంటను సిద్ధం చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో సుబ్బారెడ్డి, మండల వ్యవసాయ అధికారి మదన్మోహన్, పిఎసిఎస్ సీఈఓ లోకనాథ్ రెడ్డి, విఎఎస్ రామకృష్ణ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుపు సమ్మెలో పాల్గొన్న..

# మున్సిపల్ కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు

**ధర్మవరం ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మార్చి నెల జీతం కోసం, సిఐటియు ఆధ్వర్యంలో మెరుపు సమ్మెలో మున్సిపల్ కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు మేకల బాబు,ముకుంద, లక్ష్మీ ఓబులేసు ఇంజనీరింగ్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు బొగ్గు నాగరాజు, అనిల్ మాట్లాడుతూ ఏప్రిల్ 20వ తేది గడిచిపోయిన ఇంతవరకు మార్చి నెల జీతాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రేపు మాపు జీతాలు వస్తాయటూ గత 16వ తేదీ అధికారులు చెప్పారు, అయితే ఇదే రకమైన అభిప్రాయాలను పదేపదే చెప్తున్నప్పటికీ జీతాలు రాకపోవడంతో అధికారులు చెబుతున్న విషయాలను కార్మికులు నమ్మలేకపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.అందువల్లనే కార్మికుల అభిప్రాయం మేరకు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మెరుపు సమ్మె నిర్వహించాల్సి వచ్చింది అని స్పష్టం చేశారు.కార్మికులకు సకాలంలో జీతాలు రాకపోవడంతో డ్వాక్రా రుణాలు, ఈఎంఐ లు, నిర్ణీత గడువులోపు చెల్లించకపోవడంతో ఆయాసంస్థల కాంట్రాక్టర్లతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తోంది అని, ఉన్న అప్పులు కట్టలేక, కొత్తగా అప్పులు పుట్టక,కార్మికుల కుటుంబాలు ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు అని బాధ అనే వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మార్చి నెల జీతాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీతాల చెల్లింపు






కాలయాపన జరగడంతో ప్రైవేట్ ఏజెన్సీలకు పనులు కట్టపెట్టే ప్రమాదం ఉందని కార్మికులు ఆందోళన చెందుతున్నారని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వమే జీతాలు చెల్లించాలన్నారు.సేవలు శాశ్వత స్వభావం కలిగిన విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికసంఘం నాయకులు, కార్మికులు, ఇంజనీరింగ్ కార్మిక సంఘం నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఒలంపియాడ్ పరీక్షల్లో
# శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**మహబూబాబాద్ ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** శ్రీ చైతన్య ఇ టెక్నో స్కూల్ విద్యార్థులు జాతీయస్థాయిలో నిర్వహించే ఒలంపియాడ్ పరీక్షల్లో సత్తా చాటి గోల్డ్ మెడల్స్,మెరిట్



సర్టిఫికెట్లు పొందారని ప్రిన్సిపాల్ మదార్ తెలియజేశారు. ప్రతి ఏటా నిర్వహించే ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ లో రెండవ లెవెల్ లో జరిగిన పరీక్షల్లో 240 మంది విద్యార్థులు ఎంపికై బహుమతులు సాధించారన్నారు. గ్రాండ్ ప్రైజ్ గా ల్యాప్ టాప్ ను ఫర్హానా 5వ తరగతి,మొదటి బహుమతిగా లెనోవో ట్యాబ్ ను రిజ్వాన్ 8వ తరగతి,రెండో బహుమతిగా స్మార్ట్ వాచ్ లు గౌతం కృష్ణ 6వ తరగతి,లాస్య ప్రియ 5వ తరగతి విద్యార్థులు,మూడో బహుమతిగా రెడ్ బోల్ట్ బ్యాగులు మనుశ్రీ 9వ తరగతి,మీనాక్షి మూడవ తరగతి విద్యార్థులు,నాలుగో బహుమతిగా స్పోర్ట్స్ వాచ్ తన్వీర్ సుమయ 7వ తరగతి,వర్షిణి 4వ తరగతి, శ్రీహర్ష 10వ తరగతి విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు.గెలుపొందిన విద్యార్థులను, సిబ్బందిని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్ మాధుర్ లు ప్రత్యేకంగా అభినందించారు.స్టేట్ కోఆర్డినేటర్ జయరాజు,జోనల్ కోఆర్డినేటర్లు కృష్ణారావు,పార్వతి, గౌతమి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తబస్సుమ్,డీన్ నరేష్,సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం,అసోసియేట్ డీన్ పృధ్వి రాజ్,ప్రైమరీ ఇన్చార్జి ప్రవల్లిక,ఒలంపియాడ్ ఇన్చార్జి కళ్యాణి,కుమారస్వామి,ఏవో సుధాకర్, పీఈటీలు యాకయ్య,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.40 లక్షల సీసీ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**కోలమూరు పంచాయతీలో అభివృద్ధి వేగం**

**ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి, ఎంపీ పురందేశ్వరి పాల్గొనడం**

**రాజమహేంద్రవరం ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** మండలం లోని కోలమూరు పంచాయతీ పరిధిలోని కొంతమూరు జంగాల కాలనీ నుండి కళ్యాణ నగర్ వరకు రూ.40 లక్షల






వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొని పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రాంతీయ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. డ్రైనేజీ సమస్యల పరిష్కారంతో ప్రజలకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి మజ్జి పద్మావతి, గ్రామ పార్టీ అధ్యక్షులు పిన్నమరెడ్డి ఈశ్వరుడు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ వేమన నారాయణ గౌడ్, సొసైటీ అధ్యక్షులు అడ్డాల శ్రీను, తాడేపల్లి నాగరాజు, ఉండవల్లి బంగార్రాజు, నున్న కృష్ణ, కురుకురు కిషోర్, ఆకుల శ్రీధర్, నాగల శివ, పడాల హతి రామ్, రామారావు, ఎంపీడీవో సునీల్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరైనా నా మాట వినాల్సిందే..?

**వినకుంటే కిందిస్థాయి ఉద్యోగస్తులను వేధింపులు..!**

**ఎవరికైనా చెప్పుకోండి అంతా నా ఇష్టం అంటున్న మేస్త్రి..?**

**పామిడి ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** పట్టణంలో ప్రజల ప్రశాంతంగా ఉంటూ అధికారులకు ఏమాత్రం ఇబ్బందులు పెట్టారు అభివృద్ధికి సహకరించే విధంగా ఉంటారని ఉద్దేశంతోనే ఎక్కడెక్కడ ఉన్న ఉద్యోగస్తులు పామిడీకి బదిలీలు



చేయించుకుంటారు కానీ ఈ మధ్యకాలంలో పామిడి పంచాయతీ కార్యాలయంలో ఒక మేస్త్రి అంతా నా ఇష్టం అంటూ కిందిస్థాయి ఉద్యోగస్తులను పట్టణ ప్రజలను వేధిస్తున్నారని పంచాయతీలో పనిచేసే కిందిస్థాయి ఉద్యోగస్తులు ఆరోపిస్తున్నారు వివరాల్లో వెలితే ఆ మేస్త్రి మాట వింటే అంతా నా ఇష్టం లేకపోతే తోపుడు బండ్లు నుంచి నుతనంగ ఇల్లు కట్టే యాజమాన్యం వరకు అంతా నా ఇష్టం ఎందుకంటే నేను చెబితే పై అధికారులు కూడా మిఇంటికి పరమిషన్ ఇస్తారని రౌడీయిజం చేస్తూ కిందిస్థాయి ఉద్యోగస్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరించడమే కాక భారీగా అవినీతి చేశాడని పంచాయతీ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది యదేచ్ఛంగా చెప్పడం గమనార్హం వీటితోపాటు గతంలో ఒక ఉద్యోగి మేస్త్రి పై అధికారులకు ఫిర్యాదు చేసి ఉంటే ఆ ఉద్యోగిని ఇప్పటివరకు లేనిపోని ఆరోపణలు చేస్తూ ఉంటున్నారు వీరితోపాటు గత 20 రోజుల కిందట కూడా కిందిస్థాయి ఉద్యోగస్తులను ఇస్తారాజ్యంగా మాట్లాడితే ఒక అధికార పార్టీ నాయకుడే సర్దు చెప్పి కిందిస్థాయి ఉద్యోగస్తుల్ని మీరు సరిగ్గా పనికి వెళ్లాలని చెప్పడంతో ఆ కింది స్థాయి ఉద్యోగం కూడా గతంలో ఏమి పట్టించుకోకుండా పనికి వెళుతున్న అతనిపై కూడా లేనిపోని ఆరోపణలు చేస్తూ ఉన్నారు అంతేకాదు పట్టణంలో చాలామంది దుకాణాల వారి దగ్గర కూడా ముడుపులు తీసుకున్నారని బలమైన ఆరోపణలు ఉన్నాయి డబ్బులు ఇచ్చిన వారు సూర్య జాతీయ వెలుగు దినపత్రిక పాత్రికేయుడు దగ్గరకు వచ్చి మేస్త్రి పై అవినీతి కథనాలు రాయండి మీ దగ్గరకు ఎవరైనా వస్తే మాకు తెలియజేయండి మా పైన చెప్పండి మాతో ఆధారాలు ఉన్నాయి వచ్చే శీర్షికలో అతని అవినీతి బాగోతం గిఫ్ట్ రఫీ చేయడం ఖాయం ఇప్పటికైనా పై అధికారులు స్పందించి మేస్త్రి పై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు పంచాయతీ కార్యాలయం సిబ్బంది కోరుతున్నారు.

# పురాతన రావిచెట్టు కొమ్మ విరిగి దెబ్బతిన్న ఐసర్ వ్యాన్

**ఒకరికి గాయాలు, కనకదుర్గ గుడి స్లాబ్ ధ్వంసం**

**కోనసీమ/కొత్తపేట ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** గంగలకురు అగ్రహారం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పురాతన రావిచెట్టు భారీ కొమ్మ విరిగిపడి తృటిలో పెను ప్రమాదం తప్పింది. రోడ్డుపై వెళ్తున్న ఐసర్ వ్యాన్‌పై కొమ్మ పడటంతో అందులో ఉన్న ఒకరికి గాయాలయ్యాయి. ఘటన వివరాలు ఎలా ఉన్నాయి. మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో గ్రామ మధ్యలో, కనకదుర్గ గుడికి






ఆనుకుని ఉన్న పురాతన రావిచెట్టు సగభాగం కొమ్మ ఒక్కసారిగా విరిగిపోయింది. చెట్టు పూర్తిగా పడలేదు, కేవలం భారీ కొమ్మ మాత్రమే విరిగి కిందపడింది. అదే సమయంలో అటుగా వస్తున్న ఏ.పీ02 టి.హెచ్5346 నంబరు గల ఐసర్ వ్యాన్‌పై ఆ కొమ్మ నేరుగా పడటంతో వ్యాన్ క్యాబిన్ పాక్షికంగా దెబ్బతింది. విండ్‌షీల్డ్ అద్దాలు పగిలిపోయాయి. ఒకరికి గాయాలు – ఆసుపత్రికి తరలింపు.భారీ శబ్దంతో కొమ్మ విరిగిపడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్యాబిన్‌లో ఉన్న ఒకరికి గాయాలు కావడంతో స్థానికులు ఆయనను బయటకు తీసి 108 అంబులెన్స్‌లో అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.కనకదుర్గ గుడి స్లాబ్ ధ్వంసం. విరిగిపడిన రావిచెట్టు కొమ్మ కనకదుర్గ గుడి స్లాబ్‌పై పడటంతో గుడి స్లాబ్ సగభాగం దెబ్బతింది. గుడి ముందు భాగం పైకప్పు, గోడలు పాక్షికంగా కూలిపోయాయి. ఇటుకలు, సిమెంట్ శిథిలాలు చెల్లాచెదు రుగా పడిపోయాయి. అదృష్టవశాత్తు ఆ సమయంలో గుడిలో భక్తులు ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. గుడి ముందు పార్క్ చేసిన హోండా యూనికార్న్ బైక్ కూడా చెట్టు కొమ్మల కిందపడి స్వల్పంగా దెబ్బతింది.విద్యుత్ అంతరాయం. చెట్టు కొమ్మ విరిగిపడిన ప్రాంతంలో విద్యుత్ తీగలు తెగిపోవడంతో ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతులు చేపట్టారు.ఈ ప్రమాదంతో గ్రామంలో కొద్దిసేపు ఆందోళన నెలకొంది. గ్రామంలో ఇలాంటి శిథిలావస్థలో ఉన్న చెట్ల కొమ్మలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

## తూర్పు ప్రాతకోటలో ప్రారంభమైన
# తితిదే ధార్మిక కార్యక్రమాలు

**పగిడ్యాల ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** కార్యసాధకులకు హనుమంతునికి మించిన ఆదర్శం ఎవరూ లేరని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి



కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పగిడ్యాల మండలం, తూర్పు ప్రాతకోటలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాలకు వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం హనుమత్తత్వంపై ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చిన్నావుల వేంకట రాజారెడ్డి ఉపన్యసించారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నాగలింగమయ్య, దూదేకుల హుసేన్, శివశంకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి

**తిరుపతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**

**జగ్గయ్యపేట ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను సూచనలమేరకు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధ్యక్షులు



పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో జనసైనికులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకం నిర్వహించి, పవన్ కళ్యాణ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని ప్రజాసేవలో మరింత చురుగ్గా పాల్గొనాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తునికిపాటి శివ, నీటి సంఘం అధ్యక్షులు ఎన్ ఆర్ మాస్టర్ ,దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు తన్నీరు గోపినాథ్, జనసేన నాయకులు లగడపాటి శంకర్, నల్లపునేని వెంకటనారాయణ, అంగజాల కాశీ, ప్రొద్దుటూరి రాజాశేఖర్, కాకాని పద్మ, బొమ్మి రాణి, కాశి శేఖర్,కందుకూరి నవీన్, ఉదయ్, పవన్, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల నేరాలపై అవగాహన

**హాలహర్వి ఏప్రిల్ 21సూర్య న్యూస్ :**మహిళలు అఘాయిత్యాలు,నేరాలపై అవగాహన కలిగి ఉండాలని డీఎస్పీ. వెంకట్రామయ్య పేర్కొన్నారు.మంగళవారం హాలహర్వి మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో మహిళలకు నేరాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య పాల్గొని మాట్లాడారు రోజురోజుకు మహిళలపై దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని




అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.ఆలూరు సి ఐ రవి శంకర్ రెడ్డి, ఎంపీడీవో వరలక్ష్మి,ఎస్ఐ ఈశ్వర్ రావు ఐసిడిసి సిబ్బంది మహిళా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై...
# సామాజిక తనిఖీ నిర్వహణ

**గ్రామపంచాయతీ వారీగా ఖర్చుల పరిశీలన ప్రజావేదికలో నివేదికలు**

**అక్రమాలపై చర్యలురూ.12.42 లక్షల పనులపై విచారణకు ఆదేశాలు**

**తూర్పుగోదావరి /సీతానగరం ఏప్రిల్ 21సూర్య న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పథకం









(ఎన్ఆర్ఈజీఎస్), పంచాయతీ రాజ్ (పీఆర్), గ్రామీణ జల సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) శాఖల పనులపై సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వారీగా నిర్వహించిన పనులు, ఖర్చులపై సమగ్ర పరిశీలన చేసి నివేదికలను ప్రజావేదికలో వెల్లడించారు.మొత్తం ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.5,51,15,688, పీఆర్ కింద రూ.35,63,852, ఆర్‌డబ్ల్యూఎస్ కింద రూ.12,37,311 ఖర్చు చేసిన పనులపై అధికారులు సమీక్ష చేపట్టారు. పనుల నాణ్యత, పారదర్శకత, లబ్ధిదారులకు అందిన ప్రయోజనాలపై వివరాలు ప్రజల ముందు ఉంచి అభిప్రాయాలు సేకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, సూచనలను కూడా నమోదు చేశారు.ఈ ప్రజావేదికకు మండల పరిషత్ అధ్యక్షులు గుర్రాల జ్యోత్స్న అధ్యక్షత వహించగా, ప్రెసిడింగ్ ఆఫీసర్ బి. రామ్ ప్రసాద్, డివిఓ కె. రత్న కుమారి, అంబుడ్స్‌మెన్ కె. ఖాదర్ భాషా, హెచ్ఆర్ మేనేజర్ నరేష్, ఎంపీడీఓ భారతి, ఎస్ఆర్‌పీ సూర్యచక్రం, ఏపీవోలు సత్యవతి, శేషవేణి తదితరులు పాల్గొన్నారు. అలాగే డీఆర్‌పీలు, టీఏఎస్, ఎఫ్ఏఎస్, మేట్స్, ఉపాధి శ్రామికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సామాజిక తనిఖీ సందర్భంగా కొన్ని లోపాలు గుర్తించిన అధికారులు రూ.4,978 రికవరీ, రూ.4,000 జరిమానా విధిస్తూ మొత్తం రూ.8,979 వసూలు చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా రూ.12,42,134 విలువైన పనులపై అనుమానాలు వ్యక్తమవడంతో వాటిని ఏపీడీ మరియు క్వాలిటీ కంట్రోల్ అధికారులకు విచారణకు పంపించారు.పథకాల అమలులో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం అవసరమని అధికారులు సూచించారు. గ్రామస్థులు కూడా అభివృద్ధి పనుల పర్యవేక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# సుజనా చౌదరి కార్యాలయంలో ఎల్వోసీ అందచేత

**విజయవాడ(రూరల్)ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** 45 వ డివిజన్ కు చెందిన నారిండి పవన్ కుమార్ గాల్ బ్లెడర్ సమస్య తో బాధ పడుతున్నాడు మెరుగైన వైద్యం కోసం 2,39,000/- రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయాన్ని సంప్రదించారు. వైద్య ఖర్చుల కోసం సహాయం కోసం ఎమ్మెల్యే సుజనా చౌదరి సీఎం రిలీఫ్ ఫండ్ కు లేఖ రాసారు.దీనికి సంబంధించిన ఎల్వోసీ పత్రాన్ని ఈరోజు ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితుని



కుటుంబ సభ్యులకు అంద చేశారు. కార్యక్రమంలో 45వ డివిజన్ బిజెపి ప్రెసిడెంట్ పీసా కుట్టి, 39వ డివిజన్ జనసేన ప్రెసిడెంట్ ఏలూరు సాయి శరత్, 49వ డివిజన్ మాజీకార్పొరేటర్ బుల్లా విజయ్కుమార్, సుజనా మిత్రాలుపాల్గొన్నారు.

# మేమెంతో మాకు అంత వాటా

**కర్నూలు ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** మేమెంతో మాకు అంత వాటా కావాలని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ డిమాండ్ చేశారు. పార్లమెంటులో మహిళా బిల్లు వీగిపోయిన సందర్భంగా కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేసిన ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక టీమ్. ఈ సందర్భంగా నంది విజయలక్ష్మీ మాట్లాడుతూ ప్రస్తుతం పార్లమెంటులో ప్రతిపాదించిన 33% మహిళా రిజర్వేషన్ బిల్లు కేవలం ఆధిపత్య వర్గాల మహిళలకు మాత్రమే ప్రయోజనం కలుగుతుంది కానీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు ఎలాంటి ప్రయోజనం కలగదని ఆమె అన్నారు. దేశ జనాభాలో వున్న



మహిళల జనాభా ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు ప్రత్యేక కోట ఇవ్వాలని ఆమె తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ముందుగా వెనుకబడిన తరగతుల వారి జనాభా లెక్కలు తేల్చి ఆ తర్వాత భారతదేశంలోని మొత్తం జనాభాలో 50% పైగా ఉన్నటువంటి మహిళలకు 50% రిజర్వేషన్ ఇచ్చి దానిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వాటా ప్రకారం మేము ఎంత మంది ఉన్నామో మాకు అంత వాటా రిజర్వేషన్ ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం బిల్లు తెస్తే బాగుంటుందని ఆమె అన్నారు. నిజంగా ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వర్గాల మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే మా వర్గాల జనాభా లెక్కలు తేల్చిన తర్వాతనే రిజర్వేషన్ బిల్లు గురించి ఆలోచన చేయాలని అని ఆమె అన్నారు. ఆధిపత్య కులాల మహిళలకు ఉపయోగపడే బిల్లు వీగిపోయినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామని ఆమె తెలిపారు.

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
బుధవారం 22 ఏప్రిల్, 2026

# గ్రామీణ ఉపాధి హామీ పథకంలో లొసుగులు

**నగరి ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తీసేసి వేరే పేరు మీద జరుగుతున్నటువంటి ఉపాధి



హామీ పథకంలో చాలా లొసుగులు న్నాయని, వాటిని సవరించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. సోమవారం మండలంలోని అయనంబాకం గ్రామంలో జరిగే ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ప్రారంభంలో పని చేసేందుకు కూలీలకు పనిముట్లు అందజేసేవారని, ప్రస్తుతం ప్రతి గ్రామీణ ఉపాధి హామీ కూలి కూడా తమ పనిముట్లు తామే తీసుకురావాలని వేధిస్తున్నారన్నారు. గ్రామీణ ఉపాధి కూలీలు ఎండాకాలంలో సేద తీరేందుకు షామియానా ఏర్పాటు చేయాల్సి ఉందని, డీహైడ్రేషన్ కాకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ ఇవ్వాల్సి ఉన్నా కూడా ఇంకా ఫీల్డ్ అసిస్టెంట్ లకి ఓఆర్ఎస్ ప్యాకెట్లు వచ్చి చేరలేదన్నారు. ఒకే కుటుంబంలో భార్యా,భర్తలు పనిచేయడం వల్ల వాళ్లకి పని రోజులను 50 రోజులు మాత్రమే కుదించడం సరికాదని, భార్యాభర్తలైనా వేరువేరు లబ్ధిదారుల కార్డుల కలిగిన వారికి 120 రోజులు పనులు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. గుంతలు తవ్వేటప్పుడు పాములు, తేళ్లు వస్తున్నాయని ఒకవేళ అవి కూలీలను కాటేస్తే దానికి తగిన ప్రథమ చికిత్స వైద్య పరికరాలను, మందులను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదసావత్తు ఉపాధి హామీ కూలికి ఏదైనా జరిగితే వారి కుటుంబాన్ని ఆదుకునేలా ప్రమాద బీమా పథకాన్ని కూడా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కోదండయ్య, వేలన్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల ధర్నా

**జగ్గయ్యపేట ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మున్సిపల్




వర్కర్లు మంగళవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మార్చి నెల జీతాలు మున్సిపల్ కార్మికులకు ఏప్రిల్ 21వ తేదీ వచ్చినా రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇతర అవసరాల కోసం డబ్బు లేక ఇబ్బందులు పడుతున్నారని, మార్చి నెల వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. 12వ పిఆర్సి కమిషన్ వెంటనే నిర్మించాలని, 2024 మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్ అయిన కార్మికులు స్థానంలో వారి పిల్లలకు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నాయకులు సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా సిఐటియు నాయకులు రావెళ్ల శేషు, దంతాల నరేంద్ర, కె వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్లు బుజ్జి, థామస్, ఆదెమ్మ, కోటమ్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కరకుదురులో బడి పిలుస్తుంది కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**పెద్దాపురం ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని కరకుదురు గ్రామంలో "బడి పిలుస్తుంది"కార్యక్రమాన్ని గ్రామస్థుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ





కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్, కరకుదురు గ్రామ మాజీ సర్పంచ్ మరియు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సింగినీడి దత్తుడు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరకుదురు ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది కలిసి గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి తల్లిదండ్రులకు విద్య ప్రాముఖ్యతను వివరించడం జరుగుతుందని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం విద్య ఎంతో కీలకమనిఅందరూ ప్రభుత్వ పాఠశాలల వైపు దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి వివరించిన ఆయన, మధ్యాహ్న భోజన పథకం"తల్లికి వందనం", ఫిల్టర్ వాటర్ ట్యాంక్ వంటి సదుపాయాలు ఇప్పటికే పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అదనంగా విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, సాక్సులు, రాగి జావ, పోషకాహారం వంటి అనేక పథకాలు ప్రభుత్వం అందిస్తోందని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివించడం వల్ల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పెరుగుతుందని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాలు ఉచితంగా లభిస్తున్న నేపథ్యంలో తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సింగినీడి దత్తుడు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ సూర్యలక్ష్మి, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ మేనడ్డి అచ్చిరాజు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కర్ణిడి వీరబాబు, పీడీ మాస్టర్ క్రౌరు,హిందీ మాస్టర్ వర్మ, డ్రాయింగ్ మాస్టర్ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే అధిక సంఖ్యలో విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రెవెన్యూ సబ్ డివిజన్ లేకుండా నిర్మాణాలు..!

**ఆయుష్ కళాశాలపై ఫిర్యాదు..కలెక్టర్ గ్రీవెన్స్‌లో డా. వెంకటేశులు పై చర్యల డిమాండ్**

**గుంతకల్లు ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** పట్టణ పరిధిలో భూమికి సంబంధించిన రెవెన్యూ సబ్ డివిజన్ ప్రక్రియ పూర్తి కాకముందే నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలతో




ఆయుష్ కళాశాల నిర్వాహకుడు డా. వెంకటేశులు పై డాక్టర్ సందే మాధవరావు జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. తన ఫిర్యాదులో మాధవరావు పేర్కొన్నదేమిటంటే, సంబంధిత భూమికి చట్టపరమైన రెవెన్యూ సబ్ డివిజన్ పూర్తి కాకపోయినప్పటికీ, కళాశాల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇది భూసంబంధిత చట్టాలకు విరుద్ధమని, నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ఇలాంటి అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆయన విమర్శించారు. వెంటనే సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించి, నిర్మాణాలను నిలిపివేసి సమగ్ర విచారణ చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. ఈ అంశంపై గతంలో ఎమ్మార్వో కార్యాలయం నుంచి ఆర్.సి నం. 171/2025 ఎండార్స్మెంట్ జారీ అయినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, ఈ విషయానికి సంబంధించి కోర్టులో కూడా కేసు నమోదు అయినట్లు తెలిపారు. ఇలాంటి అక్రమ నిర్మాణాల వల్ల భవిష్యత్తులో భూవివాదాలు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# సంప్రదాయ అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

**నగరి ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** నింద్ర పిల్లలకు సంప్రదాయ అవసరాలతో కూడిన పోషకాహారాన్ని అందించడం వలన పిల్లలు సంపూర్ణ ఆరోగ్యం తోనే ఉంటారని ఎంపీపీ భాస్కర్ రెడ్డి అన్నారు మంగళవారం మండల కేంద్రమైన నింద్రలోని వెలుగు కార్యాలయంలో పోషక పక్వాడ్ పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలోనే పిల్లలకు గర్భిణీలకు నాణ్యమైన పోషణ ఆహారాలు అందించడం జరుగుతున్నదని అన్నారు నాన్ స్టాప్ జిల్లా అధికారిని చందు రాణి మాట్లాడుతూ సమాజంలో మహిళలకు జరుగుతున్న




అన్యాయాలను వివరిస్తూ మహిళా చట్టాలు హక్కులు విధులపై అవగాహన కల్పించారు 8 పక్వాడ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు చిన్నారులకు పోషణ ఆరోగ్యం అభివృద్ధి తదితర అంశాలపై నగరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓఇందిరా ప్రియదర్శిని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ వసుమతి దేవి ఏపీఎం హరికృష్ణ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి గోపి వెలుగు మండల సమైక్య అధ్యక్షురాలు ఇందు మతి సూపర్వైజర్ రేవతి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## తలకోన ను... చిరకాల స్వప్నంగా
# నా ప్రజలకు అందిస్తా..ఎమ్మెల్యే పులివర్తి నాని

**తలకోన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలంటూ ఆదేశాలు**

**మల్లాలమ్మ అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించిన వైనం**

**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** చారిత్రాత్మక కట్టడాలతో ఆలయ పునర్నిర్మాణాన్ని చేపట్టి చరిత్రలో నిలిచిపోయే చిరకాల స్వప్నంగా తలకోన పుణ్యక్షేత్రాన్ని



నా ప్రజలకు తీపి గుర్తుగా అందిస్తానని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే పులివర్తి నాని తలకోన ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఒకవైపు భక్తి సామరస్యాలకు కొలువైన శ్రీ సిద్ధేశ్వర స్వామి సన్నిధి మరో వైపు పర్యాటకాన్ని ఆకర్షించే తలకోన పుణ్యక్షేత్రం దేశ వ్యాప్తంగా ఎంతగానో ప్రాచుర్యం పొందిందన్నారు. ఇలాంటి ఆలయ పునర్నిర్మాణం చేపట్టడం తన పూర్వ జన్మ సుకృతం అన్నారు. తలకోన అభివృద్ధి చరిత్రకు చిరకాల స్వప్నంగా మారాలన్నారు. బయోడైవర్సిటీలు వంటి సాంకేతిక పరిజ్ఞానంతో ఆలయ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం మంగళవారం ఎర్రావారిపాలెం నెరబైలు పంచాయతీ పులిబోను పల్లి మల్లాలమ్మ కు జరిగిన ఉత్సవాలలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొని అమ్మవార్లకు సారే ను సమర్పించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ ప్రజలు పూర్ణకుంభ స్వాగతాలతో ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు.

## సైబర్ నేరాలు , మహిళలపై దాడులపై
# ఎస్సై రాము విద్యార్థులకు అవగాహన

**కోనసీమ/ఆత్రేయపురం ఏప్రిల్ 21సూర్య న్యూస్:** సమాజంలో పెరుగుతున్న నేరాలను, ముఖ్యంగా సైబర్ నేరాలు,మహిళలపై దాడులను అరికట్టడానికి పోలీసులు వినూత్న



పద్ధతులలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. 2024-2026 మధ్య కాలంలో టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ నేరాల పద్ధతులు మారడంతో దానికి అనుగుణంగా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఈ విధంగానే ఆత్రేయపురం ఎస్ఐ ఎస్ రాము, మహర్షి స్కూల్లో మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ,ఆన్లైన్ మోసాలు, ఫేక్ లింకులు, 'లక్కీ డ్రా', 'ఫ్రీ గిఫ్ట్' పేరుతో వచ్చే మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ అకౌంట్ సమాచారం పంచుకోవద్దని, అలాగే ఓ.టి.పి లను ఎవరికీ చెప్పకూడదన్నారు. పాఠశాలలు,కళాశాలల్లో విద్యార్థులకు సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై ముఖ్యంగా మహిళా విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. పి ఓ సి ఎస్ ఓ, ఏ.సి.టీ చట్టం గురించి స్త్రీలకు, పిల్లలకు ఎలా ఉపయోగపడుతుందో ప్రతి ఒక్కరికి వివరించామన్నారు. అలాగే ఉన్నత పరిస్థితిలో తల్లిదండ్రులు పిల్లల్ని ఎలా పెంచాలోతల్లిదండ్రుల మాట పిల్లలు ఎలా వినాలో చెప్పడం జరిగిందన్నారు. ఆకతాయిలు వేధిస్తే వెంటనే షీటీంలకు సమాచారం అందించాలని, మహిళల రక్షణ కోసం పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, నేరాలకు బలికాకుండాపోలీసులకు సహకరించి శాంతిభద్రతలను కాపాడవలసిన ప్రతి ఒక్కరు బాధ్యతాన్ని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా పోలీసులు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 13 మందికి జరిమానా

**పిచ్చాటూరు ఎస్సై రాఘువేంద్ర ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**పిచ్చాటూరు ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పిచ్చాటూరు పోలీసులు కొరడా ఝుళిపించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, పుత్తూరు డీఎస్పీ పర్యవేక్షణలో పిచ్చాటూరు ఎస్సై రాఘవేంద్ర తన సిబ్బందితో కలిసి మండలంలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన 13 మందిపై పోలీసులు




కేసులు నమోదు చేశారు. పోలీసులు పట్టుకున్న 13 మంది నిందితులను సత్యవేడు జూనియర్ సివిల్ జడ్జి నాగరాజు ఎదుట హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి.. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం ప్రాణాపాయమని హెచ్చరిస్తూ నిందితులకు భారీ జరిమానా విధించారు. ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున మొత్తం రూ. 1,30,000 పెనాల్టీ విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై రాఘవేంద్ర మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడిపి మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయకండి. నిబంధనలు అతిక్రమించే వారిపై భవిష్యత్తులోనూ ఇలాగే కఠిన చర్యలు తీసుకుంటాం అని ఆయన హెచ్చరించారు.

## కొలమూరులో 170వ
# అన్నా క్యాంటీన్ ప్రారంభం

**రూ.5కే భోజనం... పేదల ఆకలి తీర్చే దిశగా ప్రభుత్వం**

**ప్రజాప్రతినిధుల సేవా కార్యక్రమాలు**

**రాజమహేంద్రవరంఏప్రిల్ 21సూర్య న్యూస్:** పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో రాష్ట్రంలో అన్నా క్యాంటీన్‌ల విస్తరణకు ప్రభుత్వం శ్రీకారం చుడుతున్నట్లు రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి తెలిపారు. మంగళవారం రూరల్ నియోజకవర్గం కొలమూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కొంతమూరులో రాష్ట్రంలో 170వ అన్నా క్యాంటీన్‌ను ఆమె, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పురంధరేశ్వరి మాట్లాడుతూ ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం, దాహంతో ఉన్న వారికి నీరు అందించడం వంటి సేవలు అత్యంత గొప్పవని





తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రారంభించిన పేదల సంక్షేమ పథకాల స్ఫూర్తితో ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ. 5కే భోజనం అందించే అన్నా క్యాంటీన్‌లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 169 క్యాంటీన్‌లు ప్రారంభించగా, ఇది 170వ క్యాంటీన్‌గా నిలిచిందని, త్వరలోనే మొత్తం 175కి పెంచనున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ పేదవారికి పట్టెడన్నం అందించాలనే సంకల్పంతోనే ఈ క్యాంటీన్‌లు ప్రారంభించబడినట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మరిన్ని క్యాంటీన్‌ల ఏర్పాటు కోసం దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంలో క్యాంటీన్ ఏర్పాటు కోసం సహకరించిన ఈశ్వరుడు, శ్రీనివాస్‌లకు ధన్యవాదాలు తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో మరో రెండు మూడు క్యాంటీన్‌లు నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి మజ్జి పద్మావతి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ వేమన నారాయణ గౌడ్, సొసైటీ అధ్యక్షులు అడ్డాల శ్రీను, ఉండవల్లి బంగార్రాజు, గంగిన హనుమంతరావు, నున్న కృష్ణ, కురుకురు కిషోర్, గోక శ్రీను, నాగల శివ, పడాల హతి రామ్, రామారావు, పాలడుగుల శ్రీనివాస్, సయ్యద్ ఉమర్ తదితరులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పని భద్రత కల్పించాలి

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుప్రజ**

**జగ్గయ్యపేట ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** స్మార్ట్ కిచెన్లు రద్దుచేసి మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాలని ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ సుప్రజ డిమాండ్ చేశారు. మంగళవారం పెను గంచిప్రోలులో జరిగిన మధ్యాహ్న భోజన పథకం కార్మికులు,ప్రభుత్వ స్కూల్స్ శానిటేషన్ వర్కర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఓ పక్కన ఉపాధి భద్రత కల్పిస్తామని చెప్పి మరో పక్కన స్మార్ట్ కిచెన్ లు పెట్టి మధ్యాహ్న భోజన పథకం కార్మికులను రాష్ట్రంలో వేలాది మందిని తొలగించడానికి రంగం సిద్ధం చేసిందని అన్నారు .21 సంవత్సరాలుగా మధ్యాహ్నం భోజనం పథకం ఏజెన్సీ నిర్వాహకులుగా, కార్మికులుగా పనిచేస్తున్నారని ,అష్ట కష్టాలు పడ్డారని ,సకాలంలో బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు



. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పని భద్రత కోసం ఏప్రిల్ 27వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ లో రాష్ట్రస్థాయి ధర్నా నిర్వహిస్తున్నామని మధ్యాహ్న భోజన పథకం కార్మికులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ప్రతినెల ఐదో తేదీ లోపు బిల్లులు చెల్లించాలని కోరారు. వివిధ స్కూల్స్ లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లకు కనీస వేతనం రూ 26,000 చెల్లించాలని, కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు మే, జూన్ మాసాల్లో నెలకు రూ. 3000 రూపాయలు మాత్రమే వీరికి చెల్లిస్తున్నారని పూర్తి వేతనం చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ ధారా నాగేశ్వరరావు, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకులు, ప్రభుత్వ స్కూల్ శానిటేషన్ జీ సునీత,డీ సునీత రాణి,సైదమ్మ ,వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## జువ్వలదిన్నె హార్బర్‌లో...
# 'కారేక్కల్' బోట్ల పరారీ ..!

**ముగ్గురు కాపుల ప్రలోభమే కారణం..?**

**నెల్లూరు ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** జిల్లా లోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో గత కొద్దిరోజులుగా నెలకొన్న ఉద్రిక్తతలకు సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నెల 17వ తేదీన మత్స్యకారుల ఆధీనంలో ఉన్న నాలుగు కారేక్కల్ బోట్లు దొంగతనంగా తప్పించుకుపోవడానికి రాజకీయ జోక్యం కంటే, ముగ్గురు గ్రామ కాపులు ఆర్థిక ప్రలోభాలకు గురికావడమే ప్రధాన కారణమని స్థానిక మత్స్యకార సంఘాల నేతలు స్పష్టం చేశారు.. మంగళవారం నెల్లూరులోని టిడిపి కార్యాలయం నందు ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమిళనాడు, కారేక్కల్ ప్రాంతాలకు చెందిన బోట్లు మన సముద్ర జలాల్లోకి అక్రమంగా ప్రవేశించడంతో, కృష్ణాపురం మత్స్యకారులు వాటిని అడ్డుకున్నారు. ఈ విషయంలో ఏ రాజకీయ పార్టీ లేదా నాయకుల జోక్యం ఉండకూడదని, 164 మత్స్యకార గ్రామాలకు చెందిన కాపులు సమావేశమై కట్టుబాటును నిర్ణయించుకున్నారు. అయితే, గత కొన్ని నెలలుగా కావలిలో మకాం వేసిన కారేక్కల్ బోటు యజమానులు, ముగ్గురు కీలక కాపులను ప్రలోభపెట్టి, వారి సహకారంతోనే బోట్లను తరలించినట్లు నిర్ధారణ అయ్యింది.

**ప్రభుత్వ సత్వర చర్యలు – శాశ్వత పరిష్కారం దిశగా...** ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మత్స్యకారులకు భరోసా కల్పించేలా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పరాయి రాష్ట్ర బోట్లు మన జలాల్లోకి రాకుండా ప్రతిరోజూ పెట్రోలింగ్ నిర్వహించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది.

**అత్యాధునిక బోట్ల కొనుగోలు:** కారేక్కల్ బోట్లకు ధీటుగా, సుమారు ?1.20 కోట్ల వ్యయంతో 650 హెచ్.పి. సామర్థ్యం గల స్టీల్ బాడీ బోట్లను నాలుగు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు.నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 23 మండలాల నుండి ప్రతినిధులతో కూడిన మత్స్యకార కమిటీని ఏర్పాటు చేసి, హార్బర్ విధివిధానాలను ఖరారు చేశారు.

**ప్రతిపక్షాల విమర్శలపై మత్స్యకార నేతల ధ్వజం:** ఏప్రిల్ 15న మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి జువ్వలదిన్నె పర్యటనలో చేసిన వ్యాఖ్యలపై మత్స్యకార సెల్ నేతలు మండిపడ్డారు.అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో మత్స్యకారులకు కనీసం ఒక ఇంజన్ కానీ, వల కానీ ఇవ్వని వారు ఇప్పుడు నీతులు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది" అని ఎద్దేవా చేశారు. కేంద్ర పథకాల్లో రాష్ట్ర వాటా 16% కూడా చెల్లించలేని వారు, ఇప్పుడు 90% సబ్సిడీ ఇస్తామని చెప్పడం హాస్యాస్పదమని వారు పేర్కొన్నారు.

**హార్బర్ అభివృద్ధి – ఉపాధి అవకాశాలు:** రాష్ట్రంలోనే మూడవ అతిపెద్ద హార్బర్‌గా అవతరించిన జువ్వలదిన్నె (114 ఎకరాలు) మత్స్యకారుల జీవనాధారంగా మారుతోంది. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారు శంకుస్థాపన చేసిన ఈ పరిశ్రమ ద్వారా స్థానిక మత్స్యకార యువతకు 700 నుండి 1000 వరకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా వదిలేసిన ఐస్ ఫ్యాక్టరీ, కోల్డ్ స్టోరేజ్ వంటి పనులను ప్రస్తుత ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తోంది.ఈ హార్బర్ ద్వారా ఏటా 41 వేల టన్నుల చేపల దిగుబడితో పాటు, సుమారు 25 వేల మందికి ఉపాధి లభిస్తుందని జిల్లా మత్స్యకార సెల్ అధ్యక్షులు శేషయ్య, మునిరత్నం మరియు ఇతర నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## కూటమి పాలనలో ఉద్యోగులకు
# చీకటి రోజులు

**ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఫైర్**

**నెల్లూరు ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి పాలన ప్రభుత్వ ఉద్యోగులకు శాపంగా మారిందని, హక్కుల కోసం పోరాడుతున్న వారిపై



ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.కాకర్ల వెంకట్రామిరెడ్డి డిస్మిస్ దుర్మార్గం ఉద్యోగుల సమస్యలపై గళమెత్తిన ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డిని సర్వీసు నుంచి తొలగించడం ప్రభుత్వ నిరంకుశత్వానికి పరాకాష్ట అని విమర్శించారు. కనీసం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వకుండా వేధించడం హేయమని, ఉద్యోగులంతా ఈ చర్యను ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.ఉద్యోగాల కోత గత 22 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం ఏకంగా 1.72 లక్షల ఉద్యోగాలను తొలగించిందని ఆరోపించారు. 2024 మార్చిలో 11.79 లక్షలుగా ఉన్న ఉద్యోగుల సంఖ్య, 2025 డిసెంబర్ నాటికి 10.07 లక్షలకు పడిపోయిందని గణాంకాలతో వివరించారు.


**పోలీసు అధికారులపై వేధింపులు:** ఉన్నత స్థాయి పోలీసు అధికారులను సైతం ప్రభుత్వం వదలడం లేదని, దళిత, బీసీ వర్గాలకు చెందిన పీఎస్ఆర్ ఆంజనేయులు, సునీల్ కుమార్ వంటి డీజీ స్థాయి అధికారులపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. వందలాది మంది పోలీసు అధికారులకు పోస్టింగ్‌లు ఇవ్వకుండా వీఆర్‌లో ఉంచారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని చంద్రబాబు నెరవేర్చలేదని, వాలంటీర్లకు జీతాలు పెంచుతానని చెప్పి వారిని రోడ్డున పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐఆర్, పీఆర్సీ, పెండింగ్ డీఏల ఊసే లేదని, దాదాపు రూ. 35 వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని పేర్కొన్నారు.రాష్ట్రంలో చట్టం కాకుండా 'రెడ్ బుక్' పాలన నడుస్తోందని, ప్రశ్నించే వారిని అక్రమ అరెస్టులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే కాకర్ల వెంకట్రామిరెడ్డిని విధుల్లోకి తీసుకోవాలని, ఉద్యోగులపై వేధింపులు ఆపాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# అన్నదానానికి రూ.1,00,100 విరాళం

**సూర్య పీఠం ట్రస్టుకు ఫిక్స్డ్ డిపాజిట్ అందజేత**

**నిత్యాన్నదానానికి దాతల సహకారం అభినందనీయం**

**తూర్పుగోదావరి/ గోకవరంఏప్రిల్ 21సూర్య న్యూస్:** సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి గోకవరం వాస్తవ్యులు, ఎలక్ట్రికల్ ట్రాన్స్కో రిటైర్



ఏఈ శిరిపురపు సాంబశివరావు రూ.1,00,100 విరాళంగా అందించారు. ఈ మొత్తాన్ని ఫిక్స్డ్ డిపాజిట్ రూపంలో ట్రస్టు ఫౌండర్ ట్రస్టీ తోట సాయిబాబుకు అందజేశారు.ఈ సందర్భంగా తోట సాయిబాబు మాట్లాడుతూ ప్రస్తుతం సూర్య పీఠం ప్రాంగణంలో ప్రతి ఆదివారం అన్నసంతర్పణ నిర్వహిస్తున్నామని తెలిపారు. పీఠం నిర్మాణ పనులు పూర్తయ్యి దేవుని ప్రతిష్ఠ అనంతరం నిత్యాన్నదానం ప్రారంభించే ఆలోచనలో ఉన్నామని చెప్పారు. ఈ సంకల్పానికి మద్దతుగా విరాళం అందించిన సాంబశివరావుకు ట్రస్టు తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఠం స్థలదాత అక్షింతల రాజా, ట్రస్టు సభ్యులు దోసపాటి సుబ్బారావు, పిల్లంగోరు పాపారావు, నంగినీడి రాంబాబు, దేవిశెట్టి చక్రరావు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ

**ధవళేశ్వరం ప్రధాన రహదారిపై పోలీసుల ప్రచారం...యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచన**

**రాజమహేంద్రవరం/ ధవళేశ్వరంఏప్రిల్ 21సూర్య న్యూస్:** మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ధవళేశ్వరం పోలీసులు ప్రధాన రహదారిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు,సౌత్ జోన్ డీఎస్పీ ఏ. శివ ప్రియ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. గణేష్ మరియు వారి సిబ్బంది పాల్గొన్న ఈ ర్యాలీలో ప్రజలకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు దెబ్బతినడం, కుటుంబాలు ఆర్థిక--సామాజిక సమస్యల్లో చిక్కుకోవడం, సమాజంలో నేరాలు పెరిగే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని






అలవరుచుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగం వంటి చట్టవిరుద్ధ చర్యలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రజల సహకారం కీలకమని, సమాజ రక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పోలీసులు స్పష్టం చేశారు.

## మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం – వ్యక్తి మృతి

**గండేపల్లి ఏప్రిల్ 21సూర్య న్యూస్:** మండల పరిధిలో ని మురారి గ్రామానికి చెందిన ఈర్ల సూరిబాబు (56) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. వివరాల ప్రకారం సూరిబాబు గ్రామంలోని అమ్మవారి గుడికి వెళ్లి దర్శనం పూర్తి చేసుకుని స్కూటీపై తిరిగి ఇంటికి వస్తున్నారు.ఈ క్రమంలో అమ్మవారి గుడి దాటి పుంత రోడ్డులో ప్రయాణిస్తున్న సమయంలో వెనుక నుంచి వస్తున్న ట్రాక్టర్ స్కూటీ హ్యాండిల్‌ను ఢీకొట్టింది. దీంతో స్కూటీపై ఉన్న వ్యక్తులు అదుపు కోల్పోయి పడిపోయారు. స్కూటీ నడుపుతున్న వ్యక్తి కుడివైపుకు పడిపోగా, సూరిబాబు ఎడమవైపుకు రోడ్డుపై పడిపోయారు. అదే సమయంలో ట్రాక్టర్ వెనుక చక్రం సూరిబాబు తలపై నుంచి వెళ్లడంతో ఆయనకు తీవ్రమైన గాయాలు అయ్యాయి. గాయాలు తీవ్రంగా ఉండటంతో సూరిబాబు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.ఇక స్కూటీ నడుపుతున్న వ్యక్తికి ఎటువంటి గాయాలు కాలేదని సమాచారం.మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గండేపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ కేసు నమోదు చేసి, ప్రమాదంపై దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన
# పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ


**నాయుడుపేట ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని మునిరత్నం నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని ఇద్దరు విద్యార్థులకు 786 సేవా



సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆ సంఘం అధ్యక్షులు,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు.పాఠశాల హాజరు మార్కులు ప్రవర్తన ఆధారంగా ఉపాధ్యాయులు ఎంపిక చేసిన విద్యార్థులు షేక్. సిద్దిక్, రిషిత లకు సైకిళ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా షేక్ రఫీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.వచ్చే ఏడాది ప్రతి తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఇద్దరికి మొత్తం 10 మంది విద్యార్థులకు తిరుపతిలోని బ్లూ ల్యాండ్ వాటర్ పార్క్ విహారయాత్రకు తన సొంత నిధులతో పంపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు అవధానం సుధీర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిత,స్కూల్ పేరెంట్ కమిటీ చైర్మన్ లోకేష్,పలువురు ఉపాధ్యాయులు,786 సేవా సంఘం సభ్యులు షరీఫ్, మహమ్మద్, ఉమర్,వెంకటాద్రి ఖాదర్ భాష,తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షురాలిని కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే

**మహబూబాబాద్ ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** మహబూబాబాద్ డిసిసి అధ్యక్షురాలు భూక్యా ఉమమురళీనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్



దంపతులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వెంట బయ్యారం సొసైటీ మాజీ చైర్మన్,డిసిసి కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి,గార్ల సొసైటీ మాజీ చైర్మన్ దుర్గాప్రసాద్, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## జగనన్న కాలనీలు కాదు..
# అద్భుతమైన ఊళ్ళు నిర్మించారు

**వైకాపా జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి**

**నెల్లూరు /వెంకటాచలంఏప్రిల్ 21 సూర్య న్యూస్:** "జగనన్న కాలనీ – చంద్రబాబు కహానీ" కార్యక్రమంలో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం పంచాయతీలోని జగనన్న




కాలనీలో ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆయనకు మేళతాళాలు, బాణాసంచాతో ఘనస్వాగతం పలికారు. మహిళలు జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతను చాటుకున్నారు.




**విలువైన భూమి – పేదల సొంతం:** నేషనల్ హైవే పక్కన ఎకరా రూ. 5 కోట్లు విలువ చేసే సుమారు 14 ఎకరాల భూమిని (మొత్తం రూ. 70 కోట్లు) జగనన్న ప్రభుత్వం పేదలకు ఉచితంగా పంపిణీ చేసిందని కాకాణి పేర్కొన్నారు. 520 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 10 లక్షల విలువైన స్థిరాస్తిని అందించిన ఘనత జగన్‌దేనని కొనియాడారు. ప్రభుత్వం మారిన తర్వాత జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన అటకెక్కిందని మండిపడ్డారు. విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ పనులను కూటమి నేతలు కావాలనే నిలిపివేశారని ఆరోపించారు. ఇళ్లు పూర్తి చేసుకున్న పేదలకు రావాల్సిన రూ. 60–70 వేల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గతంలో చంద్రబాబు నాయుడు ఇళ్ల పట్టాల కోసం పేదలను పట్టించుకోలేదని, ఇప్పుడు జగన్ కట్టించిన ఇళ్లను తామే కట్టామని అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. టిడ్కో ఇళ్ల పేరుతో గతంలో లబ్ధిదారులపై మోపిన భారాలను జగన్ ప్రభుత్వం తగ్గించిందని గుర్తు చేశారు.

**రికార్డు స్థాయిలో ఇళ్ల నిర్మాణం:** రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఎకరాల భూమిని సేకరించి, రూ. 1 లక్ష కోట్లతో 22 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని యజ్ఞంలా చేపట్టామని, ఇది దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని కాకాణి స్పష్టం చేశారు."ఎన్ని జన్మలెత్తినా జగనన్న రుణం తీర్చుకోలేమని పేదలు భావిస్తున్నారు. 2029లో మళ్ళీ జగనన్న రాజ్యాన్ని ప్రజలు కోరుకుంటున్నారు" అని కాకాణి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## కరువైన నిఘా – పలు చోట్ల
# బోరుకేబుళ్ళ చోరీ


**చౌడేపల్లి ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** మండలంలోని వివిధ ప్రాంతాలలో రోజురోజుకీ బోరు మోటార్లకు చెదిన కేబుళ్ వైర్లు దొంగతనాలు ఎక్కువ అయ్యాయి.ఈ మద్య 29 ఎ చింతమాకుల పల్లి గ్రామపంచాయతీ, పంచలింగాల కొత్తూరులో ఒక బోరు చుట్టు ప్రక్కల దాదాపు పదిహేను బోరు మోటార్లకు సంబఃదిఃచిన కేబుళ్ళు చోరీ చేసిన ఘటన మరువక మునుపే సింగిరి గుంటకు చెందిన భాస్కర్ నాయుడు బోరు మోటార్ కేబుల్ దొంగతనం చేశారు. దానిపైన భాస్కర్ నాయుడు పోలీసులకు పిర్యాదు చేశారు. ఇదిలా



ఉండగా సోమవారం రాత్రి శెట్టిపేట మాజీ సర్పంచ్ ఓబుల్ రెడ్డికి చెందిన బోరుమోటార్ కేబుళ్ ను భూమిలో పాతి పెట్టిన కేబుళ్ సుమారు 15 మీటర్లు కట్ చేసి దొంగతనం చేశారు. గతంలో కూడా ఇక్కడ కేబుళ్ చోరీ చేశారు. అప్పట్లో కూడా పోలీసులకు పిర్యాదు చేశారు.ఎటువంటి ఫలితము లేదు.ఈ మద్యకాలంలో గ్రామీణ ప్రాంతాలలో ఆన్ లైన్ బెట్టింగులు అధికమయ్యాయి.అర్ధరాత్రి వరకు గ్రామాలలో పేకాటలు ఎక్కువ అయ్యాయి.దీని బట్టి చూస్తే రాత్రివేళలో పోలీసులు గస్తీ ముమ్మరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుకుంటున్నారు. కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో అనుమానస్పదంగా ఎవరైనా కనిపించినా,రాత్రులలో అనుమానితులు కనబడినా పపోలీసులకు తెలియజేస్తే బాగుంటుందని మాజీ సర్పంచ్ ఓబుల్ రెడ్డి అన్నారు.

# పవన్ కళ్యాణ్ ఆరోగ్యంకోసం జనసేన నాయకుల పాదయాత్ర

**జగ్గంపేట ఏప్రిల్ 21సూర్య న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల అనారోగ్య సమస్యతో సర్జరీ చేయించుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని కోరుతూ జగ్గంపేట నియోజకవర్గ జనసేన నాయకులు ప్రత్యేక పాదయాత్ర నిర్వహించారు. కొణిదెల కుటుంబ ఆరాధ్యదేవుడిగా భావించే ఆంజనేయ స్వామి ఆశీస్సులు పొందేందుకు ఈ పాదయాత్రను జగ్గంపేటలోని రావులమ్మతల్లి ఆశీస్సులతో ప్రారంభించారు. అక్కడి నుంచి యర్రవరం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వరకు భక్తి శ్రద్ధలతో పాదయాత్ర కొనసాగింది. మార్గమధ్యంలో నాయకులు భజనలు చేస్తూ, పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం వైస్ చైర్మన్ బుదిరెడ్డి శ్రీనివాస్,



కిర్లంపూడి మండల అధ్యక్షులు ఉలిసి ఆయరాజు, పుష్కర డీసీ కాకిలేటి బాబ్జి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సింగులూరి రామ్ దీపు, సొసైటీ డైరెక్టర్ పాలిశెట్టి సతీష్, ఐటీ కోఆర్డినేటర్ సూరపురెడ్డి నరేష్, జిల్లా కార్యదర్శి దేగల విజయ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బలిరెడ్డి గణేష్, బూరుగుపూడి గ్రామ అధ్యక్షులు రామిశెట్టి రాజు, గండేపల్లి నాయకులు సత్తి సోమరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరిగోళ్ల రామిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పితాని వీరబాబు, సింహాద్రిపురం నాయకులు దో గన్నేశ్వరరావు, మొగిలి వెంకట రమణ, జవ్వది నానీ, జగ్గంపేట నాయకులు మండపాక శ్రీరామ్, రామవరం గ్రామ నాయకులు ముమ్మన్నా వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. పాదయాత్ర అనంతరం యర్రవరం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పవన్ కళ్యాణ్ త్వరితగతిన కోలుకుని మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో పాల్గొనాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని భక్తి, ఐక్యతను చాటారు.

సూర్య



# ప్రజా సేవలో తండ్రి.. పితృ సేవలో తనయుడు

**నిత్యం ప్రజల్లో ఉండే ఎమ్మెల్యే ఆదిమూలంకు అండగా సుమన్**

**తండ్రీకొడుకుల అనుబంధం చూసి మురిసిపోతున్న నియోజకవర్గం**

**పిచ్చాటూరు ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** బయట ప్రపంచానికి ఆయన ప్రజా ప్రతినిధి.. కానీ ఆ ఇంట్లో మాత్రం ఆయన ఒక ప్రేమమూర్తి అయిన తండ్రి. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తన 75 ఏళ్ల వయసులో కూడా అలసట ఎరుగకుండా ఉదయం నుండి రాత్రి వరకు ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సేవలో తరిస్తున్నారు. రాజకీయాల్లో ప్రత్యర్థుల విమర్శలు, సొంత పార్టీలో ఒడిదుడుకులు వంటి మానసిక ఒత్తిళ్లు ఎన్ని ఉన్నా.. వాటన్నింటినీ మర్చిపోయేలా చేస్తోంది ఆయన తనయుడు సుమన్ చూపిస్తున్న ఆత్మీయత. రోజుకు వందలాది మందిని కలుస్తూ, వారి సమస్యలు వింటూ శారీరకంగా, మానసిక అలసటకు గురయ్యే తండ్రికి సుమన్ ఒక గొప్ప ఓదార్పుగా నిలుస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే తండ్రి వద్దకు చేరుకొని, ఆప్యాయంగా మాట్లాడుతూ.. తండ్రి కాళ్లను మెల్లగా ఒత్తుతూ (మసాజ్ చేస్తూ) ఆయన అలసటను తీరుస్తున్నారు. ఎంతటి రాజకీయ ఒత్తిడి ఉన్నా, కొడుకు చూపిస్తున్న ఈ ప్రేమతో ఆదిమూలం మళ్లీ నవ యువకుడిలా ఉత్సాహాన్ని నింపుకొని ప్రజా క్షేత్రంలోకి అడుగుపెడుతున్నారు..ఎంతటి పదవిలో ఉన్నా తండ్రికి సేవ చేయడం కంటే మించిన భాగ్యం లేదు అని సుమన్ నిరూపిస్తున్నారు. రాజకీయ పోరులో తండ్రికి వెన్నుదన్నుగా నిలవడమే కాకుండా, వ్యక్తిగత జీవితంలో పితృ సేవ చేస్తూ అందరినీ ఆకర్షిస్తున్నారు. ఈ దృశ్యాన్ని చూస్తున్న స్థానికులు శభాష్ సుమన్ అంటూ అభినందిస్తున్నారు.



## జగ్గంపేటలో జై భీమ్రావు భారత పార్టీ నేత జడ శ్రవణ్ కుమార్‌తో భేటీ

**జగ్గంపేట ఏప్రిల్ 21సూర్య న్యూస్:** నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలపై చర్చించేందుకు జై భీమ్రావు భారత పార్టీకి చెందిన నాయకుడు జడ శ్రవణ్ కుమార్‌ను ఈరోజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ భేటీలో నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ప్రధానంగా స్థానిక అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ప్రజలకు అవసర మైన సేవలపై ఉన్న లోపాలు వంటి అంశాలపై చర్చ జరిగింది. సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలు, సంబంధిత అధికారులతో సమన్వయం వంటి విషయాలపై కూడా చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా జడ శ్రవణ్ కుమార్ స్పందిస్తూ, జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న సమస్యలను సమగ్రంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రజలకు న్యాయం జరిగేలా పార్టీ తరపున ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ భేటీతో నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ఒక దిశా నిర్దేశం లభించినట్లు స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## రైతులు ప్రకృతి వ్యవసాయం పద్ధతులలో పంటలు వేయాలి

**మండల వ్యవసాయ అధికారి జిలాన్ భాష**

**హాలహర్వి ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** ప్రకృతి వ్యవసాయం పద్ధతులలో రైతులు పంటలు వేయాలని మండల వ్యవసాయ అధికారి జిలాన్ భాష పేర్కొన్నారు. మంగళవారం మండలం కేంద్రమైన విరుపా పురం గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రీ మాన్ సూన్ డ్రై సోయింగ్ మరియు సాగుకు యోగ్యత లేని భూములను డ్రౌట్ ప్రూఫ్ మోడల్, హాఫ్ మూన్ మోడల్ ద్వారా పంటలను సాగు చేయవచ్చు అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఎఫ్ ఎం విద్యాసాగర్, అగ్రికల్చర్ స్టాఫ్ ఏ ఈ ఓ శ్రీకాంత్, ఎఫ్ఎమ్టి రాజేశ్వరి, వ్యవసాయ సిబ్బంది తత్ర పాల్గొన్నారు.



## ప్రజల ఆశీస్సులు పవనుడికి శ్రీరామరక్ష

**సెంట్రల్ ఆంధ్ర కోకన్వీనర్ శ్రీను**

**పెడన ఏప్రిల్ 21సూర్య న్యూస్:** ప్రజల ఆశీస్సులు అభయాంజనేయ ఆశీర్వాదాలు తో పాటు ఆశీర్వాదాలు ఉన్నంతవరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగవని శ్రీరాముని రక్ష ఆయనపై ఎప్పుడు ఉంటుందని సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ వికృతి శ్రీనివాసరావు( ఆకాంక్షిం చారు. మంగళవారం స్థానిక పెడన టౌన్ తోటమూల సెంటర్‌లో ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద కొణిదల పవన్ కళ్యాణ్ గారికి ఇటీవల జరిగిన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తికావడంతో, ఆయన త్వరగా, సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజాసేవలో మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని, రాష్ట్ర అభివృద్ధి, యువత సంక్షేమం, రైతుల పురోగతి, మహిళా సాధికారత కోసం మరింత సమర్థవంతంగా సేవలందించాలని స్వామినీ మనస్ఫూర్తిగా కోరుకున్నామన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి తమలపాకులతో విశేష ఆకు పూజ నిర్వహించే అనంతరం సంపూర్ణ ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే భక్తిశ్రద్ధలతో 101 టెంకాయలను కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసైనికులు వరుదు శివ కుమార్, వరుదు రాము, వరుదు సురేంద్ర లతోపాటు కార్యకర్తలు మరియు కొణిదల పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నకిలీ డాక్యుమెంట్ తో సివిల్ కేసు పెట్టు..!

**బెధిరించి లోక్ అదాలత్ లో రాజీకొట్టు..?...ఏఎం నెంబర్ 108/4/1400 పట్టా ఎవరి పేరున ఇచ్చారు..?**

**చౌడేపల్లి ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** మండలంలోని కాగతి గ్రామపంచాయతీ, కాగతి రెవిన్యూ సర్వేనెంబర్ 80/3 నందు 5.54 ఎకరాల భూమిని ఒక రైతు పేరుతో అసైన్మెంట్ పట్టా ఇచ్చినట్లు 1బి అడంగల్ వస్తుంది. ఐతే ఆ రైతు పేరున సెటిల్మెంట్ భూమి యాభై సర్వేనెంబర్లలో 10.678 ఎకరాల భూమికలదు. ఆ లెక్కన ఆయన మోతుబరి రైతు. మోతుబరి రైతుకు అసైన్మెంట్ భూమి పట్టా ఎలా ఇచ్చారని సమాచారం అడిగితే గ్రామ రెవిన్యూ అధికారి అసంపూర్తి సమాచారం ఇవ్వడమే కాకుండా సమాచార హక్కు ధరఖాస్తుదారుడిని బెధిరింపులకు గురిచేస్తుంది. 31-07-2014 లో సదరు మోతుబరి రైతుకు అసైన్మెంట్ భూమి పట్టాకు అనర్హుని, వారి తండ్ర వై.నారాయణ రెడ్డి పేరున 14.77 ఎకరాల భూమి ఉందని అప్పటి సబ్ కలెక్టర్ మదనపల్లి వారు డి. డిఐఎస్ (బి1)5824/2008 ఉత్తర్వులు ఇచ్చారు. ఐతే అందులో లింగం మునస్వామి అనే బిసి వ్యక్తికి ఏఎం నెంబర్ 1274/4/1386 గా డి ఫాం పట్టా 5.54 ఎకరాలు భూమి ఇచ్చియున్నారు. అదే భూమిని వై.సదానంద రెడ్డి అనే మోతుబరి రైతుకు ఏఎం నెంబర్ 108/4/1400 గా80/3 నందు 2.52 సెంట్లు,అదే ఏఎం నెంబర్ తో గంపల తులసమ్మ పేరున కూడా డి ఫాంపట్టా 80.3బి నందు 2.52 సెంట్లు పట్టా ఇచ్చియున్నారు. లింగం మునస్వామి మరణానంతరం సదరు భూమిని అతని సమీప బంధువు లింగం రామచంద్ర అనే అతను చేజిక్కించుకోవాలని ప్రయత్నాలు చేయగా, అతను పుంగనూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు సివిల్ కేసు ఓఎస్ నెంబర్ 122/2014 వేసి కేసు సమన్స్ స్టేజి లోనే వాది రామచంద్రాని, ప్రతి వాది తులసమ్మను బెధిరించి లోక్ అదాలత్ లో కేసు రాజీచేసుకున్నారు. వై. సదానంద రెడ్డికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడానికి వాది రామచంద్ర, రెండవ ప్రతివాది తులసమ్మలకు ఎటువంటి అభ్యంతరాలు లేవని లోక్ అదాలత్ లో రాజీచేసుకున్నారు. సదరు లోక్ అదాలత్ జడ్జిమెంట్ కాపీ ద్వారా పట్టాదారు పాసుపుస్తకాలు చేసుకున్నారు. ఒకే సర్వే నెంబర్ పై ఇద్దరు రైతులకు 1 బిలు వస్తున్నాయి. అసైన్మెంట్ ఆక్ట్ 1977 ప్రకారం ప్రభుత్వ భూములను భూములు లేని నిరుపేదలకు, బడుగు, బలహీన వర్గాల వారికి ఇవ్వాలని, పైగా మెట్ట ఐతే 4.99 ఎకరాల లోపల, మాగాని ఐతే 2.50ఎకాలు మాత్రమే ఇవ్వాలని సూచించినది. ఐతే సదరు రైతుకు ఏ చట్టం ప్రకారం 2.52 ఎకరాలకు బదులుగా 5.54 సెంట్లు భూమిని అసైన్మెంట్ పట్టా ఇచ్చారు. అసైన్మెంట్ భూమి నందుగల దారి తరతరాలుగా ఉన్న దారిని సైతం సదానంద రెడ్డి అనే రైతు పూర్తిగా మూసివేశారు. అంతే కాకుండా సదానంద రెడ్డి తిరిగి ఓఎస్ నెంబర్ 318/2024 పుంగనూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో తులసమ్మను ప్రతివాదిగా చేసి సివిల్ కేసు దాఖలు చేసి దాన్ని కూడా సమన్స్ స్టేజి లో లోకదాలత్ లో పరిష్కారం చేసుకున్నారు. అంటే మోతుబరి రైతుకు రాజకీయ అండదండలు ఉంటే ఏమైనా చేయగలుగుతాడు అనడానికి ఇది ఒక ఉదాహరణ. అతను మూసి వేసిన దారిగుండా కాగతి,యల్లంపల్లి వాసులు పశు వులను, మేకలను, గొర్రెలను మేతకు తీసుకొని వెళ్ళేవాళ్ళు. ఐతే తరతరాలు గా ఉన్న దారిని మూసివేసి,ప్రక్కనే గల నాగుల కుంటలో దారిని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం నాగుల కుంటలో నీరు లేదుకాబట్టి అలా వెళ్తున్నారు. ఈ విషయం పైన గతంలోనే చౌడేపల్లి తాహాశిల్దార్ కాగతి గ్రామ రెవిన్యూ అధికారికి సదరు నాగూల కుంటలో ఏర్పాటుచేసిన దారిని మూసివేయాలని, సదరు నాగుల కుంట చుట్టు బౌండరీ ఏర్పాటు చేయాలని సూచనలు ఇచ్చారు. తాహాశిల్దార్ ఇచ్చిన సూచనలను కూడా బేఖాతార్ చేస్తున్నా గ్రామ రెవిన్యూ అధికారిణి. ఈ సమస్యను పరిష్కారం చేయకుండా సదరు సదానంద రెడ్డి చౌడేపల్లి మండల తాహాశిల్దార్ ను కలవగా తన కారును వెంబడించాలని తెలియజేశారు. తాహాశిల్దార్ కారును వెంబడించిన సదానంద రెడ్డి అక్కడ ఎటువంటి లాభియింగ్ కు పాల్పడ్డారో తెలియదు గాని ప్రస్తుతం తాహాశిల్దార్ మాత్రం ఇక్కడ దారి సమస్య లేదని చెప్తున్నారు. ఈ విషయం పైన గ్రామానికి సంబంధించిన, ఇతరులు ప్రజా సమస్యల పరిష్కార వేధిక లో పిర్యాదు చేయగా అక్కడ దారి సమస్య లేదని తెలియజేస్తున్నారు. ఒక మోతుబరి రైతుకు అసైన్మెంట్ పట్టా ఎలా? ఎందుకు ఇచ్చారో అని మాత్రం విచారణ చేయడంలేదు. కావున వెంటనే సదానంద రెడ్డి పేరున గల భూములపై విచారణ చేసి, అతను ప్రభుత్వాన్ని, అధికారులను మోసం చేశాడు. కాబట్టి సంబందించిన అధికారులు అతని పై చట్టరిత్యా చర్యలు తీసుకొని,అతడు ఆక్రమించిన పశువుల మేత బీడును ప్రభుత్వం స్వాధీన పరచుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# చైన్ స్నాచింగ్ చేసిన ఇద్దరిలో ఒకరి అరెస్ట్

**పల్సర్ మోటార్ సైకిల్ స్వాధీనం**

**కర్నూలు ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** పట్టణంలోని ఏప్రిల్ తొమ్మిదో తారీఖు రాత్రి 8 గంటలకు గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలోని సాయినాథ్ నగర్ లో ఫోన్ మాట్లాడుకుంటూ ఇంటి బయట నడుస్తున్నటువంటి ఒక వివాహిత మెడలో నుంచి హెల్మెట్లు ధరించి జెర్కిన్ లు ధరించి ఒక నల్లటి మోటార్ సైకిల్ పై వచ్చిన ఇద్దరు మగ వ్యక్తులు సదరు వివాహిత మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కొని హైవే వైపు వెళ్లినట్లుగా వచ్చిన ఫిర్యాదు పై క్రైం నెంబర్ 88/2026 గా కేసు నమోదు పరుచుకొనగా అదే రోజు సుమారు 10 గంటల సమయంలో సంతోష్ నగర్ లోని నాగమణి అనే వృద్ధురాలు ఇంటి బయట కూర్చుని ఉండగా హెల్మెట్ లు ధరించినటువంటి ఇద్దరు మగ వ్యక్తులు ఆమెను సమీపించినట్టు అందులో ఒక వ్యక్తి ఆమెను పట్టుకొని కత్తి చూపించి బంగారు గొలుసు లాక్కొని పారిపోతున్న సమయంలో ఆమె గట్టిగా కేకలు వేయగా తన బంధువులు అయినటువంటి కొడుకు మరియు మనవడు


వెంటనే బయటకు వచ్చి గట్టిగా కేకలు వేగా అది గమనించిన ఆ ఇద్దరు దొంగలు వారి మోటార్ సైకిల్ లో ఎక్కి హైవే వైపుగా వెళుతూ ఉండగా అందులో నాగమణి యొక్క మనవడు వారిని సమీపించి పట్టుకోడానికి ప్రయత్నించిగా మోటార్ సైకిల్ అదుపు తప్పడంతో ఇద్దరు కొద్దీ దూరం వెళ్లి మోటార్ సైకిల్ నుండి కింద కి దూకి అక్కడి నుండి తలో దిక్కు పారిపోవడం జరిగింది. సమాచారం అందుకున్న పోలీస్ లు సంఘటన స్థలాన్ని పరిశీలించి, సంఘటనా స్థలం లో దొరికిన మోటార్ సైకిల్, ఒక చిన్న కీ పాడ్ ఫోన్, మరియు వారి బ్యాగ్ లను స్వాదీనం చేసుకొని, సదరు ఘటనపై కేసు నమోదు పరచి, శ్రీయూత కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పర్యవేక్షణలో ధర్యాప్తు ప్రారంభించి, టెక్నికల్ ఆధారాల సహాయంతో దొంగలుఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రము లోని షాంలి జిల్లా కి చెందిన భవారియా గాంగ్ లోని మానవ్ మరియు హరి ప్రకాష్ లు గా గుర్తించి అందులో ఒకరైన మానవ్ ని బాలాజీ నగర్ నందు అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి దొంగలించుకున్న చైన్ లలోని ఒక 2 గ్రాముల బంగారు గొలుసు ముక్కను సీజ్ చేసి రిమాండ్ కి పంపడం జరిగింది అయితే ఈ నెల 7 వ తారీఖున వీరు ఇద్దరు కలిసి బెంగుళూరు వచ్చి, అటు నుండి అనంతపురం వచ్చి కొవ్వూరు నగర్ లో ఏపీ39 జె ఎస్ 2653 అను నెంబర్ కల్గిన పల్సర్ మోటార్ సైకిల్ ను దొంగలించుకొని కర్నూల్ నందు చైన్ స్నాచింగ్ కి పాల్పడినట్టుగా తెలుస్తోంది. మరో ముద్దాయి అయిన హరి ప్రకాష్ గురించి ప్రత్యేక బృందాన్ని పంపించడం జరిగింది. వీరి పై బెంగుళూరు మరియు చుట్టూ పక్కల ప్రాంతాలలో 16 కి పైగా కేసులు గలవు. అదే విధంగా హర్యానా, ఢిల్లీ, ఉత్తర్ ప్రదేశ్ లలో కూడా 15 కి పైగా దొంగతనం కేసులు గలవుప్రత్యేక పోలీసు బృందంగా ఏర్పడి సిఐ.విక్రమ్ సింహ, ఎస్సై.చంద్ర శేఖర్ రెడ్డి,ఎస్సై. గోపి, పిసిమురళి, సుబ్బారాయుడులు కలిసి ఈ కేసు ను చేధించారు.




# నెల్లూరులో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

**12 మంది రిమాండ్, రూ. 37 లక్షల లావాదేవీల గుర్తింపు**

**నెల్లూరు (క్రైమ్) ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్‌ను ఆసరాగా చేసుకుని ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న భారీ ముఠా గుట్టును నెల్లూరు పోలీసులు చేదించారు.. ఈ బెట్టింగ్ వ్యవహారంలో ఫరియాజ్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఇతడు రాధే ఎక్సే' (ఝఎష్ఠ్రవజుఞఎష్ఠ్ర) యాప్ ద్వారా బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నట్లు కేవలం ఈ ఐపీఎల్ సీజన్‌లోనే రూ. 37 లక్షల ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు గుర్తించిన పోలీసులు, ఆ మొత్తాన్ని బ్యాంకుల్లో హోల్డ్ (ఫ్రీజ్) చేయించారు.









పోలీసులు రట్టు చేశారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల ఈ కేసుకు సంబంధించిన వివరాలను పీపీటీ ప్రజెంటేషన్ ద్వారా వెల్లడించారు. గౌరవ ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. పాత నేరస్తుల కదలికలు, లాడ్జీలలో జరిపిన ఆకస్మిక తనిఖీల ఆధారంగా దర్గామిట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో సాగుతున్న ఈ రాకెట్‌ను పోలీసులు గుర్తించారు. కొండూరు రాజు, ఫరియాజ్ గ్యాంగ్‌కు చెందిన ఎనిమిది మందితో కలిపి మొత్తం 14 మందిని నిందితులుగా గుర్తించగా, ఇప్పటికే 12 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మిగిలిన ఇద్దరి కోసం గాలింపు కొనసాగుతోంది. నిందితుల నుంచి రూ. 2,05,200 నగదు, 13 సెల్‌ఫోన్లు, ఒక టీవీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**బ్యాంక్ లావాదేవీల ఫ్రీజ్:** ఈ ముఠా సుమారు 28 బ్యాంకు ఖాతాల ద్వారా బెట్టింగ్ నిర్వహించినట్లు దర్యాప్తులో తేలింది.

**ఎస్పీ విజ్ఞప్తి:** యువత బెట్టింగ్‌ల వంటి వ్యసనాలకు బానిసలై తమ బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దు. క్రికెట్ బెట్టింగ్‌లపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుంది. పబ్లిక్ లేదా మీడియా ప్రతినిధుల వద్ద ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే 112 లేదా 9392903413 నంబర్లకు తెలియజేయాలి" అని ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సిబ్బందిని ఆమె అభినందించారు అలాగే వారికి రివార్డులు అందజేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com